జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | గురువారం, 27 ఫిబ్రవరి 2025 | సంపుటి: 17 | సంచిక: 354 | పేజీలు: 12 | వెల: రూ.5 | RNI No : TELTEL/2008/24799

శ్రీ క్రోధి నామ సంవత్సరం ,మాఘ మాసము , ఉత్తరాయణము , శిశిర రుతువు, సూర్యోదయం : 06:35 AM , సూర్యాస్తమయం : 06:29 PM. దిన ఆనందాది యోగము : శ్రీవత్స యోగము, ఫలితము: ధనలాభం , కార్య లాభము

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com


## ఉద్దేశపూర్వకంగానే ఏపి అధికారుల డుమ్మా

**తెలంగాణ నీటిపారుదలశాఖ ముఖ్య కార్యదర్శి రాహుల్ బొజ్జా జలసౌధలో కేఆర్ఎంబీ సమావేశం**

హైదరాబాద్,ఫిబ్రవరి26(ప్రజాజ్యోతి): కృష్ణానదీ యాజమాన్య బోర్డు ఛైర్మన్ అతుల్ జైన్ నేతృత్వంలో హైదరాబాద్‌లోని జలసౌధలో కేఆర్ఎంబీ సమావేశం జరిగింది. భేటీలో తెలంగాణ నీటిపారుదలశాఖ ముఖ్య కార్యదర్శి రాహుల్ బొజ్జా, ఈఎన్‌సీ

మిగతా1 2లో..

## ఉపాధి కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా నిధులు

**మొత్తం 18,180 మందికి రూ. 6వేల చొప్పున జమ**

హైదరాబాద్,ఫిబ్రవరి26(ప్రజాజ్యోతి): తెలంగాణలో ఉపాధి కూలీలకు కాంగ్రెస్ ప్రభుత్వం ఉపాధి కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా నిధులను విడుదల చేసింది ప్రభుత్వం. ఎన్నికల కోడ్ అమల్లో లేని ఉమ్మడి రంగారెడ్డి, ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాల్లో ఉపాధి కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద

మిగతా 2లో..

# నిధులివ్వండి..

## హైదరాబాద్ మెట్రో ఫేజ్-2కు అనుమతి ఇవ్వండి

- ఆర్ఆర్ఆర్ దక్షిణ భాగాన్ని మంజూరు చేయండి
- మూసీ పునరుజ్జీవన ప్రాజెక్ట్ కు నిధులు ఇవ్వండి
- రీజినల్ రింగ్ రైల్... డ్రైపోర్ట్‌లు మంజూరు చేయండి
- సెమీ కండక్టర్ మిషన్‌కు అనుమతించండి
- ప్రధానమంత్రి మోదీకి సీఎం రేవంత్ రెడ్డి వినతి



న్యూఢిల్లీ,ఫిబ్రవరి26(ప్రజాజ్యోతి): హైదరాబాద్ మహా నగరంలో మెట్రో రైలు సౌకర్యం అన్ని ప్రాంతాలకు అందుబాటులోకి ఉద్దేశించిన హైదరాబాద్ మెట్రో రైల్ ఫేజ్-2కు అనుమతించాలని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీకి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. గత ప్రభుత్వం పదేళ్లుగా హైదరాబాద్ నగరంలో మెట్రో విస్తరణపై దృష్టి సారించలేదని ప్రధానమంత్రి దృష్టికి సీఎం తీసుకెళ్లారు. హైదరాబాద్ నగరంలో ఫేజ్-2 కింద రూ.24,269 కోట్ల అంచనా వ్యయంతో 76.4 కి.మీ పొడవైన అయిదు కారిడార్లను ప్రతిపాదించామని ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వివరించారు. ఈ ప్రాజెక్టుకు వెంటనే అనుమతించాలని అభ్యర్థించారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీతో ఆయన అధికారిక నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బుధవారం ఉదయం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్రానికి సంబంధించిన పలు అంశాలను ముఖ్యమంత్రి ప్రధానమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. రీజినల్ రింగు రోడ్డు (ఆర్ఆర్ఆర్) ఉత్తర భాగంలో ఇప్పటికే 90 శాతం భూసేకరణ పూర్తయినందున ఆర్ఆర్ఆర్ దక్షిణ భాగాన్ని వెంటనే మంజూరు చేయాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోరారు. ఉత్తర భాగంతో పాటే దక్షిణ భాగం పూర్తయితే ఆర్ఆర్ఆర్‌ను

మిగతా 2లో..

## పర్సనల్ విభాగానికి డైరెక్టర్ హెూదా..!?



**సంస్థలో కీలకమైన పర్సనల్ విభాగానికి డైరెక్టర్ హెూదా.?**

- ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (పా) గా నామకరణ..
- కార్యచరణ మొదలుపెట్టిన సింగరేణి..
- మైనింగ్ విభాగానికి కోల్ మూమెంట్ ఈడి
- ఎలక్ట్రికల్ విభాగానికి ఎస్టాబ్లిష్మెంట్ డైరెక్టర్..

### పర్సనల్ విభాగంలో మహిళా అధికారికి దక్కనున్న డైరెక్టర్ హెూదా..?

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 26 (ప్రజా జ్యోతి):

**ఇప్పటికే ఇద్దరు ఈడిలు...**

సింగరేణి సంస్థాగతంగా నడిచేందుకు ఉన్న అన్ని విభాగాలను ప్రధానంగా మూడు 3 భాగాలుగా సూచిస్తారు. అందులో మైనింగ్, ఎలక్ట్రికల్ విభాగాలు పూర్తిగా బొగ్గు తవ్వకాలు, ఉత్పత్తికై శ్రమిస్తూ ఉంటాయి. మూడోవది పర్సనల్ విభాగం ఉద్యోగుల శ్రేయస్సు, తదితర అంశాలపై పర్యవేక్షిస్తూ ఉంటుంది. అయితే సంస్థలో ఎలాంటి బాధ్యత పంపకాలు జరిగిన ఈ మూడింటికి సరి

మిగతా 2లో..

**సింగరేణిలో అతి కీలకమైన పర్సనల్ విభాగానికి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (ఈడి) హెూదా కల్పించేందుకు యాజమాన్యం కసరత్తులు చేస్తున్నట్లు తెలుస్తుంది. గతంలో ఈ విభాగానికి డైరెక్టర్ హెూదా ఉన్నప్పటికీ కొన్ని అనివార్య కారణాల వల్ల కొంత కాలంగా నిలిపి వేశారు. అప్పటినుండి సివిల్ సర్వెంట్ అధికారులతో డైరెక్టర్ పా (పర్సనల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ వెల్ఫేర్) పేరుతో ఈ స్థానాన్ని భర్తీ చేస్తున్నారు. అయితే సంస్థలో ప్రస్తుతం ఉన్న పరిస్థితుల రిత్యా తిరిగి దీనిని పున: ప్రారంభించేందుకు సింగరేణి యోచిస్తుంది. దినికై కావాల్సిన కార్యాచరణ సింగరేణి ఎన్నడో ఆచరణలో పెట్టింది. మరి కొన్ని రోజుల్లో దీనిని తెరపైకు తీసుకురానుంది. ఈ పున: ప్రక్రియ ప్రారంభమైతే ఆ విభాగానికి ఇదొక గౌరవప్రదమైన అంశంగా అధికారులు భావిస్తున్నారు.**

## మెట్రో విస్తరణకు కిషన్‌రెడ్డి మోకాలడ్డు

**తనకు పేరొస్తుందనే అడ్డుపుల్లలు వేస్తున్నారు**

- అనుమతులు తీసుకుని వస్తే గండపెండేరం తొడుగుతా
- కాళేశ్వరంతో లింక్ ఉన్న ముగ్గురు అనుమానాస్పద మృతి
- పదేళ్లుగా ఎస్ఎల్‌బీసీ పనులు జరగలేదు
- ఎఎల్‌బిసి సొరంగం వద్ద సహాయక చర్యలు ముమ్మరం
- మీడియా సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి

న్యూఢిల్లీ,ఫిబ్రవరి26(ప్రజాజ్యోతి): హైదరాబాద్ మెట్రో విస్తరణ అంశం కేంద్ర కేబినెట్ ముందుకు రాకుండా కిషన్‌రెడ్డి అడ్డుకున్నారని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మరోమారు ఆరోపించారు. బుధవారం దిల్లీలో ఆయన మీడియాతో మాట్లాడుతూ వివిధ అంశాలపై స్పందించారు. ప్రధానితో భేటీ సందర్భంగా 5 ప్రధాన అంశాలపై విజ్ఞప్తి చేసినట్టు చెప్పారు. మెట్రో విస్తరణ, రీజినల్ రింగ్‌రోడ్ కమ్ రైలు ప్రాజెక్టు, డ్రైపోర్టు, రక్షణరంగ ప్రాజెక్టులకు సహకరించాలని కోరినట్టు తెలిపారు.'కాళేశ్వరంపై పిటిషన్ వేసిన రాజలింగమూర్తి హత్యకు గురయ్యారు. కేసు వాదించిన సంజీవరెడ్డి అనుమానాస్పదంగా మృతి చెందారు. కేటీఆర్ వ్యాపార భాగస్వామి కేదార్ దుబాయ్‌లో అనుమానాస్పదంగా చనిపోయారు. ర్యాడిసన్ బ్లూ డ్రగ్స్ కేసులో కేదార్ కీలక నిందితుడు. ఈ అనుమానాస్పద మరణాలపై కేటీఆర్ ఎందుకు స్పందించట్లేదని ప్రశ్నించారు. జ్యుడిషియల్ విచారణ ఎందుకు కోరట్లేదు. కాళేశ్వరం సహా ప్రాజెక్టుల అక్రమాలపై సాంకేతిక నివేదికలు రాకుండా ప్రస్తుతం ఏమీ మాట్లాడను. ఫోన్ ట్యాపింగ్ కేసులో విదేశాల్లో ఉన్న వారిని తీసురావాల్సిన బాధ్యత ఎవరిది? త్వరలో డ్రగ్స్ కేసు విచారణకు రాబోతోంది. రాష్ట్ర విజ్ఞప్తులు ఐదింటికి కేంద్ర కేబినెట్ ఆమోదం అవసరం. కేబినెట్ ఆమోదం తేవాల్సిన బాధ్యత

మిగతా 2లో..

## నేడు తెలంగాణ ఎమ్మెల్సీ ఎన్నికలు

**ఏడు ఉమ్మడి జిల్లాల్లో పోలింగ్ ఏర్పాట్లు**

హైదరాబాద్,ఫిబ్రవరి26(ప్రజాజ్యోతి):



తెలంగాణలో 27న జరుగనున్న గ్రాడ్యుయేట్, టీచర్ కోటా ఎమ్మెల్సీ ఎన్నికలకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. గురువారం ఈ ఎన్నికలు జరుగతనున్నాయి. 7 ఉమ్మడి జిల్లాల్లో ఈ ఎమ్మెల్సీ ఎన్నికలు జరగనున్నాయి. పోలింగ్ కోసం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది ఎన్నికల సంఘం. ఈ క్రమంలో పోలింగ్ ఏర్పాట్లను పరిశీలించారు ఎన్నికల రిటర్నింగ్ అధికారి,

మిగతా 12లో..




**ఫార్మసీరంగంలో అంతర్జాతీయ స్థాయికి**

## హైదరాబాద్

**లైఫ్‌సైన్సెస్, ఫార్మాసూటికల్స్, హెల్త్‌కేర్ రంగాల్లో ముందంజ**

### డ్రగ్స్, ఫార్మాసూటికల్స్ ఉత్పత్తిలో మూడో స్థానంలో భారత్

### బయో ఏషియా సదస్సు ముగింపు కార్యక్రమంలో కిషన్ రెడ్డి

హైదరాబాద్,ఫిబ్రవరి26(ప్రజాజ్యోతి): హైదరాబాద్ ముత్యాల నగరంగానే కాకుండా, ప్రపంచ ఫార్మసీగా, అంతర్జాతీయ స్థాయి ఆస్పత్రులు హబ్‌గా ఖ్యాతికెక్కిందని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి తెలిపారు. 22వ ఎడిషన్ బయో ఆసియా-2025 లాంటి గ్లోబల్ ఈవెంట్స్ నగర వేదికగా జరగడం, హెల్త్‌కేర్ రంగంలోని సాంకేతికత, సుస్థిరమైన పద్ధతుల గురించి చర్చించడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. బుధవారం బయో ఏషియా-2025 సదస్సు ముగింపు కార్యక్రమంలో కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వివిధ రంగాల్లో వినూత్నమైన ఆవిష్కర్తలకు కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి బహుమతులు అందజేశారు. లైఫ్‌సైన్సెస్, ఫార్మాసూటికల్స్, హెల్త్‌కేర్ రంగాల్లో భారతదేశం విశేషమైన పురోగతి సాధిస్తోందని చెప్పారు. డ్రగ్స్, ఫార్మాసూటికల్స్ ఉత్పత్తిలో భారత్ ప్రపంచంలో మూడో స్థానంలో ఉందని గుర్తుచేశారు. ప్రపంచ వ్యాప్తంగా ప్రజలకు మందులు అందుబాటులో ఉండాలన్న సంకల్పంతో ప్రపంచ అవసరాల్లో

మిగతా 2లో..

## దక్షిణాది రాష్ట్రాలకు తీరని అన్యాయం

**జనాభా ప్రాతిపదికన నియోజకవర్గాల పునర్విభజన**
**ఢిల్లీకి సీఎం ఎన్నిసార్లూ వెళ్లినా తెలంగాణకు ఒరిగేదేమీ లేదు**
**బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్**

హైదరాబాద్,ఫిబ్రవరి26(ప్రజాజ్యోతి): నియోజకవర్గాల పునర్విభజన విషయంలో దక్షిణాది రాష్ట్రాలకు తీవ్ర అన్యాయం జరుగుతుందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. జనాభా ప్రాతిపాదికన నియోజకవర్గాలను

మిగతా 12లో..

## దోషులుగా తేలిన నేతలపై జీవిత కాలం నిషేధం

**సుప్రీంలో కేసుపై స్పందించిన కేంద్రం**
**అది ఎంతమాత్రం ఆమోదయోగ్యం కాదన్న కేంద్రం**
**కేవలం ఆరేళ్ల నిషేధం సరిపోతుందని నివేదిక**

న్యూఢిల్లీ,ఫిబ్రవరి26(ప్రజాజ్యోతి): వివిధ కేసుల్లో దోషులుగా తేలిన నేతలపై జీవిత కాల నిషేధాన్ని విధించాలన్న అభ్యర్థను కేంద్ర ప్రభుత్వం తీవ్రంగా వ్యతిరేకించింది. ఈ కేసులో సదరు వ్యక్తిపై

మిగతా 12లో..

## నిరంతరాయంగా ప్రయత్నాలు

- ఐదు రోజులుగా కొనసాగుతున్న రెస్క్యూ పనులు
- బయటకు తీసుకొచ్చేందుకు శ్రమిస్తున్న 11 సంస్థలు
- సొరంగంలో రెండ్రోజుల్లో ఆపరేషన్ పూర్తి
- నిపుణులు అదేపనిలో ఉన్నారన్న ఉత్తమ్



మహబూబ్‌నగర్,ఫిబ్రవరి26(ప్రజాజ్యోతి): టన్నెల్‌లో చిక్కుకున్న 8మందిని కాపాడేందుకు ఎన్నో ప్రయత్నాలు సాగుతున్నాయి. షిఫ్టుకి వందమందికి పైగా పనిచేస్తున్నారు. నాలుగు రోజులుగా నిరంతరాయంగా పనులు కొనసాగుతున్నాయి. అందర్నీ సజీవంగా తీసుకొచ్చేందుకు 11 సంస్థలు శ్రమిస్తున్నాయి. గంటలు గడుస్తున్న కొద్దీ టెన్షన్ పెరిగిపోతున్న నేపథ్యంలో.. వీలైనంత త్వరగా లోపలికి చేరుకునేందుకు యుద్ధప్రాతిపదికన పనులు జరుగుతున్నాయి. ముఖ్యంగా రెస్క్యూ సిబ్బందికి టీబీఎం చాలెంజింగ్‌గా మారింది. ప్రమాదం జరిగిన దగ్గర టీబీఎం ముక్కలై దాని విడిభాగాలు చెల్లాచెదురుగా పడిపోయాయి. దీంతో అక్కడ రెస్క్యూ చేయాలంటే చాలా ఇబ్బందులు ఉన్నాయి. ఓవైపు బురద, ఇంకోవైపు సీపేజ్ వాటర్, మరోవైపు టీబీఎం ముక్కలతో అత్యంత ప్రతికూల పరిస్థితులు కనిపిస్తున్నాయి. గ్యాస్ కట్టర్లను ఉపయోగించి తీసేసే ప్రక్రియను జరపాలన్నా..

మిగతా 2లో..

## శైవక్షేత్రాల్లో భక్తుల సందడి

- ప్రధాన ఆలయాలకు పోటెత్తిన జనం
- ప్రత్యేక పూజలు చేసిన కిషన్ రెడ్డి
- వేములవాడలో శివరాత్రి సందడి
- భారీగా తరలివచ్చిన భక్తజనం
- స్వామికి పట్టు వస్త్రాలు సమర్పించిన బండి
- రాజన్న సేవలో ఎమ్మెల్యే ఆదిశ్రీనివాస్

హైదరాబాద్,ఫిబ్రవరి26(ప్రజాజ్యోతి): మహా శివరాత్రి సందర్భంగా శైవ క్షేత్రాలు శివనామ స్మరణలతో మార్మోగుతున్నాయి. శివుడిని దర్శించుకునేందుకు తెల్లవారు జాము నుంచే భక్తులు ఆలయాలకు పోటెత్తారు. హైదరాబాద్‌లో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి శివరాత్రి సందర్భంగా పూజలు నిర్వహించారు. శ్రీశైలం, శ్రీకాళహస్తి, కాళేశ్వరం, వేములవాడ, కీసర తదితర ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. వేములవాడ రాజన్న క్షేత్రం భక్తుల శివనామస్మరణతో మార్మోగిపోతోంది. భక్తులు స్వామివారికి కోడె మొక్కులు చెల్లించి.. దర్శనానికి క్యూ లైన్లో బారులు తీరారు. స్వామివారి దర్శనానికి ఆరు గంటల సమయం పడుతోంది. ఆలయ అర్చకులు ఉదయం స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం

మిగతా 2లో..



# సంపాదకీయం

## మోడీ ద్వయం ఏమి చేయబోతున్నది..?

ప్రధాని మోడీ, అమిత్‌షాలు నిశ్శబ్దంగా ఉన్నారంటే ఎవరికో మూడినట్లే. వారు ఏదైనా అలజడి సృష్టించే ముందు ప్రశాంతంగా ఉంటారు. ఎవ్వరికీ అంతుచిక్కకుండా ఉంటారు. వారి వ్యూహాలను పసిగట్టడం వారితో ఉన్నా వారికి కూడా తెలియదు. కాంగ్రెస్ ముక్తభారత్ నినాదంతో రాజకీయాలు నెరిపిన మోడీ కొంతవరకు విజయం సాధించారు. గత ఎన్నికలకు ముందు కాంగ్రెస్‌కు పార్లమెంటులో ప్రతిపక్ష హోదా లేకుండా చేశారు. అయితే ఇదొక్కటే చేయడం వల్ల ప్రజలు హర్షించరు..గుర్తించరని వారు గమనించలేక పోయారు. అందుకే గత ఎన్నికల్లో కాంగ్రెస్ వందసీట్లు గెల్చుకుని ప్రధాన ప్రతిపక్షంగా పార్లమెంటులో అడుగుపెట్టింది. ఆ పార్టీ కూడా వ్యూహాత్మకంగా అడుగులు వేసింది. వయనాడ్‌తో పాటు రాయబరేలీలో కూడ రాహుల్ గెలిచి, వయనాడ్‌లో చెల్లెలు ప్రియాంకను మెల్లంగా లోక్‌సభ గడప తొక్కేలా చేశారు. అంతకుముందే తల్లి సోనియా రాజ్యసభలో చేరారు. మొత్తంగా కుటుంబం అంతా పార్లమెంటులో ఉన్నారు. ఇక మిగిలింది రాబర్ట్ వాద్రా మాత్రమే. ఆయన కూడా కర్నాటక లేదా తెలంగాన నుంచి రాజ్యసభ మెట్లు తొక్కినా ఆశ్చర్య పడాల్సిన పనిలేదు. అయితే ఇదంతా కాంగ్రెస్ వైపు కనిపిస్తున్న కోణం. మోడీ కోణం మరోటిగా ఉంది. కేవలం 240 సీట్లకే పరిమితమైన బిజెపి, మొన్నటి ఎన్నికల్లో పూర్తిస్థాయి మెజార్టీ సాధించలేకపోయింది. ఈ క్రమంలో మళ్లీ కమలం ఆపరేషన్ మొదలవుతుందా అన్న చర్చ రాజకీయ వర్గాల్లో సాగుతోంది. తమ కాంగ్రెస్ ముక్త భారత్ వ్యూహంలో భాగంగా మెల్లగా అడుగులు వేసే సూచనలు కనిపిస్తున్నాయి. కాంగ్రెస్ మరో ఐదేళ్ల వరకు అధికారం కోసం వేచిచూడక తప్పదు. ఈలోగా పార్టీలో ఉన్న వృద్ధనేతలకు అంతకాలం వేచిచూసే ఓపిక ఉండదు. రాజకీయాల్లో ఇప్పుడు తమ వయసురీత్యా కూడా రాజకీయాలు నెరపుతున్నారు. తాజాగా శశిథరూర్ మోడీకి దగ్గరవుతున్నారన్న సంకేతాలు...తుఫాన్‌కు ముందు ప్రశాంతత లాంటివనే చెప్పాలి. అయితే తాను పార్టీ వీడడం లేదని శశిథరూర్ స్పష్టం చేసారు. ప్రతి రాజకీయవేత్త పార్టీ మారు క్రమంలో చేసే సాధారణ ప్రకటన ఇది. అయితే ఒక్క శశిథరూర్ కోసం మోడీ ద్వయం ప్రయత్నించదని గుర్తించాలి. ఆయనతోపాటు మరికొందరి కోసం గాలం వేసివుంటారు. కాంగ్రెస్‌ను చీల్చి చెండాడడానికి సమయం కోసం ఎదురు చూస్తున్నారు. రాహుల్ నాయకత్వం పట్ల విశ్వాసం లేని వారు వీరివలలో పడడం ఖాయం. కేరళలో సొంతంగా ప్రజలలోఇమేజ్‌ను ఆసరా చేసుకొని వరుసగా నాలుగుసార్లు లోక్‌సభకు ఎన్నికైన మాజీ కేంద్ర మంత్రి శశిథరూర్ ఇప్పుడు పార్టీలో తిరుగులేని నేతగా వెలుగొందుతున్న రాహుల్ గాంధీపై తిరుగుబాటు ధోరణి ప్రదర్శిస్తున్నారు. వరుసగా హర్యానా,మహారాష్ట్ర, ఢిల్లీలలో ఘోర పరాజయాలు మూటగట్టుకున్న తర్వాత 'ఇండియా' కూటమిలోని భాగస్వామ్య పార్టీలు అన్ని దూరం అవుతున్న సమయంలో శశిథరూర్ వ్యవహరిస్తున్న తీరు ఆ పార్టీ శ్రేణులను కలవరం పరుస్తున్న మాట నిజం. 2019లో పార్టీ పరాజయం తర్వాత, 2020లో ఐదుగురు మాజీ ముఖ్యమంత్రులు, పలువురు ఎంపిలు, మాజీ కేంద్ర మంత్రులతో కలిసి 23 మంది పార్టీ అధినేత్రికి రాసిన లేఖలో సైతం తిరుగుబాటు ధోరణి ప్రదర్శించారు. ఈ క్రమంలో గులాం నబీ ఆజాద్, కపిల్ సిబల్ లాంటి వారు తమదారి తాము చూసుకున్నారు. ఎందుకంటే కాంగ్రెస్ ఇకముందు సంపూర్ణ మెజార్టీతో తిరిగి అధికారంలోకి వస్తుందని నేతలకు నమ్మకం పోయింది. అందుకే శశిథరూర్ తిరుగుబాటును ఆ విధంగా కొట్టిపారివేయ లేము. కాంగ్రెస్ అధ్యక్ష పదవికి అక్టోబర్, 2022లో జరిగిన ఎన్నికల్లో గాంధీ కుటుంబం బలపరిచిన మల్లికార్జున్ ఖర్గేపై పోటీ చేసి మొత్తం 5000 మంది ఓటర్లలో 1500కు పైగా ఓట్లు సంపాదించడం పార్టీలో విస్తృత ప్రతిపాదికలో థరూర్‌కు గల మద్దతును తెలుపుతున్నది. నిజంగా ఆ నాడు థరూర్‌ను పార్టీ అధ్యక్షునిగా ఎన్నుకొని ఉంటే నరేంద్ర మోడీకి వ్యతిరేకంగా కాంగ్రెస్ బలమైన ప్రాతిపదికను ఏర్పరచుకొని ఉండేదని పలువురు భావిస్తున్నారు. అమెరికా అధ్యక్షునిగా రెండోసారి ఎన్నికైన డోనాల్డ్ ట్రంప్ ను కలిసేందుకు ప్రధాని మోడీ ప్రత్యేకంగా అమెరికాకు వెళ్లిన సందర్భంలో రాహుల్ గాంధీ, ఇతర కాంగ్రెస్ నేతలు తీవ్రమైన విమర్శలు గుప్పిస్తే, శశిథరూర్ మాత్రం ఫలవంతమైన పర్యటన అని పొగడ్తలతో ముంచెత్తారు. అక్రమ వలసదారులు అమానుష రీతిలో పంపడాన్ని మోడీ ప్రస్తావిస్తే బాగుండెడిది అని చురకలు అంటిస్తూనే టారిఫ్‌ల విషయంలో వెంటనే ట్రంప్ కఠిన నిర్ణయం తీసుకోకుండా చర్చల పేరుతో వాయిదా వేయగలిగారని కొనియాడారు. తమ రాజకీయ ప్రత్యర్థులను థరూర్ పొగడ్తలతో ముంచెత్తడం సహజంగానే కాంగ్రెస్ నేతలకు ఆగ్రహం కలిగించింది. విదేశీ పర్యటనలో ఉన్న థరూర్ తో వెంటనే మాట్లాడాలని స్వయంగా రాహుల్ గాంధీ రంగంలోకి దిగారు. ఫిబ్రవరి 18న రాహుల్‌ను కలిసిన థరూర్ తన అభిప్రాయాలను నిర్మొహమాటంగా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీలో తన పాత్ర ఏమిటో ముందు స్పష్టం చేయమని రాహుల్ గాంధీని నిలదీశారు. పార్లమెంట్ చర్చలలో పార్టీ ప్రతినిధిగా తనకు మాట్లాడే అవకాశం ఇవ్వడం లేదని, పార్టీలో సైతం తనకు ఎటువంటి ప్రాధాన్యత ఇవ్వడం లేదని, ఏ కమిటీలో తనకు అవకాశం ఇవ్వడం లేదని నిలదీశారు. ఈ విషయాలపై ఎటువంటి సమాధానం ఇవ్వలేక రాహుల్ గాంధీ మౌనం వహించినట్లు తెలుస్తున్నది. అంతేకాదు, తాను ఇప్పటికీ పార్టీకి అందుబాటులోనే ఉన్నానని చెబుతూనే తన అవసరం లేదని పార్టీ భావిస్తే తనకూ వేరే మార్గాలు ఉన్నాయని ఆ తర్వాత స్పష్టంగా హెచ్చరించారు. అంటే థరూర్ ధిక్కార ధోరణి మొదలయ్యిందనే చెప్పాలి. ఇక్కడ ఒక్క థరూర్ మాత్రమే మనకు పైకి కనిపిస్తున్నారు. కానీ కాంగ్రెస్ పుట్టి ముంచడానికి అనేకులు సిద్దంగా ఉండివుంటారు. కాంగ్రెస్‌కు బీటల వేయడంలో థరూర్ అడుగు వేస్తే మరికొందరు ముందుకు రావచ్చు. మహారాష్ట్ర తరహాలో కాంగ్రెస్ చీలిక అనివార్యం కావచ్చు. మోడీ ద్వయం ప్రశాంతతకు ఇది కారణం కూడా కావచ్చు. రాజకీయాల్లో ఏదైనా జరగవచ్చు. జమిలి ఎన్నికలు, ఉమ్మడి పౌరస్మృతి వంటి సవాళ్లను ఎదుర్కొనే క్రమంలో తమ పీఠాన్ని బలోపేతం చేసుకునే పనిలో మోడీ ద్వయం ఏమైనా చేసే అవకాశం ఉంది.

# పర్సనల్ విభాగానికి డైరెక్టర్ హోదా..!?

మొదటిపేజీ తరువాయి..

సమానంగా సర్ది చెప్పేటట్టు యాజమాన్యం వ్యవహరించాల్సి ఉంటుంది. అందులో భాగంగా పర్సనల్ విభాగానికి ఈడి బాధ్యతలు అప్పగించేందుకు అధికారులు ముందస్తు చర్యలు చేపట్టారు. ఇప్పటికే ఎలక్ట్రికల్ విభాగం నుండి ఎస్టాబ్లిష్మెంట్ డైరెక్టర్ (ఈడి) గా హోదా ఏర్పాటుచేసి సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ (ఎస్టిపిపి) కి అనుసంధానం చేశారు. మరో మైనింగ్ శాఖకు కోల్ మూమెంట్ ఈడి పేరిట సుభాని అనే అధికారికి బాధ్యతలు కల్పించారు. ఇదే తరహాలో పర్సనల్ విభాగానికి కూడా ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ హోదా కల్పించేందుకు ఉన్నతాధికారులు సిద్ధమవుతున్నారు. సంస్థలో కీలకంగా ఉన్న ఏ ఇతర విభాగాధిపతులు ఈ నిర్ణయంపై వ్యతిరేకత చూపకుండా యాజమాన్యం ముందస్తుగానే చర్యలు తీసుకుంది. దీంతో పర్సనల్ విభాగానికి ఈ హోదా లాంచనంగానే మారింది.

### మహిళకే దక్కనున్న అవకాశం..

సింగరేణిలో మహిళా సాధికారికతకు కొదవేలేదు. భూగర్భ గనుల నుండి కంపెనీ సెక్రటరీ వరకు సంస్థ మహిళలకు అవకాశం కల్పిస్తోంది. కంపెనీలో కొన్ని కీలకమైన స్థానాలలో విభాగాధిపతులుగా మహిళ అధికారులే విధులు నిర్వహిస్తున్నారు. ప్రస్తుతానికి సంస్థ పర్సనల్ విభాగం పూర్తిగా మహిళా అధికారుల సామర్థ్యం పైనే ఆధారపడి ఉంది. ఈఈ (ఎగ్జిక్యూటివ్ ఎస్టాబ్లిష్మెంట్), సిఎస్‌ఆర్ జిఎంగా నికోలస్ వ్యవహరిస్తుంటే.. మిగిలిన ఐఆర్%డ%పీఎం, వెల్ఫేర్, ఆర్ సి విభాగాలకు జనరల్ మేనేజర్‌గా కవిత నాయుడు సేవలందిస్తున్నారు. అయితే సంస్థలో గత కొంతకాలంగా జరుగుతున్న కొన్ని నాటకీయ పరిణామాల వల్ల నెల రోజులుగా డైరెక్టర్ పా (పర్సనల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ వెల్ఫేర్) సీటు ఖాళీగా ఉంది. పూర్తిగా పర్సనల్ శాఖకు సంబంధించి అత్యంత కీలకమైన సీటుగా దీనిన సూచిస్తారు. ఉద్యోగుల నియామకాలు, బదిలీలు, మ్యాన్ పవర్ కుదింపులు, పదోన్నతులు, పదవి విరమణ బెనిఫిట్స్, సంక్షేమం, శ్రేయస్సు తదితర అంశాలన్ని ఈ శాఖ ఆధీనంలోనే ఉంటాయి. సంస్థ కార్యకలాపాలలో ఇంత కీలకంగా ఉన్న ఈ సీటును సివిల్ సర్వెంట్ లాంటి అధికారులతో కొనసాగించడం ఆనవాయితీగా వస్తుంది. అయితే కొన్ని సందర్భాల్లో మాత్రం సంస్థ డైరెక్టర్లుగా ఉన్న అధికారులే దీనిని ఆదనపు బాధ్యతలుగా వ్యవహరిస్తున్నారు. ఇప్పుడు ఈ స్థానాన్ని అదే పర్సనల్ విభాగానికి సంబంధించిన ఓ అధికారికి అప్పగిస్తే బాగుంటుందని యాజమాన్యం భావిస్తున్నట్టు తెలుస్తోంది. గతంలో కొందరు పర్సనల్ డిపార్ట్మెంట్ అధికారులు ఈ హోదాతో కొనసాగిన సందర్భాలు కూడా ఉన్నాయి. ఈ సమీకరణాలతో సింగరేణి యాజమాన్యం ముందడుగు వేసి.. పర్సనల్ విభాగానికి డైరెక్టర్ హోదా కల్పించి.. డైరెక్టర్ పా ఆధీనంలో ఉన్న బాధ్యతలన్నింటిని అప్పగించే యోచనలో ఉన్నట్టు విశ్వసించిన వర్గాల సమాచారం. ఇది పూర్తి స్థాయిలో కార్యచరణ జరిగితే ప్రస్తుతం ఐఆర్ %డ% పీఎం జిఎంగా కొనసాగుతున్న కవిత నాయుడు కు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అయ్యే అవకాశాలు పుష్కలంగా ఉన్నాయి.

# శైవక్షేత్రాల్లో భక్తుల సందడి

మొదటిపేజీ తరువాయి..

స్వామివారి అద్దాల మండపంలో అనువంశిక అర్చకులచే మహాలింగార్చన కార్యక్రమం ఉంటుంది. రాత్రి లింగోద్భవ సమయంలో శ్రీ రాజరాజేశ్వర స్వామి వారికి మహాన్యాస పూర్వక ఏకాదశి రుద్రాభిషేకం జరగనుంది. కాళేశ్వరం క్షేత్రంలో మహాశివరాత్రి శోభ కనిపిస్తోంది. తెలంగాణతో పాటు పొరుగున ఉన్న మహారాష్ట్ర, చత్తీస్‌గఢ్ రాష్ట్రాలనుండి భక్తులు కాళేశ్వరంకు తరలివస్తున్నారు. త్రివేణి సంగమ గోదావరి నదిలో భక్తుల పుణ్యస్నానాలు ఆచరించి.. గోదావరి మాతకు ప్రత్యేక పూజలు చేస్తున్నారు. శ్రీ కాళేశ్వర ముక్తీశ్వర స్వామి ఆలయంలో స్వామి వారికి మారేడు దళాలు సమర్పించి.. అభిషేకాలు, విశేష పూజలు నిర్వహిస్తున్నారు. సాయంత్రం 4.35కు వైభవంగా శ్రీ శుభానంద ముక్తీశ్వర స్వామి కల్యాణోత్సవం జరగనుంది. రాత్రి 12కు లింగోద్భవ పూజ జరగనుంది. భక్తులకు ఇబ్బందులు కలగకుండా అధికార యంత్రాంగం ఏర్పాట్లు చేసింది. మహా శివరాత్రి పర్వదినం కావడంతో శ్రీశైలంకు భారీగా భక్తులు తరలివస్తున్నారు. సాయంకాలం శ్రీస్వామి అమ్మవార్లకు నంది వాహనసేవ, ఆలయ ఉత్సవం ఉంటుంది. రాత్రి 10 గంటలకు లింగోద్భవకాల మహాన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, శ్రీస్వామివారికి పాగలంకరణ.. రాత్రి 12 గంటలకు పార్వతి పరమేశ్వరుల మహాశివరాత్రి బ్రహ్మోత్సవ కళ్యాణం జరగనుంది. మహానంది క్షేత్రంలో నేడు రాత్రి 10 గంటలకు లింగోద్భవ సమయంలో మహా రుద్రాభిషేకం, స్వామివారి కళ్యాణోత్సవం జరగనుంది. మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని రాష్ట్రంలోని ప్రముఖ శైవక్షేత్రమైన వేములవాడ రాజన్న ఆలయంలో శివరాత్రి ఉత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. ఉదయం నుంచే రాజరాజేశ్వర స్వామి ఆలయానికి భక్తులు పోటెత్తారు. కోడె మొక్కులు సమర్పించుకుని.. రాజన్న దర్శనం చేసుకున్నారు. శివరాత్రి సందర్భంగా రాజన్న ఆలయాన్ని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ సందర్శించారు. స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించి దర్శనం చేసుకున్నారు. రాజన్న దర్శనం అనంతరం బండి సంజయ్ మీడియాతో మాట్లాడుతూ 'మహా శివరాత్రి సందర్భంగా రాజన్నను దర్శనం చేసుకున్నందుకు ఆనందంగా ఉందన్నారు. దక్షిణ కాశీగా పిలువబడే రాజన్న ఆలయానికి వివిధ రాష్ట్రాలు, దేశాల నుండి కూడా భక్తులు వస్తున్నారు. రాజన్న ఆలయం మోస్ట్ పవర్ ఫుల్. దేశ ప్రధాని వేములవాడ రాజన్నను దర్శనం చేసుకున్నారు. అప్పటి నుండి దేశ వ్యాప్తంగా ఒక చర్చ కొనసాగుతుంది. ప్రధాని దర్శనం నుండి దేశ ప్రజలు కూడా వేములవాడకి వెళ్లానుకుంటు న్నారు. మహాశివరాత్రి ఏర్పాట్లు చాలా బాగున్నాయి. ఈఓ, సిబ్బంది, సేవ సంస్థలను అభినందిస్తున్నాను. ఇదే స్ఫూర్తితో చివరివరకు భక్తులకు సౌకర్యాలు కొనసాగించాలని సూచించారు. వేములవాడ రాజన్న



ఆలయం భక్తులతో కిటకిటలాడుతోంది. భక్తులు ప్రధాన ఆలయంలో గంటల తరబడి క్యూలో నిలబడాల్సి వస్తోంది. దాంతో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. అర్ధరాత్రి నుంచే క్యూలో 6 గంటల పాటు వేచి ఉన్నప్పటికీ దర్శనం



కాలేదని, ప్రధాన ఆలయంలోకి అనుమతించలేదని కొందరు భక్తులు ఆవేదన వ్యక్తం చేశారు. రాజన్న దర్శనం కాకుండానే శిఖర దర్శనం చేసుకున్నట్లు తెలిపారు. వీఐపీలు, అధికారులు అధిక సంఖ్యలో బంధువులకు నేరుగా దర్శనం చేయిస్తున్నారని భక్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు.వేములవాడ శ్రీ రాజరాజేశ్వరస్వామి వారికి దర్శనం కోసం భక్తులు తరలి వచ్చారు. ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ స్వామిని దర్శించుకున్నారు. దర్శనానంతరం వేదపండితులు ఆశీర్వచనాలను అందించారు. శివరాత్రి మహోత్సవాలకు హాజరయ్యే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేసినట్లు పేర్కొన్నారు. రాష్ట్ర ప్రజలకు మహాశివరాత్రి శుభాకాంక్షలు తెలియజేశారు. స్వామి వారి దివేనతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. శివరాత్రి మహోత్సవాలకు హాజరయ్యే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఇవో పేర్కొన్నారు. రాష్ట్ర ప్రజలకు మహాశివరాత్రి శుభాకాంక్షలు తెలిపారు. స్వామి వారి దివేనతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు.

## ఉద్దేశపూర్వకంగానే ఏపి అధికారుల డుమ్మా

మొదటిపేజీ తరువాయి..

పాల్గొన్నారు. ఈ సమావేశానికి కూడా ఏపీ నుంచి అధికారులు హాజరుకాకపోవడంతో గురువారం మరోమారు సమావేశం కావాలని నిర్ణయించారు. ఏపీ అధికారులు హాజరుకాకపోవడంపై రాహుల్ బొజ్జా అసంతృప్తి వ్యక్తం చేశారు. బోర్డు సమావేశం ఏర్పాట్లు చేస్తే.. ఉద్దేశపూర్వకంగానే ఏపీ అధికారులు రాలేదని పేర్కొన్నారు. తన వాదనలు రికార్డు చేసి కేంద్రానికి పంపాలని కోరారు. శ్రీశైలం, సాగర్ నుంచి మే వరకు తమకు 55 టీఎంసీల నీరు కావాలని ఇప్పటికే ఏపీ సర్కారు ప్రతిపాదించింది. శ్రీశైలం, సాగర్ నుంచి మే వరకు తమకు 63 టీఎంసీల నీరు కావాలని తెలంగాణ కోరింది.

## ఉపాధి కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా నిధులు

మొదటిపేజీ తరువాయి..

నిధులు జమ అయ్యాయి. జనవరి 26న ఇందిరమ్మ ఆత్మీయ భరోసాను ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన విషయం తెలిసిందే. ప్రతి మండలంలోని ఒక పైలెట్ గ్రామంలో గ్రామ సభలు నిర్వహించి కూలీల ఖాతాల్లో ప్రభుత్వం నిధులను జమ చేసింది. మొత్తం 18,180 మందికి 6 వేల చొప్పున జమ అయ్యాయి. అయితే ఆ తర్వాత మండలి ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల కోడ్ అమల్లోకి రావడంతో ఇంది రమ్మ ఆత్మీయ భరోసా నిలిచిపోయింది. కానీ.. ఎన్నికల కోడ్ అమలులో లేని జిల్లాలకు నిధులు విడుదల చేయాలని ప్రభుత్వాన్ని మంత్రి సీతక్క విజ్ఞప్తి చేశారు. మంత్రి వినతిపై ప్రభుత్వం సానుకూలంగా స్పందించింది. ఈ క్రమంలో ఉమ్మడి మహబూబ్‌నగర్, రంగారెడ్డి జిల్లాలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా నిధులు విడుదల చేస్తూ నిర్ణయం తీసుకుంది. ఆ రెండు జిల్లాల్లో 66,240 మంది ఉపాధి కూలీ లబ్ధిదారులకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా నిధులను చెల్లించింది సర్కార్. 66,640 మంది కూలీల ఖాతాల్లో రూ.39.74 కోట్లు జమ అయ్యాయి. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకంలో భాగంగా ఇప్పటివరకు మొత్తం 83,420 మంది ఉపాధి కూలీలకు రూ.50.65 కోట్లను తెలంగాణ ప్రభుత్వం చెల్లించింది. ఎన్నికల కోడ్ ముగియగానే లబ్ధిదారులందరికీ ఇందిరమ్మ ఆత్మీయ భరోసా నిధులను చెల్లించనుంది సర్కార్. ఇందిరమ్మ ఆత్మీయ భరోసాతో రెక్కల కష్టాన్ని నమ్ముకున్న ఉపాధి కూలీలకు పెద్దదిక్కుగా తెలంగాణ ప్రభుత్వం నిలుస్తోంది. దేశంలో మరే రాష్ట్రంలో లేని విధంగా ఉపాధి కూలీలకు ఆర్థిక చేయుత కల్పిస్తూ ఇందిరమ్మ ఆత్మీయ భరోసాను తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టింది. ఒక సీజన్‌కు 6000 రూపాయలు చొప్పున కూలీలకు భరోసా కల్పిస్తోంది. డీబీటీ పద్ధతిలో ఉపాధి కూలీల ఖాతాల్లోకి నేరుగా ఇందిరమ్మ ఆత్మీయ భరోసా నిధులను ప్రభుత్వం జమ చేస్తోంది.

## మెట్రో విస్తరణకు కిషన్‌రెడ్డి మోకాలడ్డు

మొదటిపేజీ తరువాయి..

కిషన్‌రెడ్డి, సంజయ్‌లదే. మెట్రో విస్తరణ కేబినెట్ ముందుకు రాకుండా కిషన్‌రెడ్డి అడ్డుకున్నారు. కేంద్రానికి విజ్ఞప్తి చేసిన ఐదు ప్రాజెక్టులు సాధిస్తే కిషన్‌రెడ్డికి గండపెండేరం తొడుగుతానని అన్నారు. పదేళ్లుగా ఎస్‌ఎల్‌బీసీ పనులు జరగలేదు. కాంగ్రెస్‌కు పేరొస్తుందనే కేసీఆర్ ఎస్‌ఎల్‌బీసీ పనులు చేయలేదు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాకే పనులు మళ్లీ మొదలయ్యాయి. సొరంగంలో చిక్కుకున్న వారిని కాపాడేందుకు యత్నిస్తున్నాం. ప్రస్తుతం ఎస్‌ఎల్‌బీసీ వద్ద 11 సంస్థలు పనిచేస్తున్నాయి. సొరంగం వద్ద జరిగింది ప్రమాదం. కాళేశ్వరంలో జరిగింది



డిజైన్, నిర్మాణ లోపంతో జరిగిన దుర్ఘటన. హైదరాబాద్‌కు మెట్రో రావడానికి ప్రధాన కారకుడు జైపాల్‌రెడ్డి. కేసీఆర్ వచ్చాక మెట్రో కోసం చేసిందేమీ లేదు. మెట్రో విస్తరణపై కేసీఆర్ పదేళ్లు తాత్సారం చేశారని మండిపడ్డారు. ప్రతి నెలా ఒకటో తేదీకి రూ.22,500 కోట్లు అవసరం. ప్రస్తుతం ఆదాయం రూ.18,500 కోట్లు మాత్రమే ఉంది. జీతాలకు రూ.6,500 కోట్లు, వడ్డీలకు రూ.6,800 కోట్లు చెల్లిస్తున్నాం. ఆదాయం రూ.22వేల కోట్లకు పెంచేందుకు ప్రయత్నిస్తున్నామని సీఎం వివరించారు. బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వ్యాపార భాగస్వామి కేదార్ సెలగంశెట్టి మృతిపై అనుమానాలున్నాయని, దుబాయ్ లో ఉన్న ఆ మాజీ ఎమ్మెల్యే ఎవరో తేలాల్సి ఉందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఆయన మృతిపై కేటీఆర్ ఎందుకు స్పందించలేదని ప్రశ్నించారు. కేదార్ మరణంతో లింకు ఉన్న డ్రగ్స్ కేసును బయటికి తీసి విచారణ చేస్తామని సీఎం చెప్పారు. త్వరలోనే కేదార్ మృతదేహం ఇండియాకు రానుందని అన్నారు. రాష్ట్రంలో ఇటీవల మూడు అనుమానస్పద మరణాలు సంభవించాయని చెప్పారు. డ్రగ్స్ కేసుతో సంబంధం ఉన్న కేదార్, కాళేశ్వరం కేసులు వాదిస్తున్న అడ్వొకేట్ సంజీవ రెడ్డి, కేసు వేసిన రాజలింగమూర్తి మృతి చెందారని, వాటిపై కేటీఆర్ న్యాయవిచారణ ఎందుకు కోరడం లేదని ప్రశ్నించారు. రాష్ట్రంలో బీఆర్‌ఎస్ బీజేపీ గెలుపుకోసం పనిచేస్తోందని అన్నారు. సిబీఐ కేసులు అడ్డం పెట్టుకొని బీఆరెస్ ను విలీనం చేసుకోవాలని ఆలోచనలో బీజేపీ ఉందని సీఎం చెప్పారు. ఫార్ములా ఈ, గొర్రెల పంపిణీ కేసులో కేసులో ఈడీ ఇన్వాల్వ్ అయిందని, ఎందుకు చర్యలు తీసుకోలేదని సీఎం ప్రశ్నించారు. ఫోన్ ట్యాపింగ్ కేసును హైకోర్టు మానిటరింగ్ చేస్తోందని, విదేశాల్లో ఉన్న వారిని తీసుకు రావాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వానిదేనని సీఎం అన్నారు. కేంద్ర మంత్రులుగా ఉన్న వారు కూడా అవగాహన లేకుండా మాట్లాడితే ఎలా.? అని అన్నారు. కాళేశ్వరం, విద్యుత్ కొనుగోళ్ల పై కమిషన్ విచారణ సాగుతోందని చెప్పారు. రాత్రిరాత్రికి తాము ఎవరినీ అరెస్ట్ చేయబోమని, అది తమ విధానం కాదని సీఎం చెప్పారు. మాజీ సీఎం కేసీఆర్ కమిషన్లు రావనే ఎస్ఎల్బీసీ పనులను పక్కన పెట్టారని సీఎం అన్నారు. ఎన్ని అవాంతరాలు ఎదురైనా ఎస్ఎల్బీసీని 100శాతం పూర్తిచేసి తీరుతామని చెప్పారు. పెరిగిన అంచనాలతో కలిపి 5000 కోట్ల లోపే ఎస్ఎల్బీసీ పూర్తవుతుందని, దీని ద్వారా మూడున్నర లక్షల ఎకరాలకు నీరందుతుందని చెప్పారు. తాను ప్రధాన మంత్రికి ఐదు విజ్ఞప్తులు చేసి, వినతిపత్రాలు అందించానని, వాటికి నిధులు తీసుకొస్తే బహిరంగ సభ ఏర్పాటు చేసి కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ కి సన్మానం చేస్తానని సీఎం చెప్పారు. ఆ క్రెడిట్ కూడా వాళ్లే తీసుకోవచ్చిన చెప్పారు. తన పాలన అద్భుతంగా ఉందని, ఎవరి ఫోన్లు వారే వింటున్నారని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. వాళ్లు స్వేచ్ఛగా మాట్లాడుకోగలుగుతున్నారని చెప్పారు. తన కేబినెట్ లో అనుభవజ్ఞులైన మంత్రులు ఉన్నారని, వారి శాఖలను వారే సమర్థవంతంగా నిర్వహిస్తున్నారని చెప్పారు. కేంద్రానికి ఎంత మొత్తంలో పన్నులు కడుతున్నామో రాష్ట్రాలకు అంతే వాటా రావాలని అన్నారు. ఉప ఎన్నికలు వస్తాయని కేటీఆర్ చెబుతున్నారని, ఎలా వస్తాయో తనకు అర్థం కావడం లేదని సీఎం అన్నారు. 2014 నుంచి 2014 వరకు( బీఆర్‌ఎస్ ప్రభుత్వం) ఉన్న శాసన వ్యవస్థే ఇప్పుడు కూడా ఉందని అన్నారు. మాజీ సీఎం కేసీఆర్ కు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి పార్ట్‌నర్ అని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. కేసీఆర్ కోసమే కిషన్ రెడ్డి పనిచేస్తున్నారని అన్నారు. మెట్రో విస్తరణ జరిగితే తనకు పేరొస్తుందని అనుకుంటున్నారని చెప్పారు. అందుకే కేసీఆర్ హయాంలో జరగలేదు కాబట్టి ఇప్పుడు కూడా జరగొద్దని భావిస్తున్నారని అన్నారు. అందుకే కేంద్ర కేబినెట్ లో మెట్రో విస్తరణను అడ్డుకుంటున్నారని చెప్పారు.

## నిరంతరాయంగా ప్రయత్నాలు

మొదటిపేజీ తరువాయి..

ఉబికి వస్తున్న నీరు ప్రతిబంధకంగా మారింది. ఇక రెస్క్యూ ఆపరేషన్లో ఇండియన్ ఆర్మీ, ఇండియన్ నేవీ పాలుపంచుకుంటున్నాయి. జియాలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా, ర్యాట్ హోల్ మైనర్స్, సింగరేణి, హైడ్రా టన్నెల్ ఎక్స్‌పర్ట్స్ మరికొన్ని కంపెనీలు తమ సేవలను అందిస్తున్నాయి. మొత్తం 11 ఏజెన్సీలు నిరంతరం కోఆర్డినేషన్ చేసుకుంటూ రెస్క్యూ ఆపరేషన్



కొనసాగిస్తున్నారు. ఎస్ఎల్‌బీసీ టన్నెల్ వద్ద సహాయక చర్యలపై ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. సొరంగమార్గంలో చిక్కుకున్న 8 మందిని కాపాడేందుకు .. రెండు రోజుల్లో ఆపరేషన్ పూర్తి చేస్తామని నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి స్పష్టం చేశారు. ప్రమాద స్థలికి చేరుకునేందుకు సమగ్ర ప్రణాళికతో ముందుకెళ్తున్నట్టు వివరించారు. దేశ సరిహద్దుల్లో టన్నెల్స్ నిర్మించే నిపుణులు, ఎక్కడ టన్నెల్ ప్రమాదం జరిగినా సహాయక చర్యల్లో పాల్గొన్న ఎక్స్‌పర్ట్స్‌ను తీసుకొచ్చి వారి సాయం తీసుకుంటు న్నామని తెలిపారు. 'సహాయక చర్యలు మరింత వేగవంతం చేస్తున్నాం. గ్యాస్ కట్టర్‌తో కట్ చేసి దెబ్బతిన్న టీబీఎంను వేరు చేస్తాం. ఎస్ఎల్‌బీసీ పూడికలోకి వెళ్లాలని నిర్ణయించాం. మట్టి, నీరుతో పేరుకుపోయిన సిల్ట్‌ను పూర్తిగా తొలగించాలని నిర్ణయించాం. ప్రకృతి విపత్తును రాజకీయం చేసి లబ్దిపొందాలనుకునే వారి గురించి నేను మాట్లాడదల్చుకోలేదు. దేశ.. విదేశాల్లో ఉన్న టన్నెల్ ఎక్స్‌పర్ట్స్ సూచనలతో ముందుకెళ్తున్నాం. సొరంగంలో చిక్కుకున్న 8 మందిని కాపాడటమే మా లక్ష్యం అని ఉత్తమ్ కుమార్‌రెడ్డి తెలిపారు.

## ఫార్మసీరంగంలో అంతర్జాతీయ స్థాయికి హైదరాబాద్

మొదటిపేజీ తరువాయి..

60 శాతానికి పైగా వ్యాక్సిన్లు, 20 శాతం జెనరిక్ మందులను భారత్ నుంచే సరఫరా చేస్తున్నామని చెప్పారు. పదేళ్లలో భారత ఫార్మా ఉత్పత్తుల ఎగుమతుల విలువ దాదాపు రెట్టింపు అయిందన్నారు. 2014లో 15 బిలియన్ డాలర్ల విలువైన ఫార్మా ఉత్పత్తులు ఎగుమతి కాగా, 2024లో ఇది 27.85 బిలియన్ డాలర్లకు పెరిగిందని అన్నారు. భారత్‌లో ఫార్మా ఉత్పత్తులతోపాటు వివిధ రంగాల్లోనూ ఎగుమతులు పెరిగాయని చెప్పారు. ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ రంగంపై కేంద్ర ప్రభుత్వం పెద్దమొత్తంలో పెట్టుబడులు పెడుతున్న కారణంగానే.. ఈ మార్పులు సాధ్యమవుతున్నాయని తెలిపారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ నేతృత్వంలో దేశంలో వస్తున్న ఆర్థిక సంస్కరణల కారణంగా.. భారతదేశం ఇటీవలే 5వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించిందని తెలిపారు. సమీప భవిష్యత్తులోనే మూడో స్థానానికి ఎగబాకుందనే విశ్వాసం తమకుందని అన్నారు. ప్రధాన మంత్రి నరేంద్రమోదీ దూరదృష్టి ఫలితంగా.. రక్షణ రంగంలో దిగుమతులు చేసుకునే పరిస్థితి నుంచి టాప్ -25 ఎగుమతుల దేశాల జాబితాలో చేరాం. 2014లో ఒక్క మొబైల్‌ఫోన్ కూడా ఎగుమతి చేయలేని పరిస్థితి నుంచి.. ఇప్పుడు రూ.1.28 లక్షల కోట్ల విలువైన మొబైల్‌ఫోన్లను ఎగుమతి చేసే స్థాయికి చేరుకున్నాం. రానున్న రెండేళ్లలో భారత్ 5 ట్రిలియన్ డాలర్ల ఎకానమీకి చేరుకోవాలన్న లక్ష్యాన్ని నిర్దేశిరచుకున్నాం. 2030 నాటికి ఏకంగా 7 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా ఎదుగుతాం. 2047కల్లా భారత్ 18 వేల డాలర్ల తలసరి ఆదాయంతో 30 ట్రిలియన్ ఎకానమీగా ఎదగాలనే లక్ష్యంతో ముందుకెళ్తున్నాం. ప్రధానమంత్రి నరేంద్రమోదీ విజన్, వేగంగా సమర్థవంతంగా పథకాల అమలు, యువశక్తి సామర్థ్యం, వివిధ రంగాల్లో నిపుణులు, పారిశ్రామికవేత్తలందరి కృషికారణంగానే ప్రగతి సాధిస్తున్నాం. 2014కు ముందు 'ఫియర్ ఆఫ్ డూయింగ్ బిజినెస్' నుంచి 2014 తర్వాత 'ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్' దిశగా దేశం పరివర్తనం చెందింది. ఇదంతా కేంద్ర ప్రభుత్వం అనేక రంగాల్లో తీసుకొచ్చిన విప్లవాత్మక సంస్కరణల కారణంగానే సాధ్యమైంది. జీఎస్టీ అమల్లో అన్ని రంగాల పరిశ్రమలు లబ్ధి పొందాయి, ÷నాన్షియల్ ఇంక్లూజన్ కారణంగా.. మారుమూల ప్రాంతాల్లో ఉన్నవారికి కూడా నాణ్యమైన బ్యాంకింగ్ సేవలు అందుబాటులోకి వచ్చాయి. కేంద్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యల కారణంగా భారత్‌లో 25 కోట్ల మంది ప్రజలు పేదరికం నుంచి బయటపడ్డారని పలు అంతర్జాతీయ సంస్థలు తమ నివేదికల్లో పేర్కొన్నాయి. ఇటీవల కేంద్రం ప్రకటించిన బ్జడెట్‌లో వ్యక్తిగత ఆదాయపన్ను పరిమితిని రూ.12 లక్షల వరకు పెంచడం.. భారత ఆర్థిక వ్యవస్థ మరింత బలాన్నిస్తుంది. హైదరాబాద్ నగరం 'బల్క్ డ్రగ్ క్యాపిటల్', 'వ్యాక్సిన్ క్యాపిటల్'గా పురోగతి సాధించింది. అలాగే ఐటీ ఎగుమతుల్లో లీడర్‌గా నిలిచింది. 2024లో భాగ్యనగరంలోని సాఫ్ట్‌వేర్ కంపెనీల ద్వారా రూ.1.2 లక్షల కోట్ల ఐటీ సేవలు ఎగుమతులు జరిగాయి. ప్రధాని నరేంద్రమోదీ నేతృత్వంలో అంతర్జాతీయంగా పరిశోధనలు, ఏఐ- హెల్త్ కేర్, తయారీ రంగంలో ఎంతో వృద్ధి చెందుతూ 'వసుధైవ కుటుంబకం' భావనకు ప్రతిబింబంగా భారత్ నిలుస్తోందని కిషన్‌రెడ్డి పేర్కొన్నారు.

## నిధులివ్వండి..

మొదటిపేజీ తరువాయి..

పూర్తిగా సద్వినియోగం చేసుకోగలమన్నారు. దక్షిణ భాగం భూ సేకరణకు అయ్యే వ్యయంలో 50 శాతం భరించేందుకు తాము సిద్ధంగా ఉన్నామని ముఖ్యమంత్రి ప్రధానమంత్రికి తెలియజేశారు. ఆర్‌ఆర్‌ఆర్‌కు సమాంతరంగా రీజినల్ రింగ్ రైలు ప్రాజెక్టు ప్రతిపాదన ఉందని పీఎం మోదీకి సీఎం రేవంత్ రెడ్డి వివరించారు. ఈ రీజినల్ రింగ్ రైలు పూర్తయితే తెలంగాణతో పాటు ఇతర రాష్ట్రాల్లోని రైలు మార్గాలతో అనుసంధానత సులభమవుతుందని ప్రధానమంత్రి మోదీకి సీఎం రేవంత్ రెడ్డి తెలియజేశారు.. రీజినల్ రింగ్ రైలుకు అనుమతి ఇవ్వాలని పీఎంను సీఎం కోరారు. సముద్ర మార్గం లేని తెలంగాణకు వస్తువుల ఎగుమతులు, దిగుమతులు సులువుగా చేసేందుకు రీజినల్ రింగు రోడ్డు సమీపంలో డ్రైపోర్ట్ అవసరమని, ఆ డ్రైపోర్ట్ నుంచి ఏపీలోని సముద్ర పోర్ట్ లను కలిపేందుకు గ్రీన్ ఫీల్డ్ రోడ్డు తో పాటు రోడ్డును ఆనుకొని రైలు మార్గం మంజూరు చేయాలని ప్రధానమంత్రి మోదీని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోరారు. తెలంగాణ సంస్కృతి, ఆధ్యాత్మికత మూసీ నదితో ముడిపడి ఉందని... రాజధాని హైదరాబాద్ నగరం మధ్యగా మూసీ ప్రవహిస్తోందని.. అంత ప్రాధాన్యం ఉన్న మూసీ పునరుజ్జీవనానికి సహకరించాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఈసా, మూసా నదుల సంగమంలో ఉన్న బాపూ ఘాట్ అభివృద్ధి, మూసీ ప్రక్షాళనకు 27 ఎస్టీపీల నిర్మాణం, మూసీ రిటైనింగ్ వాల్స్, కరకట్టల నిర్మాణం, మూసీ గోదావరి నదుల అనసంధానంతో కలిపి మొత్తంగా ప్రాజెక్టుకు రూ.20 వేల కోట్లు ఆర్థిక సహాయం అందజేయాలని ప్రధానమంత్రిని ముఖ్యమంత్రి కోరారు. గాంధీ సరోవర్ ప్రాజెక్ట్ కు 222.7 ఎకరాల రక్షణ భూముల బదిలీకి సహకరించాలని పీఎంకు ముఖ్యమంత్రి విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర విభజన తర్వాత తెలంగాణకు 61 ఐపీఎస్ కేడర్ పోస్టులు వచ్చాయని, 2015లో రివ్యూ తర్వాత మరో 15 పోస్టులు అదనంగా వచ్చాయని ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. సైబర్ నేరాలు, డ్రగ్స్ కేసులు పెరగడం, రాష్ట్రంలో పెరిగిన పట్టణాలు, ఇతర అవసరాల దృష్ట్యా తెలంగాణకు అదనంగా 29 ఐపీఎస్ పోస్టులు మంజూరు చేయాలని పీఎం మోదీని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోరారు.సెమీ కండక్టర్ల పరిశ్రమ ఏర్పాటుకు అనువైన పరిస్థితులు తెలంగాణలో ఉన్నందున ఇండియా సెమీ కండక్టర్ మిషన్ ప్రాజెక్టును రాష్ట్రంలో ఏర్పాటు చేసేందుకు అనమతించాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోరారు. ముఖ్యమంత్రి వెంట రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఉన్నారు.


**CHANGE OF NAME**

I, **SYED RIZWANA BEGUM W/O SYED AFSAR MOHIUDDIN (old name)** born on 10-02-1982 at Bhainsa earlier was Holding Passport No. C7315801 DT: 15-01-2025 hereby changing my Name and henceforth in future I would be known as **RIZWANA BEGUM W/O SYED AFSAR MOHIUDDIN (new name)** H.No. 7-2-83/54-1, Indranagar, Nirmal-504106, Telangana State.

**DECLARANT.**
**RIZWANA BEGUM**
**W/O SYED AFSAR MOHIUDDIN**

**Place: Nirmal**
**Date: 26-02-2025**

# జిల్లాలో ఎమ్మెల్సీ ఎన్నికలకు ఏర్పాట్లు పూర్తి

- జిల్లా కలెక్టర్ రాజర్షి షా
- డిస్ట్రిబ్యూషన్ సెంటర్‌ను పరి శీలించిన జిల్లా కలెక్టర్ రాజర్షి షా










**ఆదిలాబాద్ బ్యూరో ఫిబ్రవరి 26,( ప్రజా జ్యోతి) :** నేడు జరుగ నున్న జిల్లాలో ఎమ్మెల్సీ ఎన్నికల ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా కలెక్టర్ రాజర్షి షా తెలిపారు. భారత ఎన్నికల సంఘం మెదక్, నిజా మాబాద్, అదిలాబాద్ కరీంన గర్ పట్టభద్రుల, ఉపాధ్యాయ నియోజకవర్గ శాసన మండలి ఎన్నికల సందర్భంగా బుధవా రం టిటిడిసిలో ఏర్పాటు చేసి న డిస్ట్రిబ్యూషన్ సెంటర్ ను , ఎన్నికల బ్యాలెట్ బాక్స్ ల కొర కు క్లోజ్డ్ బాడి వెహికల్స్ లో అ మర్చిన జిపిఎస్ డివైస్ ను జి ల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా పట్టభద్రులు, ఉ పాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణకు సంబంధించి జి ల్లా కేంద్రంలోని టిటిడిసి (టెక్ని కల్ ట్రైనింగ్ డెవలప్మెంట్ సెం టర్) లో పోలింగ్ సామాగ్రి డి స్ట్రిబ్యూషన్ కేంద్రంలో ఏర్పా టు చేసిన ప్రతీ కౌంటర్లను పరిశీ లించిన అనంతరం జిల్లా కలెక్ట ర్ రాజర్షి షా మాట్లాడుతూ ఈ నెల 27 న ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ నిర్వహించనున్న నేప ధ్యంలో పోలింగ్ విధులు నిర్వ హించడానికి కేటాయించిన సిబ్బందికి ఎన్నికల సామాగ్రి పంపిణీ చేయడం జరుగుతు న్నదని పేర్కొన్నారు. పోలింగ్ స్టేషన్ ల వారీగా ఎన్నికల సా మగ్రి పంపిణీకి కౌంటర్లు ఏర్పా టు చేసి పోలింగ్ సిబ్బందికి ఏలాంటి ఇబ్బందులు కలగ కుండా సామగ్రిని పంపిణీ చే యడం జరుగుతున్నదని ఆ న్నారు. డిస్ట్రిబ్యూషన్ సెంటర్ లో తాగునీటి వసతి, భోజన వసతి కల్పించడం జరిగింద నీ, ఎన్నికల సిబ్బంది సామగ్రి తో వారికి కేటాయించిన పోలిం గ్ స్టేషన్‌కు వెళ్లేందుకు వాహనా లు ఏర్పాటు చేయడం జరిగిం దన్నారు. బ్యాలెట్ బాక్స్ లు తరలించేందుకు 6 క్లోస్డ్ బాడి వెహికల్స్ లో జీపీఎస్ డివైస్ అమర్చడం జరిగిందనీ, దీని వ లన వెహికల్స్ గమ్యమార్గంలో ఎక్కడ ఉన్నాయో తెలుస్తుంద ని ఆన్నారు. ఈనెల 27 న ఉద యం 8 గంటల నుండి సాయం త్రం 4 గంటల వరకు జరిగే ఎ మ్మెల్సి ఎన్నికలు, ప్రభుత్వ, ఎ న్నికల సంఘం ఆదేశాలు, సూ చనల మేరకు పక్కాగా అమ లు చేస్తూ ఎన్నికల నిర్వాహణ కు సిద్ధం అయినట్లు ఆయన తెలిపారు, జిల్లాలో మొత్తం (39) పోలింగ్ కేంద్రాలు ఏర్పా టు చేయడం జరిగిందని, 11 418 మంది పురుషులు, 511 0 మంది మహిళా ఓటర్లు, మొ త్తం 16,528 మంది ఓటర్లు జి ల్లాలో ఉన్నారని తెలిపారు. ఎ న్నికల సంఘం సూచనల మే రకు ఎన్నికల కేంద్రాలలో సీ సీ కెమెరాలు, త్రాగునీరు, విద్యు త్, టాయిలెట్స్, పారిశుద్ధ్యం తదితర సౌకర్యాలను ఏర్పా టు చేయడం జరిగిందని, రవా ణా, భద్రత, వైద్య, తదితర సౌ కర్యాలు కల్పించడం జరిగింద నీ ఆన్నారు. పోలింగ్ సామాగ్రి డిస్టిబ్యూషన్ అనంతరం వారి వారి పోలింగ్ కేంద్రాలకు వెళ్ళ డం జరుగుతుం దనీ ఆన్నారు. 264 మంది పోలింగ్ సిబ్బంది, 39 మంది పోలింగ్ ఆఫీసర్‌లు, 7 రిజర్వ్ అధికారులు, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలకు మొత్తం 46 నియ మించినట్లు తెలిపారు. పట్టబద్రుల ఎన్నికల నిర్వహణకు 129 మంది పోలింగ్ ఆఫీసర్ లు, రిజర్వ్ అధికారులు 24 మంది, మొ త్తం153 మంది కాగా మైక్రో అ బ్సర్వర్స్ 22 మంది, రిజర్వ్ అధికారులు 6 మొత్తం 28 మందిని నియమించినట్లు తెలిపారు. జోనల్ ఆఫీసర్‌లు 9 మంది, ప్రిసైడింగ్ అధికారులు 46 మం ది, అసిస్టెంట్ ప్రిసైడింగ్. 153 మంది నియమించినట్లు తెలి పారు. ఇందులో అదనపు కలె క్టర్ శ్యామలాదేవి, ఆర్‌డిఓ వినోద్ కుమార్, ట్రైనీ కలెక్టర్ అ భిగ్యాన్, తహసీల్దార్లు, ఎన్నికల సిబ్బంది, తదితరులు పాల్గొ న్నారు.

## ఎమ్మెల్సీ ఎన్నికలకు పటిష్ఠ బందోబస్తు ఏర్పాటు

- జిల్లా ఎస్పీ గౌష్ ఆలం ఐపిఎస్
- 400 మంది పోలీసు సిబ్బందితో జిల్లా వ్యాప్తంగా బందోబస్తు
- డిస్ట్రిబ్యూషన్ సెంటర్ వద్ద ఏ ర్పాట్లను పరిశీలించిన జిల్లా ఎ స్పీ
- ప్రశాంత వాతావరణంలో ఎన్నికల నిర్వహణకు అధికారులకు విధులను కేటాయింపు
- పోలింగ్ కేంద్రాల వద్ద 163 బిఎన్‌ఎస్‌ఎస్ అమలు





**ఆదిలాబాద్ బ్యూరో ఫిబ్రవరి 26, (ప్రజా జ్యోతి) :** నేడు జరుగ నున్న ఉపాధ్యా య, పట్టభద్రుల ఎన్నికల సం దర్భంగా జిల్లా వ్యాప్తంగా 400 మంది పోలీసు సిబ్బందితో ప టిష్ట బందోబస్తు ఏర్పాటు చే యడం జరిగిందని ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ గౌష్ ఆలం ఐపిఎస్ తెలిపారు. బుధవారం మధ్యా హ్నం స్థానిక టీటీడీసీ లో ఏ ర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ సెంటర్ వద్ద ఏర్పాట్లను జిల్లా ఎస్పీ గౌష్ ఆలం ఐపిఎస్ స్వ యంగా పరిశీలించి అధికారు లకు, సిబ్బందికి పలు సూచన లు చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ పో లీసు అధికారులు, సిబ్బందికి జిల్లా వ్యాప్తంగా ఉన్న 20 పో లింగ్ లొకేషన్లు 39 పోలింగ్ స్టేషన్ లో ప్రత్యేకంగా 8 రూట్ల లో ఏర్పాటుచేసిన మొబైల్ రూట్ పార్టీలు, స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్, ఫ్లయింగ్ స్క్వాట్స్, క్యూఆర్టి స్ట్రైకింగ్ ఫోర్స్, ఇద్ద రు డీఎస్పీ ఆధ్వర్యంలో స్పెష ల్ స్ట్రైకింగ్ ఫోర్స్ లను, ప్రత్యే కంగా జిల్లావ్యాప్తంగా నిఘా బృందాలను ఏర్పాటు చేసి ఎ లాంటి అవాంఛనీయ సంఘ టనలు జరగకుండా ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు పూ ర్తి అయ్యే విధంగా బందోబస్తు ప్రక్రియను పూర్తి చేసినట్లు సి బ్బందికి విధులను కేటాయించి నట్లు తెలియజేశారు. ముఖ్యం గా నేడు జరగబోయే పోలింగ్ లో ఉపాధ్యాయ విద్యావంతు ల ఎన్నికలలో దాదాపు 16,14 7 మంది ఓటర్లు ఓటు హక్కు ను వినియోగించుకోనునట్లు తెలిపారు. ఎన్నిక సందర్భంగా పోలింగ్ కేంద్రాల వద్ద 163 బి ఎన్ ఎస్ ఎస్ యాక్ట్ (సెక్షన్ 14 4) అమలులో ఉంటుందని 100 మీటర్ల, 200 మీటర్ల పరి ధిలో ఆంక్షలు ఉంటాయని ఎ వరైనా చట్ట విరుద్ధంగా ప్రవర్తిం చిన గొడవలు సృష్టించడానికి చూసిన వారిపై చట్టప్రకారం క ఠిన చర్యలు తీసుకోవడం జ రుగుతుంది జిల్లా ఎస్పీ తెలిపా రు. పోలింగ్ కేంద్రాల వద్ద గుం పులు గుంపులుగా తిరగడం, పార్టీ జెండాలను పార్టీ గుర్తుల ను ధరించి లోపలికి వెళ్లడం ప్ర దర్శించడం లాంటివి చేయకూ డదని తెలిపారు. మొబైల్ ఫో న్లు ఎలక్ట్రానిక్ వస్తువులకు పో లింగ్ కేంద్రంలోనికి అనుమతి లేదని తెలిపారు. ఈ కార్యక్ర మంలో అదనపు ఎస్పి ఆపరే షన్ బి సురేందర్రావు, డీఎస్పీ లు పోతారం శ్రీనివాస్, ఎల్ జీ వన్ రెడ్డి, సీఐలు సిబ్బంది తది తరులు పాల్గొన్నారు.

## నేతకానీ మహార్ సేవా సంగం జిల్లా కమిటీని ఘనంగా సన్మానించిన మాజీ మంత్రి బెల్లంపల్లి శాసనసభ్యులు గడ్డం వినోద్

**బెల్లంపల్లి, ఫిబ్రవరి 26(ప్రజాజ్యోతి) :** మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి నియోజకవర్గం మాజీ కార్మిక శాఖ మంత్రివర్యులు బెల్లంపల్లి నియోజకవర్గం శాసనసభ్యులు గడ్డం వినోద్ బుధవారం రోజున నేతకానీ మహార్ సేవా సంగం మంచిర్యాల జిల్లా నూతనంగా ఎన్నికైన జిల్లా కమిటీ జిల్లా అధ్యక్షులు గోమాస శ్రీకాంత్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ జాడి రాజ్ కుమార్ కు పుష్పగుచ్ఛం ఇచ్చి శాలువాతో సన్మానం చేసి స్వీట్ తినిపించారు,ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ కార్యవర్గ సభ్యులు గట్టు శివలింగు, గట్టు బానేష్,ఆగిడి భీంరాజ్, దుర్గం మహేందర్ మరియు మండల నాయకులు ఆగిడి అశోక్, దుగుట విలాస్, గోమాస ప్రశాంత్, గోమాస మహేష్, గొల్లపల్లి మహేష్, దుర్గం రవి, దాగం రవి కుమార్, కోట బాను, ముడిమాడుగుల లింగయ్య, జనగామ రవీందర్ , కుడుక రాజ్ కుమార్, కొండగొర్ల శేఖర్, దుర్గం రాజేష్ తదితరులు పాల్గొన్నారు..

# ఎమ్మెల్సీ ఎన్నికల సామాగ్రి పంపిణీ కేంద్రాన్ని సందర్శించిన జిల్లా కలెక్టర్








**నిర్మల్ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి26, ప్రజాజ్యోతి :** ఆదిలాబాద్, నిజామాబాద్, కరీంనగర్, మెదక్ శాసన మండలి ఉపాధ్యాయ, పట్టభద్రుల నియోజకవర్గాల ఎన్నికల ఎన్నికల నిర్వహణ కోసం సిబ్బందికి ఎన్నికల సామాగ్రి పంపిణీ నిమిత్తం జిల్లా కేంద్రంలోని ఎన్టిఆర్ స్టేడియంలో ఏర్పాటు చేసిన ఎన్నికల సామాగ్రి పంపిణీ కేంద్రాన్ని నిర్మల్ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ అభిలాష అభినవ్ సందర్శించారు. ఎన్నికల పంపిణీ కేంద్రంలో ఏర్పాటు చేసిన వసతులను పరిశీలించి కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ రూట్ల వారిగా ఏర్పాటు చేసిన పంపిణీ కేంద్రాలను పరిశీలించి ఆయా పోలింగ్ కేంద్రాలకు కేటాయించిన సిబ్బందికి పలు కీలక సూచనలు జారీ చేశారు. ఎన్నికల అధికారులు అంతా అందుకున్న పోలింగ్ సామాగ్రిని ఒకటికి రెండుసార్లు జాగ్రత్తగా సరి చూసుకోవాలన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, నిర్ణిత సమయానికి పోలింగ్ కేంద్రానికి చేరుకొని పోలింగ్ కేంద్రాల్లో ఏర్పాటు చేసిన వసతులు అన్నింటిని సరి చూడాలన్నారు. పోలింగ్ కేంద్రంలో ఏజెంట్లకు, సిబ్బందికి సెల్ ఫోన్లు అనుమతి లేదన్నారు. అన్ని పోలింగ్ కేంద్రాలలో పోటీ చేస్తున్న అభ్యర్థుల వివరాలు, ఓటర్లకు సూచనలు తెలిపేలా పోస్టర్లను అతికించాలన్నారు. ఎన్నికల విధుల నిర్వహణలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తిన వెంటనే పై అధికారులకు సమాచారం అందివ్వాలి అన్నారు. కాగా, జిల్లాలో 46 పోలింగ్ కేంద్రాలలో గురువారం ఉదయం 8గంటల నుండి సాయంత్రం 4గంటల వరకు ఓటింగ్ కొనసాగుతుందని కలెక్టర్ తెలిపారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు కలిగి ఉన్న ప్రతి ఓటరు ప్రలోభాలకు గురి కాకుండా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కలెక్టర్ సూచించారు. కలెక్టర్ వెంట అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, అదనపు ఎస్పీలు రాజేష్ మీనా, ఉపేంద్ర రెడ్డి, ఆర్డీఓలు రత్నాకళ్యాణి, కోమల్ రెడ్డి, ఇతర అధికారులు, సిబ్బంది ఉన్నారు.

# శివోహం..శివోహం...ప్రతి ఆలయం శివమయం

**శివనామ స్మరణతో మార్మోగిన శివాలయాలు**









**నిర్మల్ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 26 ప్రజాజ్యోతి :** నిర్మల్ జిల్లా కేంద్రంలోని శివాలయాలు శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని భక్తుల శివనామ స్మరణలతో మార్మోగింది. శివరాత్రి పండుగ రోజున పట్టణంలోని ప్రతి శివాలయాలలో భక్తులు విశేష సంఖ్యలో అభిషేకాలు నిర్వహించారు. ప్రతి ఆలయం భక్తులతో కిటకిలాడింది. శివరాత్రి పర్వదినాన ఉపవాస దీక్షతో ఆలయంలో పరమేశ్వరుని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. కొన్ని శివాలయాలలో శివ కళ్యాణాలు జరిపారు. రాత్రి భజనలతో జాగరణలు చేసి వారి వారి భక్తిని చాటుకుంటున్నారు.

ఈ సందర్భంగా స్థానిక ప్రియదర్శిని నగర్ కాలనీలో శివాలయాలలో ప్రధానార్చకులు బ్రహ్మశ్రీ పట్వారి గోపాలకృష్ణ రావు జ్యోషి ఉదాయాత్పూర్వమే శివలింగానికి మహా రుద్రాభిషేకం నిర్వహించగా భక్తుల గోత్రనామాలతో వచ్చిన ప్రతి భక్తులకు అభిషేకం జరిపినామని అన్నారు. అలాగే కార్యసిద్ధి హనుమాన్ దేవాలయంలో అర్చకులు బ్రహ్మశ్రీ నాలం పవన్ కుమార్ జ్యోషి మాట్లాడుతూ శివరాత్రి పర్వదినాన ఆలయంలో ఏకాదశ రుద్రాభిషేకాలు చేసినట్లు తెలిపారు.

అలాగే పట్టణంలో అతి ప్రాచీన దేవాలయమైన రథాల గుడి హరిహర ఆలయంలో రాత్రి శివకళ్యాణం నిర్వహించి మరుసటిరోజు అన్న సంతర్పణ జరుపుతామని ఆలయ ప్రదానార్చకులు బ్రహ్మశ్రీ గుడి రాజేశ్వర శర్మ సిద్ధాంతి తెలిపారు. అంతేకాకుండా పట్టణంలోని పురాతన చారిత్రాత్మక ఆలయాలైన గండి రామన్న ఆలయం, నాయిడి వాడ రాజరాజేశ్వర ఆలయం, వేంకటాద్రి పేట్ ఓంకారేశ్వర దేవాలయం, కాల్వగడ్డ కాశి విశ్వనాథేశ్వర ఆలయం, బుధవార్ పేట్ శివకోటేశ్వర మందిరం, చింతకుంట వాడ కాలభైరవ దేవాలయం, నగరేశ్వర వాడ నగరేశ్వర స్వామి ఆలయం, నటరాజ్ నగర్, ఉమా మహేశ్వర స్వామి ఆలయం, దివ్యనగర్ మల్లన్న దేవాలయంతో పాటు అన్ని దేవాలయాలు భక్తుల శివనామ స్మరణతో కైలస శోభను సంతరించుకుంది. కలియుగంలో భక్తుల కొంగుబంగామైన శివున్ని శివరాత్రి పర్వదినాన దర్శించుకుని పునీతులైనారు.

# పట్నాపూర్ గ్రామంలో ఘనంగా మహా శివరాత్రి మహోత్సవ వేడుకలు







**జైనూర్ ఫిబ్రవరి 26 (ప్రజా జ్యోతి) :** శ్రీ పూలజీ బాబా సంస్థాన్ యందు భక్తులతో కిట కిటలాడుతున్నా సమాధి మందిరం కొమురం భీం అసిఫాబాద్ జిల్లా జైనూర్ మండలం పట్నాపూర్ గ్రామంలో శ్రీ సిద్దేశ్వర్ సంస్థాన్ శ్రీ పరమహంస సద్గురు పూలజీ బాబా ధ్యాన కేంద్రం యందు మహా శివరాత్రి వేడుకలు సందర్భంగా పూలజీ



బాబా సమాధి పూజ చేసి బాబా సతీమణి ఇంగిలే దుర్పాత బాయి తనయుడు కేశవ్ రావు వమాన్ ఇంగిలే చేతుల మీదుగా పూజ చేసి జెండా ఆవిష్కరణ చేశారు అనంతరం జ్యోతి ప్రజ్వలన ధ్వజారోహన ధ్యాన ధారణతో కార్యక్రమం ప్రారంభించారు ధ్యాన మందిరంలో బాబా సమాధి దర్శనం కొరకు భక్తులు భారీగా తరలివచ్చారు మహారాష్ట్ర తెలంగాణ ఇతర రాష్ట్రాల నుంచి వచ్చే భక్తులకు ఉచిత అన్నదానం కార్యక్రమం సంస్థాన్ కమిటీ తరుపున నిర్వహించడం జరుగుతుంది అని తెల్పారు భక్తులకు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జర్గాకుండా జైనూర్ సీఐ రమేష్ ఏస్ ఐ సాగర్ ఆధ్వర్యంలో పోలీస్ బారి బందోబస్తు ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమంలో సంస్థాన్ ఉప అద్యుక్షుడు వమాన్ ఇంగిలే నిర్మల్ మాజీ మున్సిపల్ చైర్మన్ గంద్రత్ ఈశ్వర్ కమల విద్యుత్ అధికారి సేసేరావు రాయ్ సెంటర్ జిల్లా మెడి మేస్రం దుర్గు పటేల్ లింగపూర్ ఏస్ ఐ గంగన్న డిటీడీఓ గంగారాం కార్యదర్శి దాదా రావు దూర్కే సుభాష్ గంగాధర్ రంగారావు దంబి పటేల్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్‌ను అతిక్రమించి భారీ మొత్తంలో విక్రయిస్తున్న మద్యం పట్టివేత

- స్వాధీనం చేసుకున్న మద్యం విలువ సుమారు 21 లక్షల 50 వేల రూపాయలు ఉంటుందని ప్రెస్ మీట్ నందు వెల్లడించిన కాగజ్నగర్ డిఎస్పి రామానుజం
- భారీ మొత్తంలో మద్యం పట్టుబడుటలో పాల్గొన్న పోలీస్ అధికారులు మరియు సిబ్బందిని అభినందించిన జిల్లా ఎస్పీ శ్రీ డివి శ్రీనివాసరావు ఐపిఎస్ గారు
- ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ప్రవర్తిస్తే కఠిన చర్యలు ఉంటాయని ఎస్పి వెల్లడి

**కౌటాల, ఫిబ్రవరి 26(ప్రజా జ్యోతి :** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా చింతలమనేపల్లి మండలం గూడెం గ్రామం నందు భారీ మొత్తంలో పోలీసులు మద్యం స్వాధీన పరుచుకున్నారు. కాగజ్ నగర్ డిఎస్పి రామానుజం,ఈ రోజు చింతలమానే పెల్లి పోలీస్ స్టేషన్ నందు నిర్వహించిన ప్రెస్ మీట్ నందు తెలిపిన వివరాల ప్రకారం..... జిల్లా ఎస్పీ శ్రీ డివి శ్రీనివాసరావు ఐపిఎస్ గారికి తేదీ 25/2/2025 రోజున వచ్చిన నమ్మదగిన సమాచారం మేరకు, కాగజ్నగర్ డి.ఎస్.పి బి.రామానుజం గారి పర్యవేక్షణలో కౌటాల సిఐ ముత్యం రమేష్, చింతలమానేపల్లి ఎస్ఐ నరేష్ , బెజ్జూర్ ఎస్ఐ కే ప్రవీణ్ మరియు కౌటల ఎస్ఐ ఎన్ మధుకర్ లు గూడెం గ్రామంలో రైడ్ చేయగా గూడెం గ్రామంలో గల శ్రీనిధి వైన్ షాప్ ఓనర్ అయిన కోడిపక సత్యనారాయణ ట సంతోష్ అనే వ్యక్తి, ప్రస్తుతం తెలంగాణలో ఎమ్మెల్సీ ఎలక్షన్ ఉన్నందున కోడ్ నిబంధనల ప్రకారం వైన్ షాప్ బంధు ఉండడంవల్ల, తను వైన్ షాప్ తెచ్చిన మద్యమును అక్రమంగా వైన్ షాప్ పక్క రూములో నిల్వ ఉంచి తన షాపులో పనిచేస్తున్న వ్యక్తి అయిన గూడెం గ్రామం కు చెందిన కంపరి అంజన్న తో నిబంధనలకు అతిక్రమించి మద్యాన్ని అమ్ముతుండగా పట్టుకోవడం జరిగింది, పంచుల సమక్షంలో మద్యాన్ని సీజ్ చేసి



అతని దగ్గర మొత్తం ఇరవైలక్షల ఇరువై నాలుగు వేల నూట అరువై (2024160 /-) రూపాయలు విలువ గల మద్యం స్వాదినం చేసుకోవడం జరిగినది. మరియు అదే గ్రామానికి చెందిన మరో ముగ్గురు వ్యక్తులు, 01) రామగిరి. శెనకర్ వద్ద 98,400 /- రూపాయల విలువ గల మద్యం స్వాదినం చేసుకోవడం జరిగినది. 02) కుశతురివారి ఆకాశ వద్ద 19,200 /-రూపాయల విలువ గల మద్యం స్వాదినం చేసుకోవడం జరిగినది. 03) సంతోష్ జైస్వాల్ వద్ద 9,130 /- రూపాయల విలువ గల మద్యం స్వాదినం చేసుకోవడం జరిగినది, మొత్తం గ్రామం లో 21,50,890 /- రూపాయల మద్యం స్వాధీనం చేసుకొనినది. ప్రస్తుతం ఎలక్షన్ కోడ్ అమల్లో ఉండగా అక్రమ లాభార్జన కొరకు మద్యం అమ్మిన వ్యక్తులు మరియు మద్యం షాప్ ఓనర్ పై క్రిమినల్ కేసులు నమోదు చేయనైనది, ఎవ్వరైనా ఎలక్షన్ నిబంధనలను అతిక్రమించి ఇలాంటి చర్యలకు పాల్పడిన వారిపై చట్టపరమైన చర్యలు;తీసుకోబడును. ఇంతటి భారీ మద్యం ను స్వాధీనపర్చుకోవడంలో పాల్గొన్న పోలీస్ సిబ్బంది అయిన ఏఎస్ఐ మను, కానిస్టేబుల్స్ విజయ్,విజయ్, తిరుపతి, హెడ్ కానిస్టేబుల్స్ దినకర్, మహేష్, ఆనంద్ మరియు టీజీఎస్పి సిబ్బందిని, పోలీస్ అధికారులను ఎస్పీ అబినందించినారు.

# జనహిత అన్నపూర్ణ 315వ సారి అన్నదాన కార్యక్రమం

- మచ్చ రవి జ్ఞాపకార్థం అన్నదానం





**బెల్లంపల్లి, ఫిబ్రవరి 26 (ప్రజాజ్యోతి) :** జనహిత సేవా సమితి ఆధ్వర్యంలో జనహిత అన్నపూర్ణ అన్నదాన కార్యక్రమం 315వ సారి బుధవారం రోజున బెల్లంపల్లి పట్టణం కాంట చౌరస్తా పల్లెటూరి బస్టాండ్ వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనహిత సేవా సమితి అధ్యక్షుడు ఆడెపు సతీష్ మాట్లాడుతూ అన్ని దానాల్లోకి అన్నదానం గొప్పదని ఆకలి తో ఉన్నవారి ఆకలి తీర్చడం సంతోషంగా ఉందని దాతల సహకారంతో జనహిత అన్నపూర్ణ అన్నదాన కార్యక్రమం ఉగాది సందర్భంగా ఏప్రిల్ 13వ తేదీ 2021న ప్రారంబించడం జరిగిందని దాతల సహకారంతో ప్రతి బుధవారం అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నామని 315వ సారి దాత జగిత్యాల వాస్తవ్యులు కీ.శే. మచ్చ రవి జ్ఞాపకార్థం వారి మిత్రులు ఎస్ ఎస్ సి 1983-84 బ్యాచ్ పూర్వ విద్యార్థులు జిల్లా పరిషత్ హైస్కూల్, కాగజ్ నగర్ యాచకులకి, నిరుపేదలు, కూలీలు, చిరువ్యాపారులు, బాటసారులకి ఒక పూట ఆకలి తీర్చేందుకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని ఈ కార్యక్రమంలో సుమారు 180 మందికి అన్నదానం చేయడం జరిగిందని ఈ జనహిత అన్నపూర్ణ అన్నదాన కార్యక్రమం విజయవంతం కొరకు మరింత మంది దాతలు ముందుకు రావాలని అలాగే సహాయ సహకారాలు అందిస్తున్న దాతలందరికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జనహిత సేవా సమితి కోశాధికారి కొడిపెల్లి గిరిప్రసాద్, కార్యవర్గ సభ్యులు డోలి సుకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## సామూహిక వివాహలకు వెడ్మ ఫౌండేషన్ తరుపున 50వేల రూపాయల సరకులు అందజేత



**జైనూర్ ఫిబ్రవరి 26 (ప్రజా జ్యోతి) :** కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్-(యూ) మండలంలోని మహాగాం గ్రామంలో బుధవారం రోజున మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా సూరోజీ బాబా పుణ్యథి తిని పురస్కరించుకొని నేడు జరగ బోయే 16 సామూహిక వివాహాలకు వెడ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అన్న దానం నిర్వహించేందుకు వెడ్మ ఫౌండేషన్ వ్యవస్థాపకులు, ఖానాపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ తనవంతుగా 50 వేల రూపాయల విలువగల నిత్యావసర సరుకులను గ్రామస్తులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జైనూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కుడ్మేత విశ్వనాథ్ రావు, మాజీ వైస్ ఎంపీపీ ఆత్రం ప్రకాష్, కనక గంగారాం వెడ్మ ఫౌండేషన్ సభ్యులు కోరెంగ అక్షయ్,మెస్రం నగేష్, గ్రామ పెద్దలు మెస్రం అంబాజీ, మాజీ సర్పంచ్లు రాజేశ్వర్, భూపతి, గ్రామస్తులు లింగు, మాధవ్ రావు, దత్తు విషంరావు, తదితరులు పాల్గొన్నారు.

## సంత్ సేవాలాల్ పవిత్ర దీక్షలు ప్రారంభం





**నార్నూర్ ఫిబ్రవరి 26(ప్రజా జ్యోతి :** దీక్షభూమి కొత్తపల్లిలో సేవాలాల్ దీక్ష స్వికరణ కార్యక్రమము సేవాలాల్ దీక్షలు దీక్షా గురు, కర్మయోగి ప్రేమ్ సింగ్ మహారాజ్ ఆధ్వర్యంలో బుధవారం రోజున కొత్తపల్లి దీక్ష భూములో శివరాత్రి సందర్భంగా దీక్షలు (మాల) కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో బంజారా సమాజానికి చెందిన వారు ప్రేమ్ సింగ్ మహారాజ్ ఆధ్వర్యంలో సేవాలాల్ దీక్ష తీసుకోవడం జరిగింది. పవిత్ర దీక్షలు 41 రోజులు మాహ శివరాత్రి నుండి రామనవమి కొనసాగుతాయని ప్రేమ్ సింగ్ మహారాజ్ చెడు వాసులకు దూరంగా ఉండాలి ఆధ్యాత్మిక నడవాలి చదువుకుంటే సమాజం అభివృద్ధి చెందుతుంది తెలిపారు. అనంతరం మహాశివరాత్రి సందర్భంగా భోగి బండ సమర్పించారు. కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ జాదవ్ శ్రీరామ్ నాయక్, దివ్యశ్రీ ఫౌండేషన్ అధ్యక్షులు ధారావత్ ప్రవీణ్ నాయక్, మాజీ సర్పంచ్ దిగంబర్ పరమేశ్వర్ చందర్ కైలాస్ విలాస్ దేవదాస్ గ్రామస్తులు పలు రాష్ట్రానికి చెందిన బంజారా సోదరులు దీక్షలను స్వీకరించడం జరిగింది.

## బంగారం కోసం వృద్ధురాలు హత్య

**ఇంట్లోని బావిలోనే శవం పడవేసిన దుర్మార్గులు**

**వికారాబాద్, ఫిబ్రవరి 26(ప్రజా జ్యోతి :** డబ్బు, బంగారం కోసం దుండగులు ఎంతటి దానికైనా తెగిస్తున్నారు. వృద్ధులు, పెద్దలు, చిన్న పిల్లలు అని తేడా లేకుండా చంపేస్తున్నారు. విలాసవంతమైన జీవితానికి అలవాటు పడి అమాయకుల ప్రాణాలను బలి తీసుకుంటున్నారు. తాజాగా.. బంగారం కోసం ఓ వృద్ధురాలిని హత్య చేసిన ఘటన వికారాబాద్ జిల్లాలో చోటు చేసుకుంది. వికారాబాద్ జిల్లా కోట్పల్లి మండలం కోట్ మర్పల్లి గ్రామంలో మూడు రోజుల క్రితం ఓ వృద్ధురాలిని అదే గ్రామానికి చెందిన కొందరు దుండగులు హత మార్చారు. అర్ధరాత్రి సమయంలో వినోద అనే వృద్ధురాలిని చంపేసి.. ఆమె ఇంట్లోనే ఉన్న బావిలో పడేశారు. అదే గ్రామానికి చెందిన రాజు, నర్సింలు, షఫీయుద్దీన్ ఈ ముగ్గురు కలిసి అర్ధరాత్రి ఇంట్లో చొరబడి బీరువాలో ఉన్న బంగారం.. 21,000 నగదు ఎత్తుకెళ్లే ప్రయత్నం చేశారు. ఈ సమయంలో వృద్ధురాలు నిద్రలో నుంచి లేచి ఆ ముగ్గురిని చూసి అరిచింది. తాము చోరీ చేసిన విషయాలు బయటకు చెప్తుందని భావించి ముగ్గురు కలిసి వృద్ధురాలిని చంపేసి ఇంట్లోనే ఉన్న బావిలో గుర్తు పట్టకుండా పడేశారు. అంతేకాకుండా.. వారి ఆనవాళ్లు తెలియకూడదని ఇంట్లో ఉన్న బీరువాను తగలబెట్టేశారు. అదే గ్రామానికి చెందిన స్థానికులు.. ఈ ముగ్గురు వినోద ఇంటి చుట్టూ అర్ధరాత్రి తిరగడం చూసి పోలీసులకు సమాచారం అందించారు. దీంతో.. పోలీసులు చాలా చకచక్యంగా ముగ్గురును అరెస్ట్ చేసి విచారించగా వృద్ధురాలి వినోదను తామే డబ్బు, బంగారం కోసం హత్య చేసినట్టు ఒప్పుకున్నారు. మృతురాలి కుమార్తె విమలమ్మ ఫిర్యాదు మేరకు పోలీసులు ముగ్గురిపై కేసు నమోదు చేసి ఈరోజు మీడియా ముందు ప్రవేశపెట్టారు. వారి వద్ద నుంచి పోలీసులు బంగారం లాకెట్, రూ.21,000 స్వాధీనం చేసుకున్నారు.

## నీటిలో మునిగి తండ్రి, కుమారుడి మృతి

**శ్రీశైలం, ఫిబ్రవరి 26 ప్రజా జ్యోతి :** పాతాళగంగలో పుణ్యస్నానానికి దిగిన తండ్రి, కుమారుడు ప్రమాదవశాత్తు నీటిలో మునిగిపోవడంతో మృతి చెందిన విషాదకర సంఘటన బుధవారం చోటుచేసుకుంది. శ్రీశైలం మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శివదీక్ష విరమణకు వచ్చిన ఓ కుటుంబం తెలంగాణ పరిధిలోని లింగాలగట్టు పాతాళగంగ వద్ద స్నానం చేయడానికి నదిలోకి వెళ్లారు. అయితే ప్రమాదవశాత్తు అందులో మునగడంతో తండ్రి, కుమారులు మరణించారు. దీంతో గమనించిన స్థానికులు మృతదేహాలను వెలికితీశారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం దవాఖానకు తరలించారు. ఘటనకు సంబంధించి పూర్తి వివరాలు తెలియాల్సి ఉన్నది.

# ఉమామహేశ్వర క్షేత్రంలో ప్రత్యేక పూజలు

– ఆలయం వద్ద ఎమ్మెల్యే దంపతులకు పూర్ణకుంభంతో స్వాగతం పలికిన చైర్మన్



**నాగర్ కర్నూల్ ఫిబ్రవరి 26 (ప్రజా జ్యోతి ప్రతినిధి)** నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట మండలం రంగాపూర్ గ్రామంలో వెలసిన శ్రీశైల ఉత్తర ద్వారకంగా బాసిల్లుతున్న ఉమామహేశ్వర క్షేత్రం లో బుధవారం మహాశివరాత్రి సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే వంశీకృష్ణ దంపతులు హాజరై ప్రత్యేక పూజలు గావించారు. నల్లమల్ల ప్రాంతంలోని ప్రజలు సుఖ సంతోషాలతో ఉంటూ ఆ పరమేశ్వరుని అనుగ్రహం ఉండాలని ప్రత్యేక పూజలు గావించినట్టు స్థానిక ఎమ్మెల్యే వంశీకృష్ణ వ్యాఖ్యానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అచ్చంపేట నియోజకవర్గ ప్రజలందరికీ శివరాత్రి పండుగ శుభాకాంక్షలు తెలిపారు, అదేవిధంగా రాబోయే రోజుల్లో ఉమామహేశ్వర ఆలయానికి నిధులు వెచ్చించి మరింత అభివృద్ధి పరుస్తామని ఎమ్మెల్యే వివరించారు. అంతకుముందు ఆలయ ప్రాంగణం వద్ద ఉమామహేశ్వర ఆలయ చైర్మన్ బీరం మాధవరెడ్డి, ఆలయ ఈవో శ్రీనివాసరావు, ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యే వంశీకృష్ణ దంపతులకు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. శివరాత్రి వేడుకలు భక్తులు కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## మొబైల్ కొనుగోలు చేస్తే
# వాహనం రూపంలో అదృష్టం తలుపు తట్టింది

– వినియోగదారునికి ద్విచక్ర వాహనాన్ని అందజేసిన సంగీత మొబైల్స్ సంస్థ



**మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి ఫిబ్రవరి 26 (ప్రజా జ్యోతి):** సంక్రాంతి పండుగ సందర్భంగా మొబైల్ కొనుగోలు చేస్తే ఆ వ్యక్తికి అదృష్టం తలుపు తట్టింది. అది ఏంటో అనుకుంటున్నారా అయితే ఈ విషయం మీకు తెలియాల్సిందే నారాయణపేట జిల్లా మఖ్తల్ నియోజకవర్గంలోని మాగనూరు మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన అశోక్ అనే వ్యక్తి మఖ్తల్ పట్టణ కేంద్రంలోని సంగీత మొబైల్స్ లో సంక్రాంతి పండుగ సందర్భంగా 50వేల రూపాయల ఒప్పో మొబైల్ కొనుగోలు చేశాడు. సంగీత మొబైల్స్ లో సేల్స్ స్కీం ద్వారా వినియోగదారునికి ద్విచక్ర వాహనం గెలుపొందడం జరిగింది. ఈ సందర్భంగా ఒప్పో మొబైల్ కొనుగోలు చేసి సేల్స్ స్కీం ద్వారా ద్విచక్ర వాహనాన్ని గెలుపొందిన కొత్తపల్లి గ్రామానికి చెందిన అశోక్ అనే వ్యక్తికి బుధవారం మఖ్తల్ పట్టణ కేంద్రంలోని సంగీత మొబైల్స్ వద్ద సంగీత మొబైల్స్ స్టేట్ హెడ్ రాజేష్ కట్ల, ప్రవీణ్ కుమార్ సేల్స్హెడ్,మదన్ కుమార్ ఏ ఎస్ ఎం మరియు సంగీత మొబైల్స్ మఖ్తల్ మేనేజర్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో లక్ష 60 వేల విలువగల హెూండా కంపెనీ యూనికాన్ ద్విచక్ర వాహనాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ద్విచక్ర వాహనం గెలుపొందిన అశోక్ మాట్లాడుతూ సంక్రాంతి పండగ సందర్భంగా మొబైల్ కొనుగోలు చేయడంతో తనకు మొబైల్ రూపంలో అదృష్టం వరించిందని సేల్స్ స్కీం ద్వారా ద్విచక్ర వాహనం గెలుపొందడం చాలా సంతోషంగా ఉందని సంగీత్ మొబైల్ మరియు ఒప్పో వారికి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం స్టేట్ హెడ్ రాజేష్ గారు మాట్లాడుతూ దేశంలో మిగతా మొబైల్స్ వినియోగ సంస్థల కన్నా సంగీత మొబైల్స్ నందు చాలా ఆఫర్స్ మరియు అతి తక్కువ ధరలో మొబైల్స్ ఎలక్ట్రానిక్ పరికరాలు టీవీ,ఏసీ, స్మార్ట్ వాచెస్, ఇయర్ బడ్స్,ఈటిసి వినియోగ దారులు ఇట్టి ఆఫర్స్ ను వినియోగించుకుని సంగీత మొబైల్స్ లో కొనుగోలు చేసి కచ్చితమైన బహుమతిని పొందగలరని విజ్ఞప్తి చేశారు. ఇట్టి కార్యక్రములో ఒప్పో టీం సభ్యులు పాల్గొన్నారు.

# 5 స్టార్ ఫైనాన్స్ ఏజెంట్ల వేధింపులకు గురైన నర్సింహులు

– వేధింపులు భరించలేక ఆత్మహత్య చేసుకున్న నర్సింహులు

– కష్టమర్ల ప్రాణాలతో చెలగాటమాడుతున్న ఫైవ్ స్టార్ ఫైనాన్స్ వారు

– కర్నూలు గవర్నమెంట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితుడు



**అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) ఫిబ్రవరి26:** జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గ క్యాతూర్ గ్రామానికి చెందిన నరసింహులు అనే వ్యక్తి ఆత్మహత్యాయత్నం, కర్నూల్ గవర్నమెంట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితుడు వివరాలు ఇలా ఉన్నాయి నరసింహ అలంపూర్ లో చిన్నగా బిర్యాని కొట్టు పెట్టుకొని నడిపేవాడు అయితే 5స్టార్ ఫైనాన్స్ లో 4 లక్షలు లోన్ తిసుకున్న తర్వాత ప్రతి నెల చెల్లిస్తున్నాడు అయితే కొంత మట్టుకు లేట్ అవ్వడంతో నరసింహను తీవ్ర వేధింపులకు గురి చేసి ఇబ్బందులు పెట్టిన 5 స్టార్ ఫైనాన్స్ వారు కష్టమర్ల ప్రాణాలతో చాలగటం మేనేజర్లు, ఏజెంట్లు కలసి పలురకాల తీవ్ర వేధింపులకు గురి చేయడం వలన పూర్తి మర్యాదలు పోవడంతో మనస్థాపానికి గురై జిల్లెడుదిన్నె గ్రామ శివారులో పెట్రోలు పోసుకొనిఆత్మహత్యాయత్నం చేసుకోవడం జరిగింది.గద్వాల జిల్లా కేంద్రంలో ఉన్నటువంటి ఫైవ్ స్టార్ ఫైనాన్స్ ఆగడాలు ఎక్కువ అయ్యాయని లోన్ తీసుకున్న వారి ఇంటి దగ్గరికి వచ్చి మర్యాదలు పూర్తిగా తీస్తూ కష్టమర్లను వారి నోటుకి ఏది వస్తే అలా మాట్లాడుతూ వారిని హింసిస్తున్నారు. వారి ఆత్మహత్యలకు కారకులు అవుతున్నారు అందులో లోన్ తీసుకున్న వారికీ వేధింపులకు గురి చేస్తూ ప్రాణాలతో చాగలటం ఆడుతున్నారు ఫైవ్ స్టార్ ఫైనాన్స్ పై చర్యలు తీసుకోవాలని పోలీస్ వారిని ప్రజా సంఘాలు డిమాండ్ చేస్తున్నారు.

# కస్తూర్బా హాస్టల్ చైర్మన్‌కు దక్కని గౌరవం

**నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి ఫిబ్రవరి26:** పాఠశాలలో చైర్మన్ పేరుకే పరిమితం గ్రామ మహిళ సంఘాల లో ఉన్న వారికి పాఠశాలలకు చైర్మన్ నియమించారు.కానీ వారి ని పాఠశాల, గురుకాలలో ఎక్కడ కూడా వారికి గౌరవం లేదు ఏదైనా కార్యక్రమ జరిగిన వారికి సమాచారం లేదు అలాగే వారికి ఆ కార్యక్రమంలలో భాగం పంచుకునే అవకాశం లేదు ఏంటి మాకు సమాచారం లేదు అని అడిగితే చెర్మెన్ కి ఎందుకు చెప్పాలి అని మాకు అలా ఏమీ నిబంధన లేదు అంటున్నారు. స్థానిక మండల విద్య అధికారులకు చెప్పినప్పటికీ పట్టించుకోని సందర్భం ఈ మధ్యనే జిల్లా కలెక్టర్ కస్తూరిబా పాఠశాలలో బస చేశారు కానీ అలాంటి సందర్భంలో కూడా ఒక చెర్మెన్ కి సమాచారం ఆహ్వానం కూడా అందలేదు. అలాంటప్పుడు చైర్మన్లను ఎందుకు నియమించాలని పెదిరిపాడు గ్రామానికి చెందిన కస్తూర్బా పాఠశాల చైర్మన్ మీనా కుమారి మండిపడ్డారు.పేరుకే చైర్మన్ అయితే ఎందుకని చైర్మన్ అన్న తర్వాత అక్కడి బాధ్యతలను పాఠశాలలు జరిగే కార్యక్రమాలలో భాగస్వామి కావాల్సి ఉంటుంది కానీ పెదిరిపాడు కస్తూర్బా గాంధీ పాఠశాలలో నేను చైర్మన్ అయినప్పటినుండి ఇప్పటివరకు కూడా ఎలాంటి కార్యక్రమాలు జరిగిన ఆహ్వానం కానీ అందులో భాగస్వామి అయ్యే అవకాశం కూడా కల్పించడం లేదని తను మీడియాతో తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి గారి నోటి నుండి చైర్మన్ లకు తగిన గౌరవం ఇచ్చామని వారికి సమాజంలో గుర్తింపు ఉండే విధంగా పాఠశాలలో హక్కులను కల్పించామని చెప్పారు కానీ పేదిరిపాడ్ గ్రామంలో అది ఎక్కడ కూడా అమలు జరగడం లేదు.పేరుకే మహిళ చైర్మన్లు కానీ వారికి ఎందులో కూడా భాగస్వామ్యం లేనట్టు పోతుంది అని అన్నారు చైర్మన్లు పేరుకు కాకుండా వారికి తగిన గౌరవం ఇవ్వాలని అన్నారు.



# టన్నెల్ వర్క్ నిష్ణాతులతో సమీక్ష సమావేశం

– సమావేశంలో పాల్గొన్న ఉత్తమ్, కోమటిరెడ్డి – టన్నెల్ వద్ద టెన్షన్ టెన్షన్





**నాగర్ కర్నూల్ ఫిబ్రవరి 26 (ప్రజా జ్యోతి ప్రతినిధి)** ఎస్.ఎల్.బి.సి సొరంగ మార్గం నుండి ,శ్రీశైలం ఎడమ కాలువ నిర్మాణ పనుల్లో జరిగిన ప్రమాద సంఘటనలోచిక్కుకున్న ఎనిమిది మందినిసురక్షితంగా తీసుకురావడానికి చర్యలను ప్రభుత్వం బుధవారం ముమ్మరం చేసింది. ఎంతటి ఉన్నతస్థాయి పరిజ్ఞానైనా ఉపయోగించి సొరంగంలో చిక్కుకున్న వారిని బయటకు తీసుకురావాలన్న రాష్ట్రముఖ్యమంత్రి ఆదేశానుసారం న్యూఢిల్లీలోని బోర్డర్స్ రోడ్స్ ఆర్గనైజేషన్‌టన్నెల్ వర్క్ లో నిష్ణాతులైన వారిని ప్రత్యేకంగా పిలిపించారు. ఉదయం సంఘటన స్థలానికి చేరుకున్న రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట రెడ్డి, జడ్చర్ల శాసన సభ్యులు అనిరుద్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ విపత్తుల నిర్వహణ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అరవింద్ కుమార్,జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ జిల్లా ఎస్పీ వైభవ్ గైక్వాడ్ రఘునాథ్ , టీఎస్ ఎస్పీడీసీఎల్ సిఎండి ముషరఫ్ అలీలు సహాయ చర్యలపై సమీక్ష సమావేశం నిర్వహించారు..ఢిల్లీ నుంచి వచ్చిన ఆర్మీ అధికారులు కల్నల్ బ్లాక్ స్మిత్ మెహ్రా లెఫ్టినెంట్ కల్నల్ హార్పల్, ఎన్డీఆర్ఎఫ్ డి ఐ జి మోహెస్సెన్ షహది, ఎన్డీఆర్ఎఫ్ కమాండెంట్ ప్రసన్న, నేవీ అధికారి వికె ప్రసాద్, బిన్సన్ టన్నెల్ అధికారి గ్లెన్, ర్యాట్ మైనర్స్ బృందం ప్రతినిధి ఫిరోజ్ కురేషి ఈసమీక్ష సమావేశం లో పాల్గొన్నారు. టన్నెల్ లోపల జరుగుతున్న సహాయక చర్యలను మంత్రులు సమీక్షించారు. టి బిఎం వరకు చేరే మార్గాలను సహాయక బృందాలు పర్యవేక్షిస్తున్నట్లు మంత్రులకు అధికారులు వివరించారు. సహాయక చర్యలకు ఆటంకంగా వున్న బురద నీటిని తొలగించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు సమీక్ష సమావేశంలో మంత్రులు తెలిపారు.

## నకిలీ సర్టిఫికెట్ల సూత్రధారి మిర్యాలగూడకు
# చెందిన మాజీ ప్రిన్సిపాల్ బాలకృష్ణ



**గద్వాల(ప్రజా జ్యోతి) ఫిబ్రవరి 26:** జోగులంబ గద్వాల జిల్లాలో మల్దకల్ మండల కేంద్రంలో నకిలీ సర్టిఫికెట్ల ద్వారా నకిలీ ఉద్యోగాలు చేసిన విషయం ఇంతకు ముందు తెలుసు అయితే నకిలీ సర్టిఫికెట్లకు అసలైన శిష్యులైన సూత్రధారి మిర్యాలగూడ కు చెందిన మాజీ ప్రిన్సిపల్ బాలకృష్ణ అని స్పష్టంగా తెలిసి అతన్ని అరెస్టు చేసి రిమాండ్ కు తరలించిన గద్వాల పోలీసులు. సూత్రధారి మిర్యాలగూడ కు చెందిన మాజీ ప్రిన్సిపల్ బాలకృష్ణ అని స్పష్టంగా తెలిసి అతన్ని అరెస్టు చేసి రిమాండ్ కు తరలించిన గద్వాల పోలీసులు.ఇప్పటివరకు ముగ్గురిని అరెస్టు చేసి రిమాండ్ కు తరలించారు. ఇంకా నకిలీ సర్టిఫికెట్లు విచారణ చేస్తున్నాము అతని నుండి తీసుకున్నటువంటి ఇంటర్మీడియట్ బిసిఏ సర్టిఫికెట్లు స్వాధీనం చేసుకున్నట్లు వివరాలు వెల్లడించిన డీఎస్పీ మొగులయ్యతో పాటు గద్వాల సర్కిల్ ఇన్స్పెక్టర్ టంగుటూరి శ్రీను,మరియు గద్వాల పట్టణ ఎస్సై కళ్యాణ్ రావు తెలిపారు.

# మహాశివరాత్రి వేళ.. వేలాది భక్తులతో కిటకిటలాడుతున్న శివాలయాలు

– ప్రత్యేక అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చిన భోళా శంకరుడు

– భక్తుల శివనామస్మరణలతో మారుమోగిన మఖ్తల్ పట్టణం

– మహాశివరాత్రి పర్వదినాన శ్రీ కుంభేశ్వర స్వామి ఆలయంలో భక్తులకు ప్రత్యేక స్పర్శ దర్శనం







**మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి ఫిబ్రవరి 26 (ప్రజా జ్యోతి):** మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని అత్యంత వైభవంగా ముస్తాబైన శివాలయాలు, మహాశివరాత్రి వేళ శివయ్య దర్శనానికి విచ్చేసిన వేలాదిమంది భక్తుల శివనామస్మరణలతో మఖ్తల్ పట్టణం మారుమోగింది. బుధవారం మహాశివరాత్రి సందర్భంగా నారాయణపేట జిల్లా మఖ్తల్ పట్టణ కేంద్రంలోని ఎంతో పవిత్రమైన, విశిష్టత గల శ్రీ మల్లికార్జున స్వామి ద్వాదశ జ్యోతిర్లింగాల దేవాలయం, శ్రీ కుంభేశ్వర స్వామి, శ్రీ అఖండ లింగేశ్వర స్వామి,శ్రీ నగరేశ్వర స్వామి,శ్రీ ఆత్మలింగేశ్వర స్వామి,శ్రీ ఉమామహేశ్వర స్వామి ఆలయాలలో తెల్లవారుజాము నుండి అర్చకులు ఎంతో విశిష్టత గల శివలింగాలకు అభిషేకాలతో పాటు ప్రత్యేక అలంకరణ చేసి పూజలు నిర్వహించారు. మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని ఆలయ అర్చకులు తిప్పయ్య స్వామి శ్రీ మల్లికార్జున స్వామి వారికి ప్రత్యేక రుద్రాభిషేకం,అభిషేకాలతో పాటు ప్రత్యేక అలంకరణ చేసి పూజలు నిర్వహించి మంగళహారతి ఇచ్చారు. కాకతీయుల కాలంలో నిర్మించిన అతి ప్రాచీనమైన శ్రీ కుంభేశ్వర స్వామి ఆలయంలో మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా శ్రీ కుంభేశ్వర స్వామి వారికి ఆలయ అర్చకులు కౌశిక్ తెల్లవారుజామున సుప్రభాత సేవతో మొదలుకొని స్వామివారికి త్రికాల పూజ,విశేష బిల్వర్చన,పుష్పార్చన తోపాటు శివరాత్రి సందర్భంగా భక్తులచే స్వామివారికి అభిషేకాలు నిర్వహించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం శివరాత్రి సందర్భంగా స్వామివారి దర్శనానికి విచ్చేసిన భక్తులకు ప్రత్యేకంగా స్పర్శ దర్శనం కల్పించారు. రేపు మహాశివరాత్రి అమావాస్యని పురస్కరించుకొని స్వామివారికి పంచామృత అభిషేకం,బిల్వార్చన శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున స్వామి వారికి కళ్యాణోత్సవంతో పాటు పల్లకి సేవ కార్యక్రమం మహా మంగళారతి నిర్వహించినట్లు ఆలయ అర్చకులు తిప్పయ్య స్వామి తెలిపారు. శ్రీ కుంభేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో అర్చకులు కౌశిక్ అత్యంత వైభవంగా శివపార్వతులకు కళ్యాణం నిర్వహించారు. ఇట్టి కార్యక్రమంలో ఆలయాల కమిటీ సభ్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అవగాహనా లేకుండా మాట్లాడుతున్న మాజీ మంత్రి హరీష్ రావు

– స్థానిక, గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలకు ఖర్చు పరిమితి ఉండదు

– బీజేపీ అధికారంలోకి వస్తుందనేది కలనే – 42గ్రామాలు తిరగని వ్యక్తి ఎమ్మెల్యేగా ఎలా గెలిచాడు

– హరీష్‌రావు వ్యాఖ్యలపై స్పందించిన రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు చిన్నా రెడ్డి



**వనపర్తి ప్రతినిధి, ఫిబ్రవరి 26(ప్రజాజ్యోతి):** స్థానిక,గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సి ఎన్నికలకు ఖర్చు పరిమితి ఉండదని.. ఎన్నో పదవులు చేపట్టిన మాజి మంత్రి. హరీష్ రావు అవగాహన లేకుండా మాట్లాడటం విడ్డురంగా ఉందని రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు చిన్నా రెడ్డి ఆరోపించారు. బుధవారం చిన్నా రెడ్డి ఆయన నివాస గృహంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ ఎన్నో పదవులు అనుభవించిన మాజి మంత్రి. హరీష్ రావు ఎన్నికల అవగాహన లేకుండా మాట్లాడరని...స్థానిక,గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సి ఎన్నికలకు ఖర్చు పరిమితి ఉండదని గుర్తు చేశారు. 8సార్లు ఎమ్మెల్యేగా పోటీ చేశానని.. ఏనాడూ వనపర్తి అభివృద్ధి విషయంలో అడ్డుకోలేదని..ప్రజా ప్రయోజనాల కోసం మాత్రమే చెప్పడం జరిగిందన్నారు. కొందరు వనపర్తి బీజేపీ జిల్లా నాయకులు కాంగ్రెస్ వర్గ పోరుతో అభివృద్ధి కుంటుపడిందని అంటున్నారని..సీఎం. రేవంత్ రెడ్డి చదువుకున్న వనపర్తిని అభివృద్ధి చేసేందుకు తమ వంతు కృషి చేస్తున్నామని అన్నారు. బీజేపీ తెలంగాణలో అధికారంలోకి వస్తుందనే కలలు కలగానే మిగిలిపోతాయని.. కార్యకర్తలు అవగాహన లేకుండా మాట్లాడటం తగదన్నారు. వైఎస్ఆర్ లాంటి మహా నాయకున్ని ఎదురించి ప్రత్యేక తెలంగాణ కోసం 41మంది ఎమ్మెల్యేలతో సంతకాలు పెట్టించడం జరిగిందన్నారు.

**42 గ్రామాలు కూడా తిరగని వ్యక్తి ఎమ్మెల్యేగా ఎలా గెలిచాడు**

కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం మొదటి నుంచి పని చేసిన నేను,కాంగ్రెస్ కార్యకర్తల సపోర్ట్ లేకుండా.. 42గ్రామాలు కూడా తిరగని వ్యక్తి ఎలా ఎమ్మెల్యేగా గెలిచాడని ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు చిన్నా రెడ్డి ప్రశ్నించారు. వనపర్తి అభివృద్ధి కోసం రూ. 1000 కోట్ల ప్రతిపాదనలు తయారు చేసిన మీరు.. ఓ సీనియర్ నాయకున్ని అడగలేదని.. ఏక పక్షంగా పోతున్నది మీరని చిన్నా రెడ్డి మండిపడ్డారు. గోపాల్ పేట మండలాన్ని ఓ నాయకుడు ఏక పక్షంగా రాజ్యం ఏలుతున్నాడని.. గోపాల్ పేటలో ఏర్పాటు కావాల్సిన మార్కెట్ యార్డ్ ఓ వ్యక్తి స్వలాభం కోసం వేరే చోట ఏర్పాటు చేస్తుంటే తప్పని చెప్పడం జరిగిందని అన్నారు.సత్యశీలారెడ్డి నా సహకారంతో సర్పంచుగా, ఆయన భార్య ఎంపీపి కావడం జరిగిందని..ఒళ్ళు దగ్గర పెట్టుకొని మాట్లాడితే బాగుంటుందని, ఇప్పటికైనా నాయకులు కలిసి పోతే కాంగ్రెస్ పార్టీకి మంచిదని అన్నారు.ఈ సమావేశంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాజేంద్ర ప్రసాద్, మాజి మున్సిపల్ వైస్ ఛైర్మెన్ బి. కృష్ణ, రాష్ట్ర మైనార్టీ సెల్ కార్యదర్శి. ఖమ్మర్ మియా, జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు సమద్, కాంగ్రెస్ పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి ఎండి. బాబా, పెద్దమందడి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పెంటన్న యాదవ్, సురేష్ గౌడ్, బి. పరుశురాం తదితరులు పాల్గొన్నారు.

## మృతుడు కుటుంబానికి
# ఆర్థిక సహాయం అందజేత



**అడ్డాకుల. ఫిబ్రవరి 26 (ప్రజా జ్యోతి)** అడ్డాకుల మండలం కందూరు గ్రామానికి మూలే వెంకటన్న గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ బుధవారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న బిజెపి మాజీ జిల్లా అధికార ప్రతినిధి మున్నూర్ రమేష్ మృతుని కుటుంబానికి సంతాపం తెలుపుతూ స్థానిక నాయకుల ద్వార బాధిత కుటుంబ సభ్యులకు 5 వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాల రాములు, టీచర్ మాల రవి, మాల లక్ష్మయ్య, మాల శేఖర్, మాల ఆంజనేయులు, పాల్గొన్నారు.

# గద్వాల్‌లో బైబిల్ మిషన్ ప్రార్థన మందిర ప్రతిష్ట మహెూత్సవం




**గద్వాల (ప్రజా జ్యోతి) ఫిబ్రవరి 26:** జోగులాంబ గద్వాల జిల్లాలో బైబిల్ మిషన్ నూతన మందిర ప్రతిష్ట మహెూత్సవం ఫిబ్రవరి 28 తేదీన ఉదయం 9గంటలకు సంఘాల చెరువు దగ్గర ప్రారంభవం మరియు రెండుగంటలకు ఆశీర్వాదం విందు ఉంటుంది.కాబట్టి అనేక ఇతర రాష్టాలనుండి దైవసేవకులు ఈ మందిరంప్రారంభోత్సవానికి వస్తున్నారు కాబట్టి ప్రతి ఒక్కరు కూడా వచ్చి దేవుని దీవెనలు పొందుకోవాలని మనవి. ఆహ్వానిస్తున్న వారు బైబిల్ మిషన్ దైవ సేవకుడు రెవ,అద్భుత కుమార్,మణి కుమారి, కుటుంబ సభ్యులు.

## వైభవంగా మహాశివరాత్రి ఉత్సవాలు



**ఆత్మకూరు, ఫిబ్రవరి 26 (ప్రజాజ్యోతి):** మండల కేంద్రంతో పాటు మండలంలోని గ్రామాలలో బుధవారం మహాశివరాత్రి ఉత్సవాలు వైభవంగా జరిగాయి. మండల కేంద్రంలోని పంచకూట మహాదేవ స్వామి ఆలయంలో అభిషేకాలు అర్చనలు జరిగాయి. సాయంత్రం సాంస్కృతిక కార్యక్రమాలు వైభవంగా జరిగాయి. కటాక్ష పూర్ గ్రామంలోని కోటగుళ్ల ఆలయంలో భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. పెంచికలపేట గ్రామంలోని రామలింగేశ్వర స్వామి ఆలయం పెద్దాపూర్ గ్రామంలోని రామప్ప శివాలయంలో ప్రత్యేక పూజలు జరిగాయి. ఆయా గ్రామాలలో నిర్వాహకులు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేశారు. సీఐ సంతోష్, ఎస్ ఐ తిరుపతి బందోబస్తు నిర్వహించారు. కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రాం రెడ్డి, బీజేపీ నాయకుడు కాళీ ప్రసాద్ ప్రత్యేక పూజలు చేశారు.

## శివరాత్రి ఉత్సవాలకు విరాళం అందించిన ఏరుకొండ రవీందర్ గౌడ్



**ఆత్మకూరు, ఫిబ్రవరి 26 (ప్రజాజ్యోతి):** మండల కేంద్రంలోని పంచకుంట శివాలయంలో శివరాత్రి ఉత్సవాల నిర్వహణకు పిఏసిఎస్ మాజీ చైర్మన్ ఏరుకొండ రవీందర్ గౌడ్ విరాళం అందించారు. మండల కేంద్రంలోని పంచకూట శివాలయం ఉదయం నుండి భక్తులతో కిటకిటలాడింది. శివనామ స్మరణతో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని పూజలు చేశారు. ఆలయ కమిటీ సభ్యులు భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాటు చేశారు. కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామిరెడ్డి బిజెపి రాష్ట్ర నాయకులు పగడాల కాళీ ప్రసాద్ శివాలయాన్ని దర్శించుకుని పూజలు చేశారు. అత్యంత భక్తి శ్రద్ధలతో భక్తులు శివాలయాన్ని దర్శించుకుని పూజ నిర్వహించారు. శివరాత్రి ఉత్సవాలకు విరాళం అందించిన ఏరుకొండ రవీందర్ గౌడ్ ఆలయ కమిటీ సభ్యులు అభినందించారు.

## రామలింగేశ్వర స్వామి దేవాలయంలో మహాశివరాత్రి ప్రత్యేక పూజలు

* ఆలయ కమిటీ సభ్యులు.




**రాయపర్తి, ఫిబ్రవరి 25, ప్రజా జ్యోతి.** వరంగల్ జిల్లా రాయపర్తి మండల కేంద్రం కొత్త రాయపర్తిలో కాకతీయుల కాలంలో నిర్మించిన శ్రీ రామలింగేశ్వర స్వామి ( శివాలయం )లో బుధవారం మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించడం జరుగుతుంది అని రామలింగేశ్వర స్వామి ఆలయ కమిటీ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ,బుధవారం రాత్రి 7 గంటల 30 నిమిషాలకు శివపార్వతుల కళ్యాణం నిర్వహించడం జరుగుతుంది. కావున ప్రతి ఒక్కరు ఆలయాన్ని దర్శించి ప్రత్యేక పూజల్లో కళ్యాణ మహోత్సవంలో పాల్గొనగలరని కోరుతున్నాము.బాధిత కుటుంబ సభ్యులకు బియ్యం నిత్యవసరాలు పంపిణీ చేసిన ఎస్.ఆర్.ఆర్. రాయపర్తి ,ఫిబ్రవరి 26, ప్రజా జ్యోతి.రాష్ట్ర మాజీ మంత్రివర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు బుధవారం రాయపర్తి మండలం మైలారం గ్రామంలో నిరుపేద కుటుంబనికి చెందిన జక్కుల కొమురయ్య ఇటీవల అనారోగ్యంతో మరణించగా ఈవారి కుటుంబ సభ్యులను పరామర్శించి, 50 కేజీ ల బియ్యం, ఆయిల్ క్యాన్ ను అందించినఫౌండేషన్ చైర్మన్, బి.ఆర్.ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపటి శ్రీనివాస్ రెడ్డిఈ సహాయన్ని వారి కుటుంబ సభ్యులకు అందించిన రాయపర్తి మండల మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్, గ్రామ పార్టీ అధ్యక్షుడు ఎలమంచ శ్రీనివాస్ రెడ్డి, ఫౌండేషన్ ప్రతినిధి లేతకుల రంగా రెడ్డి పార్టీ ముఖ్య నాయకులు పరిపాటి రవీందర్ రెడ్డి, గబ్బేట యాకయ్య, గుడెల్లి వెంకటయ్య, సంపత్ రెడ్డి, కోలా సంపత్, తదితరులు పాల్గొన్నారు.

## రుద్ర కోటేశ్వర స్వామి దేవాలయంలో ఘనంగా శివపార్వతుల కళ్యాణం

* భక్తులశివనామస్మరణతో మార్మోగి న గ్రామాలు.

**రాయపర్తి, ఫిబ్రవరి 26, ప్రజా జ్యోతి.** అంగరంగ వైభవంగా రాయపర్తి మండల కేంద్రం లోని కాకతీయుల కాలం నాటి పురాతన శివాలయంలో రుద్రకోటేశ్వర స్వామి ఆలయంలో శివపార్వతుల కళ్యాణం ఘనంగా నిర్వహించారు. శివపార్వతుల కళ్యాణానికి భక్తులు పోటెత్తారు. మహాశివరాత్రి సందర్భంగా శివాలయంలోకి వెళ్లి ప్రత్యేక పూజలు చేసి ,అభిషేకాలను నిర్వహించారు. ఆ శివయ్య దీవెనలు ప్రతి కుటుంబం లో వెల్లి విరియాలని ఆ భగవంతున్ని మొక్కుకున్నామన్నారు. ఈ సందర్భంగా స్వామివారికి పంచామృత అభిషేకాలు చేసి, టెం కాయలు కొట్టి ఆ భగవంతున్ని ప్రార్థించుకున్నారు. తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.ఈ సందర్భంగా గ్రామాలు ఎటు చూసిన వీధులన్నీ శివనామ స్మరణతో మారుమోగాయి. ఆలయంలో ఆలయ పూజారి మత్తగజం పంచాక్షరి ఆధ్వర్యంలో కళ్యాణాన్ని ప్రజలు కన్నుల పండుగగా వీక్షించారు.



# ఎన్నికల డిస్ట్రిబ్యూషన్ సెంటర్‌ను సందర్శించిన కలెక్టర్

- వాహనాల్లో పోలింగ్ సామగ్రితో పోలింగ్ కేంద్రాలకు తరలిన సిబ్బంది
- అన్ని కేంద్రాల్లో పటిష్ఠ భద్రత
- ఉ.8గం. నుండి సా.4 గం. వరకు పోలింగ్
- పోలింగ్ కేంద్రాలలో అన్ని ఏర్పాట్లు పూర్తి






**వరంగల్ సిటీ, ఫిబ్రవరి26 (ప్రజాజ్యోతి):** వరంగల్, ఖమ్మం, నల్లగొండ ఉపాధ్యాయ నియోజకవర్గాల ఎన్నికల పోలింగ్ నిర్వహణ కోసం సిబ్బందికి ఎన్నికల సామాగ్రి పంపిణీ నిమిత్తం ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ సెంటర్‌ను జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద బుధవారం సందర్శించారు. వరంగల్ కలెక్టరేట్ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ సెంటర్ లో ఎన్నికల సామాగ్రి పంపిణీ తీరుతెన్నులను జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించి కేంద్రంలో అందుబాటులో ఉన్న సదుపాయాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. తాగునీటి వసతి, భోజన వసతి, షామియానాలు ఇతర అన్ని వసతులు ఏర్పాటు చేయగా, పీ.ఓ, ఓ.పీ.ఓలతో కూడిన బృందాలన్నీ హాజరయ్యాయా లేదా అని కలెక్టర్ ఆరా తీశారు. బ్యాలెట్ పద్ధతి ద్వారా పోలింగ్ ప్రక్రియను జరిపించాల్సిన తీరు గురించి, వెంట తీసుకెళ్లాల్సిన బ్యాలెట్ పత్రాలు, పోలింగ్ సామాగ్రి గురించి ప్రయోగాత్మకంగా వివరిస్తున్న తీరును గమనించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ ఎన్నికల విధులు నిర్వహించడానికి పంపిణీ కేంద్రానికి వచ్చిన పిఒ, ఓపిఒ, మైక్రో అబ్జర్వర్లు, అధికారులు పోలింగ్ లో ఎలాంటి లోటుపాట్లు, గందరగోళానికి తావులేకుండా సిబ్బందికి పోలింగ్ సామాగ్రిని పక్కాగా అందించాలని, చెక్ లిస్టు ప్రకారం ఎన్నికల నిర్వహణకు అవసరమైన సామాగ్రి అందినదా, లేదా జాగ్రత్తగా పరిశీలించుకోవాలని కలెక్టర్ హితవు పలికారు. పోలింగ్ సిబ్బందితో పాటు పోలింగ్ కేంద్రాల వద్ద బందోబస్తు నిర్వహించే పోలీసు సిబ్బందిని తరలించేందుకు సిద్ధంగా ఉంచిన బస్సులను పరిశీలించి, సకాలంలో నిర్దేశిత పోలింగ్ కేంద్రాలకు సిబ్బంది చేరుకునేలా పర్యవేక్షణ జరపాలని అధికారులను ఆదేశించారు. పోలింగ్ సామాగ్రి పీ.ఎస్ లకు తీసుకెళ్తున్న సమయంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తినా వెంటనే తమ దృష్టికి తేవాలని సూచించారు. కాగా, జిల్లాలో 13 పోలింగ్ కేంద్రాలలో గురువారం ఉదయం 8.00 గంటల నుండి సాయంత్రం 4.00 గంటల వరకు ఓటింగ్ కొనసాగుతుందని కలెక్టర్ తెలిపారు. ఈ మేరకు కలెక్టరేట్ కార్యాలయ ఆవరణల్లో బ్యాలెట్ బాక్సులు, పోలింగ్ సామాగ్రి పంపిణీ కేంద్రాలను ఏర్పాటు చేసి ఎన్నికల సిబ్బందికి పోలింగ్ సామాగ్రి అందించామని అన్నారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రం నుండి సిబ్బంది తమకు కేటాయించిన వాహనాలలో నేరుగా పోలింగ్ స్టేషన్లకు చేరుకుని పోలింగ్ ప్రక్రియ నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లు చేసుకుంటారని తెలిపారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా ప్రశాంత వాతావరణంలో, పారదర్శకంగా ఎన్నికల ప్రక్రియ కొనసాగేలా కట్టుదిట్టమైన చర్యలు తీసుకున్నామని అన్నారు. జిల్లాలో ఉపాధ్యాయ నియోజకవర్గ ఓటర్లు 2352 మంది ఉన్నారని వివరించారు. 13 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశామని కలెక్టర్ తెలిపారు. ఓటర్ల సంఖ్యకు అనుగుణంగా పోలింగ్ కేంద్రాలను అందుబాటులో ఉంచడం జరిగిందన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద కట్టుదిట్టమైన పోలీసు బందోబస్తు ఉంటుందని తెలిపారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు కలిగి ఉన్నవారు ఎలాంటి ప్రలోభాలకు గురి కాకుండా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్. సంధ్యారాణి, డిఆర్ఓ విజయలక్ష్మి, సంబంధిత అధికారులు, సెక్టోరల్ అధికారులు, ఎన్నికల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


## పశుపతినాథ్ స్వామి ఆలయంలో మాహా శివరాత్రి ప్రత్యేక పూజలు



* శివుడు అభిషేక ప్రియుడు..
* జాగరణం శివరాత్రి ప్రత్యేకం..
* ఏడాదికి ఒక్కరోజైనా శివార్చన చేస్తే ముక్తి...
* ఆలయ ప్రధాన అర్చకులు సదా నిరంజన్ సిద్ధాంతి...

**ఎల్కతుర్తి ఫిబ్రవరి 26 (ప్రజా జ్యోతి)** ఎల్కతుర్తి మండలం వల్లభాపూర్ గ్రామంలో శ్రీ పశుపతినాథ్ స్వామి దేవాలయంలో మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని శివాలయంలో మహాదేవుని శివుడు అభిషేక ప్రియుడే కాకుండా అలాగే బిల్వదళ ప్రియుడు శివుడు ఎలా పిలిచినా అనుగ్రహిస్తాడని అందుకే బోలా శంకరుడు అని పురాణాలు కూడా చెబుతున్నాయి అందుకే అభిషేకాలు బిల్వార్చనలను శివరాత్రి నాడు విధిగా చేస్తుంటారు పరమశివుడు లింగాకారంలో పుట్టినరోజు కావడం చేత శివుడికి ఇష్టమైన రోజున శివ పూజా జరపడము మంచిదని మహాశివరాత్రి ఉత్సవాలను అత్యంత వైభవంగా చూడముచ్చటగా అలంకరించి భక్తుల కావలసిన అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేశారు ప్రతి ఏటా మాదిరి శివరాత్రి ఉత్సవాల్లో భాగంగా అఖండ దీపారాధన ధ్వజారోహణం పుణ్యాహావాచనం ప్రత్యేక పూజా కార్యక్రమాలు ఉదయం 6 గంటల నుండి పూజ కార్యక్రమాలు అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి శ్రీ విఘ్నేశ్వర స్వామికి పంచామృత అభిషేకం శ్రీ గౌరీదేవి అమ్మవారికి అభిషేకము కుంకుమ పూజ నందీశ్వరునికి అభిషేక పూజ శ్రీ పశుపతినాథ్ స్వామివారికి పంచామృత సహిత రుద్రాభిషేకలు నిర్వహించారు కార్యక్రమాలకు భక్తులందరూ అధిక సంఖ్యలో పాల్గొని మొక్కులు చెల్లించుకునీ తీర్థ ప్రసాదాలు తీసుకున్నారు.గ్రామంలో ప్రజలందరూ పాడి పంటలతో ఆయురారోగ్యాలతో సుభిక్షంగా ఉండాలని ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు శ్రీ సదానిరంజన్ సిద్ధాంతి తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు పోల్నేని రామారావ్, పొనగంటి శ్రావణ్ రావ్, పోల్నేనీ రవీందర్ రావ్, ఎర్రబెల్లి సంపత్ రావ్, రాయబరపు అనంత రాములు,అంబాల రంజిత్, అంబాలా నవీన్, సుదర్శన్, చిర్ర మహేందర్,శ్యాం సుందర్, దక్షు, లక్కీ, తరుణ్, రాగూర్,భక్తులు గ్రామస్థులు పాల్గొన్నారు.

## శివ నామస్మరణతో మార్మోగిన శైవ క్షేత్రాలు



**మంగపేట,ఫిబ్రవరి 26(ప్రజా జ్యోతి):** మహా శివరాత్రి పర్వదినం సందర్భంగా మండలంలోని శైవక్షేత్రాలు శివాలయాలు శివనామస్మరణతో మార్మోగిపోయాయి.మహా శివరాత్రి రోజున ప్రత్యేక పూజలు,అర్చనలు, అభిషేకాలు చేయడానికి భక్తులు పెద్దఎత్తున ఆలయాల్లో బారులు తీరారు.మంగపేట మండల కేంద్రంలోని శ్రీఉమాచంద్ర శేఖర స్వామి దేవాలయం, మల్లూరులోని శ్రీ శంభు లింగేశ్వర దేవాలయం,రాజు పేటలోని కొండ లింగేశ్వర స్వామి ఆలయం,వాగొడ్డు గూడెం గ్రామ పంచాయితీ లోని లక్ష్మీనర్సాపురం శ్రీ నాగులమ్మ ఆలయ ప్రాంగణం లోని శివాలయానికి భక్తులు పెద్ద ఎత్తున చేరుకుని శివునికి ప్రత్యేక పూజలు చేశారు. మంగపేటలోని శ్రీ ఉమా చంద్రశేఖర స్వామి దేవాలయంలో ఆలయ అర్చకులు విస్సావజ్జుల నరేశ్ శర్మ ఆధ్వర్యంలో బుధవారం తెల్లవారు జాము నుండే ఉమా చంద్రశేఖర స్వామికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. శివరాత్రి పర్వదినం సందర్భంగా మంగపేటలోని శ్రీ ఉమా చంద్రశేఖర స్వామి ఆలయంలో బుధవారం ఉదయం నుండి మధ్యాంనం వరకు మహన్యాస పూర్వక రుద్రాభిషేకాలు, అర్చనలు సాయంత్రం 4 గంటల నుండి సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.అనంతరం రాత్రి 10:30 గంటల నుండి శ్రీ ఉమా చంద్రశేఖర స్వామి కల్యాణ మహోత్సవాన్ని నిర్వహించారు. శివరాత్రి సందర్భంగా శ్రీ ఉమా చంద్రశేఖర స్వామి ఆలయానికి విచ్చేసిన భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ కమిటీ చైర్మెన్ కోలగట్ల నరేశ్ రెడ్డి, ఆలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో తగిన ఏర్పాట్లను చేశారు.

## మహిళల క్రీడా పోటీలు విజయవంతం చేయగలరు

* సిపిఐ 25వ వార్డ్ మహిళా నాయకురాల్లు.



**భూపాలపల్లిటౌన్ ప్రజా జ్యోతి, ఫిబ్రవరి 26.** అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మార్చి 2తేదీన స్థానిక సింగరేణి హై స్కూల్ కారల్మార్క్స్ కాలనీలో జరిగే మహిళల క్రీడా పోటీలను విజయవంతం చేయగలరని సిపిఐ 25వ వార్డ్ నాయకురాలు పల్లెల రజిత, పెద్దమామల సంధ్య కోరారు.ఈ సందర్భంగా కారల్ మార్క్స్ కాలనీలో మహిళలతో కలిసి పోస్టర్ ఆవిష్కరించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మార్చి 8వ తేదీన ప్రపంచవ్యాప్తంగా మహిళలందరూ పెద్ద ఎత్తున మహిళా దినోత్సవం జరుపుకుంటున్న తరుణంలో దాన్ని పురస్కరించుకొని స్థానిక కారల్ మార్క్స్ కాలనీలో.. మహిళలకు క్రీడా పోటీలు నిర్వహించడం జరుగుతుందన్నారు నిత్యం అనేక పనులతో ఉండే మహిళలకు ఈ క్రీడా పోటీలు ఎంతో ఉపశమనాన్ని కలిగిస్తాయన్నారు.. ప్రపంచవ్యాప్తంగా మహిళలు అన్ని రంగాల్లో పురుషులతో పాటు సమానంగా ఎదుగుతూ అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలుస్తున్నా రన్నారు.. అనేక క్రీడల్లో పురుషులతో పాటు స్త్రీలు కూడా మన దేశ ప్రతిష్టను ప్రపంచవ్యాప్తంగా తెలియజేసే విధంగా క్రీడల్లో రాణిస్తున్నారు.. అదేవిధంగా.. కారల్ మార్క్స్ కాలనీలో కూడా అనేక మంది మహిళలు ఎంతో ప్రతిభ కలిగి ఉండడం జరిగిందన్నారు కావున మహిళల్లో ఉండే ప్రతిభను వెలికి తీసేందుకు ఈ క్రీడా పోటీలు ఎంతో ఉపయోగపడతాయన్నారు కావున 25వ వార్డులో ఉండే మహిళలు ఆదివారం జరిగే క్రీడా పోటీల్లో పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో పద్మక్క, గోపిరెడ్డి లావణ్య, భవాని, రోజా, నాగమణి, మానస, అనూష.. తదితరులు పాల్గొన్నారు.

## పాము కాటుకు గురై బాలిక మృతి

**చిట్యాల,( ప్రజా జ్యోతి )ఫిబ్రవరి 26:** పాము కాటుతో ఓ చిన్నారి మృతి చెందిన ఘటన జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండలం గిద్దెముత్తారం గ్రామంలో జరిగింది.గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం. గ్రామానికి చెందిన కిన్నెర శిరీష – రాజు దంపతులు కూలి పని చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నారు.వీరికి ఒక కుమారుడు,కుమార్తె కిన్నెర కీర్తన(7) ఉన్నారు. మంగళవారం రాత్రి సమయంలో నిద్రిస్తుండగా పాము కాటుకు గురైంది.కాగా గమనించిన కుటుంబ సభ్యులు హుటా హుటిన అర్ధరాత్రి ఒంటి గంటకు మండలకేంద్రంలోని ప్రభుత్వ దవఖానకు తీసుకువెళ్ళారు.వైద్యుల సూచనల మేరకు భూపాలపల్లి ప్రభుత్వ హాస్పిటల్‌కు తరలించారు. అక్కడి నుంచి వరంగల్ పట్టణంలోని ఎంజిఎం దవఖానకు తరలించారు. పరిస్థితి విషమించడంతో బుధవారం తెల్లవారుజామున సుమారు 4 గంటలకు చిన్నారి చికిత్స పొందుతూ మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. అల్లారూ ముద్దుగా పెంచుకున్న బిడ్డ కండ్లముందే కానరాని లోకానికి వెళ్లడంతో కుటుంబంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

## బుగ్గ లింగేశ్వరస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించిన మాజీ ఎంపిటిసి

**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజా జ్యోతి):** ములుగు జిల్లా ములుగు మండలంలోని పత్తిపల్లిలో ఉన్న శ్రీ బుగ్గలింగేశ్వర స్వామి ఆలయంలో మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా బుధవారం పత్తిపల్లి మాజీ ఎంపీటిసి సభ్యుడు నూనావత్ మహేష్ నాయక్ కుటుంబ సమేతంగా బుగ్గ లింగేశ్వర స్వామిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా వారు బుగ్గ లింగేశ్వరస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.



## పలు దేవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించిన కుడా చైర్మన్



* ప్రజలకు మహాశివరాత్రి శుభాకాంక్షలు

**వరంగల్ బ్యూరో, ఫిబ్రవరి 26 (ప్రజాజ్యోతి):** మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా పలు దేవాలయాల్లో కుడా చైర్మన్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహా శివరాత్రిని పురస్కరించుకొని ఉమ్మడి జిల్లాల లోని ప్రముఖ శైవక్షేత్రాలైన చారిత్రాత్మక వెయ్యి స్థంభముల దేవాలయం, హనుమకొండలోని సిద్ధేశ్వర ఆలయం, మడికొండలో దక్షిణ కాశీగా పేరొందిన మెట్టుగుట్ట శ్రీ మెట్టు రామలింగేశ్వర స్వామి దేవాలయం, పరకాల పట్టణంలోని శ్రీ కుంకుమేశ్వర స్వామి దేవాలయం, ఆత్మకూరు లోని పంచకూట శివాలయం, సంగెంలోని సంఘామేశ్వర స్వామి దేవాలయం, కుంటపల్లి రామలింగేశ్వర దేవాలయాన్ని, చింతలపల్లి మరియు కాట్రపెల్లి శివాలయాలను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్, పూజారులు స్వాగతం పలికారు. శివరాత్రి రోజున భక్తి శ్రద్ధలతో శివనామం జపిస్తూ చేపట్టే ఉపవాస దీక్షలు, రాత్రి జాగరణ, పూజలు, అభిషేకాలు వంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు ప్రతి ఒక్కరిలో ఆత్మశుద్ధిని, పరివర్తనను కలిగిస్తాయని అన్నారు. ప్రజలు భక్తిశ్రద్ధలతో శివరాత్రి పండుగను జరుపుకోవాలని ఈ సందర్భంగా ఆకాంక్షించారు.

## మహాశివరాత్రి రోజు రామప్పకు వేలాదిగా తరలివచ్చిన భక్తులు



**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజాజ్యోతి):** మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా రామప్ప దేవాలయానికి బుధవారం భక్తులు వేలాదిగా తరలి వచ్చారు.రామలింగేశ్వర స్వామి దర్శనం కోసం ఒక్కసారిగా భక్తుల తాకిడి పెరగడంతో ఆలయంలో తోపులాట జరిగింది.చాలా మంది భక్తులు కింద పడ్డారు.చిన్న పిల్లలు, వృద్దులు తీవ్రంగా ఇబ్బంది పడ్డారు.మహాశివరాత్రి రోజు 50 వేలకు పైగా భక్తులు వస్తారని అంచనా వేసిన అధికారులు..భక్తులను అదుపు చేసేందుకు తగ్గట్లుగా పోలీస్ సిబ్బందిని ఏర్పాటు చేయలేదని పలువురు ఆగ్రహం వ్యక్తం చేశారు.అక్కడ ఉన్న దేవాదాయ శాఖ సిబ్బంది భక్తులను అదుపు చేసేందుకు ప్రయత్నించినా వారి ప్రయత్నం విఫలమైంది.ఇద్దరు, ముగ్గురు మహిళా పోలీసులు కనిపించినా భక్తులను అదుపు చేయలేక పోయారు.పైఅధికారులకు ఫోన్ లో పదేపదే సమాచారం ఇచ్చినా పట్టించుకున్నట్లు కనిపించలేదు.దీంతో రామప్ప దేవాలయంలో కిటకిటలాడుతున్న భక్తులు ఆగమాగమయ్యారు.మహా శివరాత్రికి ముందు ఏర్పాట్లు ఘనంగా చేస్తామని చెప్పుకున్న అధికారులు సమయానికి చేతులెత్తేయడంతో భక్తులు పరిస్థితి ఇబ్బందికరంగా పరిణమించింది.ఇప్పటికైనా రామప్ప దేవాలయంలో దర్శనాలు తోపులాటలు లేకుండా ప్రశాంతంగా దైవదర్శనం జరిగేలా అధికారులు చర్యలు తీసుకోవాలని భక్తులు కోరారు.

## పెదబాయి తండా గ్రామ కార్యదర్శి సోమేశ్వర్ సస్పెండ్

గ్రామ స్పెషల్ ఆఫీసర్ కు హెచ్చరిక నోటీసులు జారి

**కొడకండ్ల / జనగామ, ఫిబ్రవరి 26 (ప్రజాజ్యోతి) :** మండలంలోని పెదబాయి తండా గ్రామ పంచాయతీ కార్యదర్శి కొట్టూరి సోమేశ్వర్ ను సస్పెండ్ చేస్తూ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. పెదబాయి తండా గ్రామ కార్యదర్శి పై గ్రామ మాజీ సర్పంచ్ వాంకుడోత్ సునీత రమేష్, ఉప సర్పంచ్ అశోక్ తో పాటు గ్రామ ప్రజలు ఆరోపణలతో కూడిన ఫిర్యాదులు చేసిన నేపథ్యంలో విచారణ అనంతరం సోమేశ్వర్ ను సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. విచారణలో అసంపూర్తిగా ఉన్న రికార్డులు, చట్ట ప్రకారం గ్రామసభలు నిర్వహించకపోవడం, గ్రామపంచాయతీ రిజిస్టర్లు కార్యాలయంలో అందుబాటులో లేకపోవడంతో పాటు, విధులలో నిర్లక్ష్యం, బాధ్యత రాహిత్యంగా వ్యవహరించడం, గ్రామపంచాయతీ నిధుల దుర్వినియోగం చేసినందుకు సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

పంచాయతీ కార్యదర్శి పై పర్యవేక్షణలో లోపం కనబరిచిన గ్రామ ప్రత్యేక అధికారి కే. భవాని (ఆర్ డబ్ల్యూ ఎస్ ఏఈ) కి విధులు సక్రమంగా నిర్వహించాలని హెచ్చరిక నోటీసులు జారీ చేశారు.

# శివనామస్మరణతో మార్మోగిన శివాలయాలు

**గ్రామాల్లో సంతరించుకున్న ఆధ్యాత్మిక శోభ**

**భక్తులతో పోటెత్తిన వెంపటి పురాతన బోగలింగేశ్వర శివాలయం**

తుంగతుర్తి, ఫిబ్రవరి 26, (ప్రజా జ్యోతి)

మహాశివరాత్రి సందర్భంగా మండల వ్యాప్తంగా బుధవారం శివాలయాల్లో శివనామ





స్మరణ మారు మోగింది. తెల్లవారుజాము నుండే ప్రజలు పెద్ద ఎత్తున మంగళ స్నానాలు ఆచరించి నూతన వస్త్రాలు ధరించి శివాలయాలకు పోటెత్తారు. మండల పరిధిలోని వెంపటి గ్రామ లో వందల ఏళ్ల నాటి పురాతన బోగలింగేశ్వర మహాశివుడి ఆలయం వివిధ గ్రామాల నుండి వచ్చిన భక్తులతో పోటెత్తింది. హర హర శంభో అంటూ భక్తులు శివ నామాన్ని పదేపదే స్మరించారు. మహాశివరాత్రి శుభాకాంక్షలు తెలుపుతూ రాజకీయ నాయకులు సామాజికవేత్తలు పలువురు ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. శివాలయాల్లో ఈరోజు తెల్లవారుజాము వరకు పూజా కార్యక్రమాలు నిర్వహిస్తారని జాగారాలు కొనసాగుతాయని అర్చక స్వాములు తెలిపారు. ప్రజలకు తీర్థప్రసాదాలను కందలను కొందరు పంచారు పలు దేవాలయాల్లో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు శివునికి పెద్ద ఎత్తున కానుకలు సమర్పించుకున్నారు పట్టు వస్త్రాలు కూడా అందించారు. ఆలయ కమిటీల ఆధ్వర్యంలో శివపార్వతుల కళ్యాణానికి ముత్యాల తలంబ్రాలు అందించారు.

# శివనామ స్మరణతో మార్మోగిన శివాలయాలు

**కోదాడలో ఘనంగా మహాశివరాత్రి వేడుకలు**

**మహాశివరాత్రి ని పురస్కరించుకొని శైవ క్షేత్రాలు శివ నామస్మరణతో మారుమోగాయి**

కోదాడ టౌన్, ఫిబ్రవరి 26 (ప్రజా జ్యోతి):

బుధవారం కోదాడ పట్టణంలోని వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయం, కోదండ





రామాలయంలో గల శివాలయం, బాలాజీ నగర్ పరిధిలోని అయ్యప్ప స్వామి ఆలయం వద్ద శివాలయంలో మహా శివరాత్రి వేడుకలు ఘనంగా నిర్వహించారు. భక్తులు ఉదయం తెల్లవారుజాము నుండే పెద్ద ఎత్తున పాల్గొని పరమేశ్వరునికి అభిషేకాలు నిర్వహించారు. శివనామస్మరణతో భక్తులు శివలింగాన్ని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ వారు భక్తుల కొరకు ప్రత్యేక ఏర్పాట్లు చేసి స్వామి వారి దర్శనభాగ్యాన్ని కల్పించి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

## టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికలకు పోలింగ్ కేంద్రం సిద్ధం

నిడమనూరు, ఫిబ్రవరి 26(ప్రజాజ్యోతి): టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో ఉపాధ్యాయులు తమఓటు హక్కును వినియెగించుకోవడానికి త్రిపురారం, నిడమనూరు మండలకేంద్రాలల్లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో అధికారులు పోలింగ్ కేంద్రాలను సిద్ధం చేశారు. 185నిడమనూరు పోలింగ్ స్టేషన్ 49మంది ఓటర్లు,186వ పోలింగ్ బూత్లో 77 మంది తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. బుధవారం పోలింగ్ సిబ్బంది ఎన్నికల సామాగ్రితో పోలింగ్ కేంద్రానికి చేరుకున్నారు.అధేవిధంగా నిడమనూరు తహసీల్దార్ కృష్ణయ్య, త్రిపురారం తహసీల్దార్ గాజుల ప్రమీలా, ఎస్ఐ వై ప్రసాద్, ఆర్ఐ సైదులు ఎన్నికల నిర్వహణను పర్యవేక్షిస్తున్నారు. అదే విధంగా 185పోలింగ్ స్టేషన్ కు సంబంధించి 1పివో,1ఏపివో,2%శీజూశీ%, 1మైక్రో అబ్జర్వర్ , సిబ్బంది హాజరుకానున్నట్లు తహశీల్దార్ కృష్ణయ్య పేర్కొన్నారు.ప్రత్యేకంగా ఇద్దరు పోలీస్ సిబ్బందిని ఏర్పాటు చేశారు.




# కోదాడ ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు రఘు మృతి

**రఘుకు నివాళులు అర్పించిన పలువురు జర్నలిస్టు సంఘం నాయకులు, రాజకీయ ప్రముఖులు**

**రఘు అంతిమయాత్రలో పోటెత్తిన ప్రజానీకం, జర్నలిస్టులు**

కోదాడ టౌన్ ,ఫిబ్రవరి 26 (ప్రజా జ్యోతి): కోదాడ ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు పడిశాల రఘు





బుధవారం మృతి చెందారు. మంగళవారం సాయంత్రం అనారోగ్యం కారణంగా పట్టణంలోని ప్రైవేట్ ఆసుపత్రికి వెళ్ళగా పరిస్థితి విషమంగా ఉండడంతో ఖమ్మం తీసుకువెళ్లాలని వైద్యుడు సూచించడంతో అంబులెన్స్ లో ఖమ్మం వెళుతు మార్గమధ్యంలో గుండెపోటుతో మృతి చెందినట్లుగా బంధువులు తెలిపారు. దీంతో రఘు కుటుంబ సభ్యులు రోదనలు మిన్నంటాయి. నియోజకవర్గం వ్యాప్తంగా జర్నలిస్టు సంఘాలలో విషాదఛాయలు అలుముకున్నాయి. రఘు జర్నలిస్టుగా అనంతకాలంలోనే అంచలంచెలుగా ఎదుగుతూ సూర్యాపేట జిల్లా ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు కారింగుల అంజన్ గౌడ్ సారథ్యంలో కోదాడ ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టారు. బాధ్యతలు చేపట్టిన నుండి ఎలక్ట్రానిక్ మీడియా ఆధ్వర్యంలో అనేక స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు, విద్యార్థుల మేదాశక్తిని పెంపొందించేందుకు టాలెంట్ టెస్ట్ లు క్విజ్ పోటీలు, సమాజాన్ని జాగృతపరిచే కార్యక్రమాలను నిర్వహించారు. అంతేకాకుండా అంజన్ గౌడ్ జర్నలిస్టుల మిత్రుల సలహాతో జర్నలిస్టుల సంఘం నిధి ఏర్పాటు చేసి సంఘంలో ఎవరికైనా ఆపద కలిగిన మరణించిన వారికి నగదు అందజేసే విధంగా మంచి కార్యక్రమానికి రూపకల్పన చేశారు. పూర్తిస్థాయిలో విజయవంతమై ఆపదలో ఉన్న జర్నలిస్టులకు సహాయం అందించారు. కరోనా సమయంలో వరద ఉధృతి సమయంలో జర్నలిస్టుల కుటుంబాలకు అండగా నిలబడ్డారు. జర్నలిస్టుల ఇండ్ల స్థలాల కోసం హౌసింగ్ సొసైటీని సైతం ఏర్పాటు చేశారు. జిల్లా అధ్యక్షుడు అంజన్న గౌడ్ ఆదేశాలతో చెప్పిన ప్రతి పనిని విజయవంతం చేసి అందరి చేత మన్ననలు పొందారు. రఘు చివరి అంతిమయాత్రలో జర్నలిస్టులు భారీ స్థాయిలో పాల్గొని పాడే మోసి తమ అభిమానాన్ని చాటుకున్నారు. జోహార్ రఘు అనే నినాదాలతో ఘనంగా వీడ్కోలు పలికారు. రఘు పార్థివ దేహానికి, సూర్యాపేట పట్టణ డి.ఎస్.పి రవి,సూర్యాపేట జిల్లా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కారింగుల అంజన్ గౌడ్, కోదాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఏపూరి తిరుపతమ్మ సుధీర్, వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ బషీర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎర్రనేని వెంకటరత్నం బాబు, ఎమ్మెస్ కళాశాల విద్యాసంస్థల చైర్మన్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు పందిరి నాగిరెడ్డి, ఎం జె ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు గాద రమేష్, టిఆర్ఎస్ నాయకులు బెజవాడ శ్రవణ్ , బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు నహీం,రేస్ ఐ ఐ టి మెడికల్ కళాశాల చైర్మన్ బాణాల వసంత వెంకటరెడ్డి, త్రివేణి డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ సిరికొండ శ్రీనివాస్, జర్నలిస్టు సంఘ నాయకులు పూలమాలవేసి నివాళులర్పించారు.

# పోటెత్తిన భక్తులు..

**ఓం నః శివాయ... అంటూ మారుమ్రోగిన శివాలయాలు**

**- మహాశివరాత్రి సందర్భంగా కిటికీటలాడిన ఆలయాలు**

**- పుణ్యా స్నానాలు, ప్రత్యేక పూజలతో పరవశించిన భక్తులు**

**- కన్నుల పండుగగా స్వామి వారి కళ్యాణ మహోత్సవ వేడుకలు**

మిర్యాలగూడ, ఫిబ్రవరి 26,( ప్రజాజ్యోతి ): మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని నియోజకవర్గం లోని ప్రముఖ క్షేత్రాలు, ఆలయాలు భక్త జనులతో పోటె







త్తాయి.... ఓం నమః శివాయ... హర హర మహాదేవ శంభో శంకరా... అంటూ...భక్తి పార్వశంతో భక్తులు చేసిన నినాదా లతో ఆలయాలు మారుమోగాయి ... పవిత్ర నది తీరాలలో పుణ్యస్నానాలు.... మహిమాన్విత మూల విరాట్ దైవదర్శనాలతో భక్తులు పారవశ్యంతో పునీతులయ్యారు.... స్వామివారి కళ్యాణ మహోత్సవం కన్నులారా వీక్షించి ఆనంద భక్తి పారవశ్యంలో మునిగితేలారు. ఆలయాలు విద్యుత్ దీపాలంకరణలతో శోభను సంతరించుకున్నాయి. నియోజకవర్గంలోని ప్రసిద్ధిగాంచిన కృష్ణా – మూసీ ( ముచికుందా ) నదుల సంగమ క్షేత్రమైన వాడపల్లి లోని శ్రీ మీనాక్షి అగస్త్రేశ్వర స్వామి ని రెండు తెలుగు రాష్ట్రాల నుండి పెద్ద ఎత్తున భక్తులు చేరుకొని దర్శించుకున్నారు. అడవిదేవులపల్లి లోని కృష్ణ తీరంలో ఉన్న పంచాయతన ఆలయాల వద్దకు భారీగా భక్తులు చేరుకొని పుణ్యస్నానాలు ఆచరించి దైవదర్శనం చేసుకున్నారు. దామరచర్ల మండల కేంద్రంలోని త్రికోటేశ్వర ఆలయం, వేములపల్లి మండలంలోని శంభు లింగేశ్వర స్వామి ఆలయం, ఆమనగల్లు లోని రామలింగేశ్వర స్వామి ఆలయం, మిర్యాలగూడ పట్టణంలోని ఉమామహేశ్వర ఆలయం, పార్వతీ సమేత శివాలయం తోపాటు పలు గ్రామాలలోని ఆలయాలు భక్తులతో పోటెత్తాయి. దేవదేవుని దర్శనం చేసుకుని ఓం నమశ్శివాయ, నమః పార్వతీ పతయే హర హర మహాదేవ శంభో శంకర అంటూ భక్తి పార్వశంతో చేసిన నినాదాలతో ఆలయాలు మారుమోగాయి. ఆయా ఆలయాల ప్రాంగణంలోని నవగ్రహ మండపాలు, నాగేంద్ర స్వామి పుట్టల వద్ద మహిళా భక్తులు దీపారాధన చేసి భక్తిశ్రద్ధలతో పూజలు చేశారు. భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ఆయా దేవాలయ కమిటీలు అన్ని సౌకర్యాలు ఏర్పాట్లు చేశారు. అల్పాహారం, మజ్జిగ, అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. హాయ్ ఆ దేవాలయాలలో రాజకీయ ప్రముఖులు,ఉన్నతాధికారులు సందర్శించి ప్రత్యేక పూజలు పాల్గొన్నారు.

## మహాశివరాత్రి ప్రత్యేక పూజల్లో కుటుంబ సమేతంగా పాల్గొన్న ఎమ్మెల్యే బిఎల్ఆర్

మిర్యాలగూడ,ఫిబ్రవరి 26,( ప్రజాజ్యోతి ): మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని స్థానిక ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్ఆర్) బుధవారం నియోజకవర్గంలోని





పలు దేవాలయాలలో కుటుంబ సమేతంగా ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.ముందుగా వేములపల్లి మండలంలోని శంభు లింగేశ్వర స్వామి దేవాలయం లో భార్య మాధవి,కుమారులు సాయి ఈశ్వర్ రెడ్డి, సాయి ప్రసన్న కుమార్ రెడ్డి లతో కలిసి ప్రత్యేక పూజలలో పాల్గొన్నారు. అనంతరం అడవిదేవులపల్లి మండలంలోని కృష్ణతీరంలో వెలసియున్న పంచాయతన ఆలయాలకు, దామరచర్ల మండలంలోని సంగమ క్షేత్రమైన వాడపల్లి లోని శ్రీ మీనాక్షి అగస్తేశ్వర స్వామి , శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయం, దామరచర్ల మండల కేంద్రంలోని త్రికోటేశ్వరాలయం , గూడూరు లోని వీరభద్ర స్వామి దేవాలయం, మిర్యాలగూడ పట్టణంలోని పార్వతీ సమేత పరమేశ్వరాలయం, ఉమామహేశ్వర ఆలయాలను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయా దేవాలయ కమిటీలు కాంగ్రెస్ నాయకులు ఎమ్మెల్యే కుటుంబానికి ఘన స్వాగతం పలికారు. పూజారులు ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందజేశారు. దేవాలయాలలో నిర్వహించిన అన్నదానం,మజ్జిగ పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే సహా కుటుంబ సభ్యులు పాల్గొని భక్తులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు ధీరావత్ స్కైలాబ్ నాయక్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పొదిల శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు, బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

# ఆ పరమశివుని ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలి..

**-ప్రతి ఒక్కరూ భక్తి భావాన్ని పెంపొందించుకోవాలి..**

**-దైవచింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుంది..**

**-బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు..**

**దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్**

దేవరకొండ ఫిబ్రవరి 26 (ప్రజా జ్యోతి)

ఆ పరమశివుని ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలి అని బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు,దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ ఆకాంక్షించారు.బుధవారం దేవరకొండ మండలం శేరిపల్లి గ్రామంలో మహాశివరాత్రి



సందర్భంగా శివాలయంలో మాజీ శాసన సభ్యులు రవీంద్ర కుమార్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ.....ప్రతి ఒక్కరూ భక్తి భావాన్ని పెంపొందించుకోవాలి అని ఆయన అన్నారు.దైవచింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుంది అని అయన తెలిపారు.ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలి అని అయన అన్నారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ ని ఆలయ కమిటీ సభ్యులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ రమావత్ నర్సింహ,మాజీ సర్పంచ్ మాడం సత్తయ్య, మాడం రాములు,ఇస్లావత్ అభిషేక్,తదితరులు పాల్గొన్నారు.

## శివాలయ అభివృద్ధికి ప్రతి ఒక్కరు కృషి చేయాలి

**కాంగ్రెస్ పార్టీ నాయకురాలు దాయం ఝాన్సీ రాజిరెడ్డి**

తుంగతుర్తి, ఫిబ్రవరి 26, (ప్రజాజ్యోతి):

వెంపటి గ్రామంలోని వందల ఏళ్ల నాటి బోగలింగేశ్వర పురాతన శివాలయ అభివృద్ధికి గ్రామంలోని ప్రతి ఒక్కరు కృషి చేయాలని కాంగ్రెస్ పార్టీ నాయకురాలు దాయం ఝాన్సీ



రాజిరెడ్డి అన్నారు. మహాశివరాత్రి పండుగను పురస్కరించుకొని బుధవారం శివాలయంలో గ్రామ పెద్దలతో కలిసి పంచామృతాలతో శివలింగాలకు అభిషేకం నిర్వహించి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయ అభివృద్ధికి ధనవంతు సహాయంగా 10 వేల ఆర్థిక సహాయం అందజేశారు. అనంతరం ఆలయ కమిటీ నిర్వాహకులు సాలువతో ఘనంగా సన్మానించారు.

# దేవరకొండ ఖిల్లా గుట్టపై పోటెత్తిన జనం..

దేవరకొండ ఫిబ్రవరి 26 (ప్రజా జ్యోతి)

మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా దేవరకొండ పట్టణంలోని దేవరకొండ ఖిల్లా గుట్టపై శివ భక్తులు అధిక సంఖ్యలో పోటెత్తారు. శివనామ స్మరణ చేసుకుంటూ హర హర మహాదేవ శంభో శంకర అంటూ చిన్న పెద్ద తేడా లేకుండా పెద్ద వయసున్న వృద్ధులు కూడా శివనామ స్మరణ చేస్తూ పురాతన కాలం నాటి శివాలయాన్ని, రామాలయాన్ని దర్శించుకున్నారు. ఖిల్లా గుట్టపై ఉన్న శివాలయాన్ని దర్శించుకోవడానికి భక్తులు ఇబ్బందులు పడి కూడా ఆ శివయ్యను దర్శించుకుంటే పుణ్యం కలుగుతుందని భక్తుల నమ్మకం.అతి ప్రాచీన పురాతనమైనటువంటి శివాలయాన్ని అభివృద్ధి చేయకపోవడంతో భక్తులు ఇబ్బందులకు గురవుతున్నారు. ఖిల్లా గుట్టపై ఎలాంటి సౌకర్యాలు లేనప్పటికీ అమితమైన శివయ్య మీద భక్తితో భక్తులు ఇబ్బందులు ఎదుర్కొంటూ శివయ్యను దర్శించుకుని ఆశీస్సులు పొందుతున్నారు.ఇలాంటి పురాతనమైనటువంటి దేవాలయాలను ఖిల్లా గుట్టను అభివృద్ధి చేసుకుంటే బాగుంటుందని భక్తులు అభిప్రాయపడుతున్నారు. ఇప్పటికైనా నాయకులు, సంబంధిత అధికారులు ఖిల్లా గుట్టపై దృష్టి సారించి అభివృద్ధి చేస్తే పర్యాటక ప్రాంతంగా సందర్శించడానికి కూడా బాగుంటుందని భక్తులు కోరుతున్నారు అలాగే ఖిల్లా గుట్టపై ఉన్నటువంటి కోనేటి సరస్సులు కూడా అభివృద్ధి చేసుకుంటే పుణ్య స్థానాలు ఆచరించిన భక్తులు శివాలయాన్ని, రామాలయాన్ని దర్శించుకోవచ్చు అని మనవి చేస్తున్నారు ఎర్రటి ఎండలో కూడా లెక్కచేయకుండా శంభో శంకర అంటూ శివాలయాన్ని ఆ పరమశివుని దర్శించుకుని పునీతులవుతున్నారు కాబట్టి ఇక్కడ అభివృద్ధి చేస్తే బాగుంటుందని ఒకసారి నాయకులు కూడా ఆలోచన చేయాలని భక్తులు సూచిస్తున్నారు.



# ఎమ్మెల్సీ ఎన్నికలు సజావుగా ఎన్నికల నిబంధనల మేరకు నిర్వహించాలి

– జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్






**కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి ఫిబ్రవరి 26.** ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఏర్పాటుచేసిన డిస్ట్రిబ్యూషన్ కేంద్రాన్ని కలెక్టర్ బుధవారం సందర్శించారు. ఈ నెల 27 న జరుగనున్న మెదక్ నిజామాబాద్ ఆదిలాబాద్ కరీంనగర్ పట్టభద్రుల, ఉపాధ్యాయ నియోజక వర్గాల ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించాలని తెలిపారు. 8 రూట్లలో 54 పోలింగ్ కేంద్రాల్లో ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఎన్నికలు నిర్వహణకు 48 మంది ప్రెసిడింగ్ అధికారులు, 48 మంది సహాయ ప్రెసైడింగ్ అధికారులు, 116 మంది ఒపిఒ లను, 52 మంది మైక్రో పరిశీలకులను నియమించడం జరిగిందని తెలిపారు. ఏం.ఎల్.సి.పట్టభద్రుల నియోజక వర్గానికి 29 పోలింగ్ కేంద్రాల్లో 16410 మంది ఓటర్లు ఉండగా ఇందులో 11616 మంది పురుషులు, 4793 మంది మహిళలు, ఒక థర్డ్ జెండర్, ఉపాధ్యాయ నియోజక వర్గంలో 25 పోలింగ్ కేంద్రాల్లో 2011 మంది ఓటర్లు కాగా, ఇందులో 1307 మంది పురుషులు, 704 మంది మహిళలు తమ ఓటు హక్కు వినియోగించుకోనున్నరని తెలిపారు. పోలింగ్ సిబ్బందికి అందించిన పోలింగ్ మెటీరియల్ ను పరిశీలించుకోవాలి, బ్యాలెట్ పత్రాలు, మెటీరియల్, బ్యాలెట్ బాక్స్ , తదితర సామాగ్రి లను భద్రంగా పోలింగ్ కేంద్రాలకు తీసుకొన్ని వెళ్లాలని తెలిపారు. పోలింగ్ రోజున ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ నిర్వహించాలని, ప్రతీ రెండు గంటలకు ఒకసారి పోలింగ్ శాతాన్ని తెలియపరచాలనీ అన్నారు. ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ కిరణ్మయి, అదనపు కలెక్టర్లు వి.విక్టర్, శ్రీనివాస్ రెడ్డి, ఆర్డీఓ ప్రభాకర్, సీపీఓ రాజారాం, పలు శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# త్రీలింగేశ్వర ఆలయానికి పర్యాటక కేంద్రగా అభివృద్ధి చేస్తా

– ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు





**నాగిరెడ్డి పేట్, ఫిబ్రవరి 26( ప్రజాజ్యోతి):** త్రీలింగేశ్వర ఆలయానికి పర్యాటక కేంద్రంగా అభివృద్ధికి కృషి చేస్తానని ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు అన్నారు. బుధవారం మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని నాగిరెడ్డి పేట్ మండలంలోని తాండూర్ గ్రామంలో గల త్రిలింగేశ్వరా ఆలయంలోని స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం శివాలయంలోని శివలింగానికి అభిషేకాలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కోరికలు తీర్చే త్రీలింగేశ్వర స్వామిని దర్శించుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఎల్లారెడ్డి నియోజకవర్గంలోని త్రిలింగేశ్వర ఆలయం పెద్ద పుణ్యక్షేత్రం కావాలని సుమారు వెయ్యి సంవత్సరాల గల ఈ దేవాలయలో ఎన్నో శక్తులతోని తాంత్రికత్వంతో బంధించబడిందని దేవాలయ అభివృద్ధికి గత సంవత్సర కాలం నుండి కృషి చేస్తున్నామని అన్నారు. ఈ సందర్భంగా ప్రస్తుతం గుడి చుట్టూ కొనసాగుతున్న సున్నపును తొలగించే పనులు ఆయన పరిశీలించారు.ఎన్నికల కోడ్ ముగియగానే పురావస్తు శాఖచే అనుమతులు తీసుకొని నాయకులు ఇచ్చిన సొంత నిధులతో కెమికల్ వాష్ పనులు చేపడతామని ఆయన అన్నారు. అప్పటి రాజులచే మూడు లింగాలు గల ఈ ఆలయం నిర్మించబడ్డదని ఈ సంపదను కాపాడుకోవడానికి అహర్నిశలు కృషి చేసి దేవాలయానికి పూర్వ వైభవం తీసుకొస్తామని అన్నారు.గతంలో భక్తుల సౌకర్యార్థం తాండూర్ గ్రామం నుంచి ఆలయం వరకు సిసి రోడ్డును నిర్మించామని,త్వరలో మరుగుదొడ్లు దేవాలయనికి మౌలిక వసతులను కల్పిస్తామని అన్నారు. ఈ దేవాలయాన్ని పుణ్యక్షేత్రంగా తీర్చిదిద్దాలనేదే నా కోరిక అన్నారు.ఈ అభివృద్ధి కోసం నిరంతరం పాటు పడుతున్న ఆలయ కమిటీ సభ్యులకు, మండల నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఆలయాన్ని దర్శించుకున్న ఎమ్మెల్యేకు ఆలయ కమిటీ సభ్యులు శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు శ్రీధర్ గౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి దీవిటి కిష్టయ్య, క్రమశిక్షణ కమిటీ సభ్యులు రాంచంద్రరెడ్డి, మైనారిటీ అధ్యక్షులు ఇమాం,ఎల్లారెడ్డి నియోజకవర్గం యూత్ ఉపాధ్యక్షులు గులాం హుస్సేన్, మండల యూత్ అధ్యక్షులు శ్రీరామ్ గౌడ్ నాయకులు సంజీవులు, మధు, రవిగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్యవైశ్య సత్రంలో అభిషేకాలు

– ఆర్యవైశ్య సత్ర చైర్మన్ గంజి సతీష్ గుప్తా





**రామారెడ్డి ఫిబ్రవరి 26 (ప్రజా జ్యోతి)** రామారెడ్డి మండల కేంద్రంలోని ఆర్యవైశ్య నిత్య అన్నదాన సత్రంలో మహాశివరాత్రి సందర్భంగా శివునికి మరియు అమ్మవారికి మహా అభిషేక కార్యక్రమాన్ని నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు గంజి సతీష్ గుప్త ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో



కార్యదర్శి రాజశేఖర్, ఉపాధ్యక్షులు లక్ష్మి రాజ్యం, కోశాధికారి ఉప్పల రమేష్,ఉప కార్యదర్శి ఆర్యవైశ్య జిల్లా మహాసభ రాజకీయ విభాగం ఎక్స్క్యూటివ్ అధ్యక్షులు పడిగెల శ్రీనివాస్, రామారెడ్డి మాజీ సర్పంచ్ శైలజ శ్రీనివాస్, సత్రం మేనేజర్ అరవింద్, అశోక్,రామారెడ్డి పురోహితులు నాగరాజు శర్మ, నాగరాజు, భాను తదితరులు పాల్గొనడం జరిగింది.

# చికిత్స పొందుతున్న చిన్నారులకు ఆర్థిక సహాయం అందజేత



**రామారెడ్డి ఫిబ్రవరి 26 (ప్రజా జ్యోతి)** రామారెడ్డి మండలం రెడ్డిపేట స్కూల్ తండాకు చెందిన ఇద్దరు అక్క చెల్లెలు పురుగుల మందు తాగి ఎల్లారెడ్డిపేట్ ఆసుపత్రి లో చికిత్స పొందుతునట్లు వారి కుటుంబ ఆర్థిక పరిస్థితి పేదరికం ఉండటం ఈ విషయం గత ఆరు రోజుల క్రితం జరిగింది. వారి కుటుంబనికి రాష్ట్ర సలహాదారులు షబ్బీర్ అలీ 5000/- రూపాయలు, జడ్పీటీసీ నారెడ్డి మోహన్ రెడ్డి 5000/- రూపాయలు అలాగే మాజీ ఎంపీటీసీ చందర్, మాజీ సర్పంచ్ రెడ్డి నాయక్, రామారెడ్డి ఎస్టి సెల్ అధ్యక్షులు బోజూనాయక్, తిరుపతి 12000/- రూపాయలు ఆర్థిక సహాయం చేయడం జరిగింది. రాజు నాయక్, సర్య, మోహన్, రెడ్డి తదితరులు గీ పాల్గొన్నారు.

# రాజరాజేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు







**రామారెడ్డి ఫిబ్రవరి 26 (ప్రజా జ్యోతి)** రామరెడ్డి మండలంలోని గొల్లపల్లి గ్రామంలో ఘనంగా మహా శివరాత్రి సందర్భంగా శ్రీ రాజా రాజేశ్వర స్వామి కి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సంవత్సరము ప్రజలందరూ ఆయు ఆరోగ్యాలతో ప్రజలందరూ బాగుండాలని స్వామి వారికి మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం తీర్థ ప్రసాదాలు స్వీకరించి స్వామి వారిని రాజా రాజేశ్వర గుడి నుండి గ్రామ ప్రధాన వీధుల గుండా హనుమాన్ గుడి దాకా స్వామి వారిని పల్లకిలో సామీ వారికి పూజలు నిర్వహించి భక్తిశ్రద్ధలతో భజన కార్యక్రమాలతో స్వామి వారికి భజన భక్త మహాజనులందరు పాల్గొన్నారు. గ్రామంలోని ప్రతి ఒక్కరికి స్వామివారి ఆశీస్సులు ఉండాలని గ్రామ మాజీ సర్పంచ్ లావణ్య మల్లేష్ కోరారు. ఈ యొక్క స్వామివారి సేవలో బిఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు రెడ్డి మల్లేష్, గ్రామ ప్రజలు తదితరులు శ్రీ రాజా రాజేశ్వర స్వామి,శ్రీ ఆంజనేయస్వామి కృపకటాక్షములు గ్రామస్తులపై ఉండాలని కోరారు. గ్రామ భజన భక్తులు, గ్రామ పెద్దలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించిన ఆర్డీవో



**నాగిరెడ్డి పేట్, ఫిబ్రవరి26 (ప్రజాజ్యోతి):** పట్టభద్రులు, ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాన్ని బుధవారం ఎల్లారెడ్డి ఆర్డీవో మన్నే ప్రభాకర్ సందర్శించి పరిశీలించారు.ఈ సందర్భంగా పోలింగ్ కేంద్రంలోని వసతులను గురించి తహశీల్దార్ శ్రీనివాస్ రావును అడిగి తెలుసుకున్నారు.ఆర్డీవో మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా ప్రశాంత వాతావరణంలో పారదర్శకంగా ఎన్నికల ప్రక్రియ కొనసాగేలా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. ఎల్లారెడ్డి నియోజకవర్గంలో పట్టభద్రులు ఓటర్లు 2655,ఉపాధ్యాయ ఓటర్లు 163 మంది ఉన్నారని 08 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు.

# నీలకంఠేశ్వర ఆలయంలో వైభవంగా శివపార్వతుల కళ్యాణ మహోత్సవం

– పాల్గొన్న ఎమ్మెల్యే మదన్మోహన్





**ఎల్లారెడ్డి ఫిబ్రవరి 26 (ప్రజా జ్యోతి)** మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని బుధవారం ఎల్లారెడ్డి మండలంలోని శ్రీ నీలకంఠేశ్వర ఆలయంలో శివపార్వతుల కళ్యాణ మహోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించారు. పెద్ద ఎత్తున భక్తులు హాజరై శివపార్వతుల కళ్యాణం కనుల పండువగా జరిగింది. పండితులు వేద మంత్రొచ్చరణల మధ్య కళ్యాణాన్ని జరిపించారు. ఉదయం మహాన్యాస పూర్వక రుద్రాభిషేకం, పంచసూక్తహోవనము నిర్వహించారు. మధ్యాహ్నం శివపార్వతుల కళ్యాణం జరిపించారు. కళ్యాణాన్ని తిలకించేందుకు భక్తులు అధిక సంఖ్యలు తరలివచ్చారు. భక్తులు శివపార్వతులకు ఒడి బియ్యం సమర్పించుకున్నారు.

**ప్రత్యేక పూజలు పాల్గొన్న ఎమ్మెల్యే**

మహాశివరాత్రి ని పురస్కరించుకొని నీలకంఠ ఆలయంలో ఎల్లారెడ్డి స్థానిక ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు ప్రత్యేక పూజలు చేసి శివపార్వతుల కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్నారు. పరమశివుడి అనుగ్రహంతో ప్రజలను క్షేమంగా ఉండాలని ఎమ్మెల్యే అన్నారు. అనంతరం ఆలయంలో పార్టీ నాయకులు ప్రజాప్రతినిధులతో కలిసి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కురుమ సాయిబాబా, పట్టణ అధ్యక్షులు వినోద్ గౌడ్, సొసైటీ వైస్ చైర్మన్ ప్రశాంత్ గౌడ్, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పట్టబద్రులందరూ నరేందర్ రెడ్డికే పట్టం కడతారు

– కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు రాజీవ్ కుమార్



**తాడ్వాయి ఫిబ్రవరి 26 ప్రజా జ్యోతి** ఉమ్మడి నిజామాబాద్, అదిలాబాద్, కరీంనగర్‌ల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో నరేందర్ రెడ్డి కి పట్టం కడతారని తాడ్వాయి మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు రాజీవ్ కుమార్ దీమా వ్యక్తం చేశారు. పట్టభద్రులు అందరూ విద్యావేత్త, ఎంతోమంది పేద విద్యార్థులకు విద్యాదానం చేసిన సేవకుడు ఉట్కూరు నరేందర్ రెడ్డి కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి ఎమ్మెల్సీగా పట్టం కడతారని అది విద్యావంతులుగా ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. గత ప్రభుత్వం టీఎస్పీఎస్సీ నిర్వీర్యం చేస్తే రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రక్షాళన చేసి ఉద్యోగాలు ఇచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందని, ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి సరైన సమయంలో జీతాలు కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తుందని, ఎంతోమంది పేద విద్యార్థులు ఉన్నత చదువులు చదువుకొని మంచి స్థాయికి ఎదగాలని ఉద్దేశంతో ఫీజు రియంబర్స్మెంట్ ను తీసుకువచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీ దేనని, స్కిల్ డెవలప్మెంట్ , స్పోర్ట్స్ యూనివర్సిటీలను ఏర్పాటు చేసి ఇంటిగ్రేటెడ్ స్కూళ్లను ఏర్పాటు చేస్తూ విద్యాభివృద్ధికి కృషి చేస్తుందని విద్యార్థులు యువత ఉపాధి భవిష్యత్తు పట్ల చిత్తశుద్ధి కలిగిన ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్మోహన్ నేతృత్వంలో ఎల్లారెడ్డి నియోజకవర్గం ముందు అడుగు వేయడానికి ఈ గెలుపు తోడ్పడుతుంది కాబట్టి ప్రతి ఒక్క గ్రాడ్యుయేట్ ఓటరు మొదటి ప్రాధాన్యత ఓటుగా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన ఉట్కూరి నరేందర్ రెడ్డికి వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.

# పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించిన సబ్ కలెక్టర్ కిరణ్మయి



**ప్రజా జ్యోతి జుక్కల్ ఆర్సీ ఫిబ్రవరి 26** పట్టభద్రులు,ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి పెద్ద కొడపగల్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాన్ని బుధవారం బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి సందర్శించి పరిశీలించారు.ఈ సందర్భంగా పోలింగ్ కేంద్రంలోని వసతులను గురించి తహశీల్దార్ దశరథ్ ను అడిగి తెలుసుకున్నారు. ఎన్నికల సమయంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా ప్రశాంత వాతావరణంలో పారదర్శకంగా ఎన్నికల ప్రక్రియ కొనసాగేలా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ దశరథ్, ఎస్సై మహేందర్, ఆర్ఐ అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఉపవాసం ప్రత్యేకత..!

– ఉపవాసం అనగా ఏమి..?
– ఆర్ రామ్మూర్తి



**రామారెడ్డి ఫిబ్రవరి 26 (ప్రజా జ్యోతి)** ఏమి తినకుండా కేవలం మంచినీరు తాగి ఉండటమే ఉపవాసం దీర్ఘ ఉపవాసం చేయువారు రసాహారము తీసికొనవలెను. కొందరు దేవునికి ఒకపొద్దు ఉంటున్నాం అని ఆ తరువాత అరడజను అరటిపళ్ళు,10 ఇడ్లిలు, అరకిలో ఉప్మా లాగించేస్తారు. అన్నం మాత్రం తినరు. బహుశా వారి దృష్టిలో ఇదో రకం ఉపవాసం కావొచ్చు. కాని అలా చేయడం ఉపవాసం అనిపించుకోదు.

**ఉపవాసం చేయడం వలన ముఖ్య ఉపయోగం..!**

శరీరంలోని మాలిన్యాలను బహిష్కరింపచేసి వ్యాధి నిర్మూలనం అవుతుంది. పొట్ట, కన్ను, వ్రణములు, జ్వరములు, జలుబు మొదలగు వ్యాదులను కనీసం 5 రోజులపాటు ఉపవాసం చేసి వ్యాధి తగ్గించుకోవచ్చు. ఏ వ్యాధిలోనైనా ఉపవాసం చేయుట వలన వ్యాధి తొందరగాతగ్గించుకోవచ్చు. లేనిచో ఒకపూట ఉపవాసం ఉండి తరువాత ఆ వ్యాధికి సంబంధించిన పథ్యకరమైన ఆహారం తీసుకోవచ్చు.

**ఉపవాసంలో నాలుగు రకాలు ఉన్నాయి..!**

1 – నిర్జలోపవాసం. 2 – జలోపవాసం.
3 – రసోపవాసం. 4 – ఫలోపవాసం.

**1. నిర్జలోపవాసం...!**

మంచినీరు కూడా ముట్టకుండా చేయు ఉపవాసమును 'నిర్జలోపవాసం' అంటారు. ఈ ఉపవాసం ముఖ్యంగా శరీరంలో నీరు ఎక్కువ చేరినప్పుడు అనగా శరీరం వాచినప్పుడు రెండు లేదా మూడు దినములు ఈ ఉపవాసం చేయవలెను. మూడురోజులకు మించి ఈ ఉపవాసం చేయరాదు.

**2. జలోపవాసం..!**

కేవలం మంచినీరు మాత్రమే తాగి చేయు ఉపవాసమును 'జలోపవాసం' అందురు. దీనిని మూడురోజుల నుంచి ఏడు రోజుల వరకు మాత్రమే చేయవలెను. అంతకు మించి చేయరాదు. శరీరంలో మాలిన్యాలు అధికంగా చేరి ఏ రసాహారమును కూడా జీర్ణం చేసుకోలేని పరిస్థితులు ఉన్నప్పుడు కేవలం మంచినీరు తాగించి ఉపవాసం చేయించవలెను. అనగా సుమారు రెండులీటర్లు మంచినీరు త్రాగించవలెను.

**3. రసోపవాసం**

ఈ రసోపవాసమును సాధారణంగా ప్రకృతి చికిత్సాలయాల్లో రసోపవాసం చేయిస్తారు. కేవలం పండ్లరసాలతో చేయు ఉపవాసమును 'రసోపవాసం' అంటారు. ఈ ఉపవాసం వారం రోజులు మొదలుకుని నెలరోజులు వరకు కూడా చేయవచ్చు. రసోపవాసంలో ముఖ్యంగా నిమ్మరసం, పలుచని నారింజరసం, బత్తాయిరసం, కమలారసం, తేనెనీరు, కొబ్బరినీరు, బార్లినీరు మొదలగునవి రోజుకు మూడుసార్లు నుండి అయిదుసార్లు లోపలికి తీసుకోవచ్చు.

**4. ఫలోపవాసం..!**

ఉపవాసం చేయలేనివారు ఫలోపవాసం చేయవచ్చు. కేవలం రసము నిండిన ఫలములు మాత్రమే ఆహారంగా తీసికొనవలెను. అరటిపండు తీసుకోకూడదు. ఎక్కువ బత్తాయి, నారింజ, కమలా, ద్రాక్షా, అనాస, దానిమ్మ, మామిడి, పుచ్ఛ మొదలగు పండ్లు తినవచ్చు.

**ఉపవాసం చేయుట వలన..!**

వివిధ అవయవాలలో కలుగు మార్పులు,జీర్ణక్రియకు మంచి విశ్రాంతి లభించి అజీర్ణం తొలగిపోయి ఆకలివృద్ధి అగును.మలాశయంలో మురికి బహిష్కరింపబడి అజీర్ణం తొలగించబడి క్రిములను, బాక్టీరియా నాశనం చేయబడును.మూత్రపిండాలలోని విషపదార్థాలు, రాళ్లు బహిష్కరింపబడును. ఊపిరితిత్తులలోని నంజు, నీరు బహిష్కరించబడి ఆయాసం నివారించబడును. శ్వాసక్రియ చక్కగా జరుగును.గుండెచుట్టు, లోపల చేరిన కొవ్వు, నీరు తగ్గి గుండె చక్కగా కొట్టుకొనును. గుండెజబ్బులలో రసోపవాసం మంచిది.లివర్ మరియు స్ప్లీన్ ఆహారం జీర్ణం అగుటకు ఇవి చక్కగా పనిచేయాలి. ఈ ఉపవాసం చేయుట వలన వీటికి విశ్రాంతి దొరుకును . వాటిలోని మాలిన్యం తొలగించబడి జీర్ణక్రియ వృద్ధి అగును.శరీరంలో రక్తప్రసారం చురుకుగా ఉండును. ఉపవాసం చేయుట వలన రక్తదోషములు నివారించబడును. తిమ్మిర్లు, మంటలు , నొప్పులు కూడా తగ్గును.కీళ్లలో పేరుకుపోయిన కొవ్వు, నీరు, మాంసము వంటి మాలిన్యాలు తొలగించబడి వ్యాధి నివారణ అగును.చర్మం కాంతివంతం అగును. చర్మవ్యాధులు హరించును . శరీరానికి చక్కటిరంగు వచ్చును.

**ఉపవాసం చేయకూడని వారు..!**

చాలా బలహీనంగా ఉన్నవారు, గుండెజబ్బులు కలవారు, బాలురకు, వృద్దులకు గర్భిణీస్త్రీలకు, బాలింతలకు, క్షయ మరియు రక్తహీనత కలిగిన రోగులు, మధుమేహంతో ఉన్నవారికి ఎక్కువ రోజులు ఉపవాసం చేయకూడదు.

**ఉపవాసం చేయదగిన వారు..!**

స్థూలకాయులు, ఉబ్బసం, సంధివాతం, రక్తపుపోటు, చర్మవ్యాధులు మొదలగు దీర్ఘకాలిక రోగులకు ఉపవాసం చేయుట మంచిది.ఉపవాసం ముగించిన వెంటనే ఘనాహారం తీసుకోకూడదు. ఉపవాసం తరువాత ఎక్కువ ఆహారం తీసుకొకూడదు. క్రమేపి ఆహారాన్ని పెంచుకుంటూ రావలెను. కారం, మసాలా పదార్థాలు, పిండివంటలు పచ్చళ్ళు తినకూడదు. అలా తీసుకున్నచో విరేచనాలు, వాంతులు, కడుపులో మంట, నొప్పి కలుగును. కావున భక్తితో ఉపవాసం ఉండేవారు తగు జాగ్రత్తగా నియమ నిబంధనలతో శరీరానికి తగినంత సమయం కేటాయించడానికి ప్రయత్నించాలి.

## మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా పలు దేవాలయాలను దర్శించుకున్న డా.సిద్ధం.ఉజ్వల్ రెడ్డి

* కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు డా.సిద్ధం.ఉజ్వల్ రెడ్డి



**జహీరాబాద్, ఫిబ్రవరి 26( ప్రజా జ్యోతి న్యూస్ )** మహా శివరాత్రి సందర్భంగా జహీరాబాద్ నియోజకవర్గంలోని కేతకీ సంగమేశ్వర దేవాలయం(ఝరాసంఘం), సోమేశ్వర ఆలయం (గడివిధి), శివాలయం (శాంతి నగర్), సిద్దేశ్వర దేవస్థానం (అల్గోల్ రోడ్డు) బుధవారం రోజున కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు డా.సిద్దం.ఉజ్వల్ రెడ్డి సందర్శించి మహాశివుడిని దర్శించుకుని స్వామి వారికి అభిషేకాలు చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయ అర్చకులు కమిటీ సభ్యులు స్వామి వారి తీర్థ ప్రసాదాలను వారికి అందజేసి శాలువాతో సన్మానించారు. వారితో పాటు ఈ కార్యక్రమాల్లో సిడిసి చైర్మన్ ముబీన్, మాజీ మున్సిపల్ చైర్మన్ మంకాల్ సుభాష్,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు హన్మంత్ రావు పాటిల్, పి. నర్సింహారెడ్డి, నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ యంపిటిసి లు, మాజీ సర్పంచ్ లు,మాజీ కౌన్సిలర్లు, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ, జిల్లా, రాష్ట్ర నాయకులు మరియు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ కేతకీ సంగమేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు

* నిర్వహించిన ఎమ్మెల్యే డిసిఎంఎస్ చైర్మన్



**జహీరాబాద్, ఫిబ్రవరి 26( ప్రజా జ్యోతి న్యూస్ )** ఝరాసంగం మండల కేంద్రంలో దక్షిణ కాశీగా ప్రసిద్ధి చెందిన శ్రీ కేతకీ సంగమేశ్వర స్వామి వారి ఆలయంలో మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్క రించుకొని శాసనసభ్యులు శ్రీ కొనింటి మాణిక్ రావు డిసిఎంఎస్ చైర్మన్ శివకుమార్ ప్రత్యేక పూజలు నిర్వ హించారు. ఈ కార్యక్రమంలో మాజి మార్కెట్ చైర్మన్ గుండప్ప ,మాజి ఆత్మ చైర్మన్ విజయ్ కుమార్, ఝరసంఘం మండల పార్టీ అధ్యక్షులు వెంకటేశం ,మొగుడంపల్లి మండల పార్టీ అధ్యక్షులు సంజీవ్ రెడ్డి, ఝరసంఘం మాజి ఎంపీపీ బొగ్గుల సంగమేశ్వర్, సీనియర్ నాయ కులు నామ రవికిరణ్, కేతకీ సంగమేశ్వర స్వామి ఆలయ మాజి చైర్మన్ నర్సింహ గౌడ్, పట్టణ అధ్యక్షులు ఏజాస్ బాబా, నాయకులు ప్రభు పటేల్ ప్రవీణ్ పాటిల్, విజయ్ రాథోడ్, శివశంకర్ తదితరులు పాల్గొన్నారు.

## దత్తగిరిలో రుద్ర యజ్ఞం



**జహీరాబాద్, ఫిబ్రవరి 26( ప్రజా జ్యోతి న్యూస్)** సంగారెడ్డి జిల్లా నియోజకవర్గ లోని ఝరాసంగం మండలంలోని ఆధ్యాత్మిక క్షేత్రమైన బర్దిపూర్ శ్రీ దత్తగిరి మహారాజ్ ఆశ్రమంలో బుధవారం మహా శివరాత్రి సందర్భంగా మంగళవారం 12 జ్యోతిర్లింగాల ఆలయంలో గణపతి పూజ, గోపూజ, రుద్ర యజ్ఞం ప్రారంభించారు. వైదిక పాఠశాల విద్యార్థులు, అర్చకులు వేద మంత్రాల మధ్య బర్దిపూర్ ఆలయ పరిసరాలు శివ నామస్మరణతో మార్మోగింది.

## భవాని మాతాలయంలో పూజలు చేసిన కాంగ్రెస్ నేతలు



**జహీరాబాద్, ఫిబ్రవరి 25 ( ప్రజా జ్యోతి న్యూస్ )** పట్టణంలోని 65వ నెంబరు జాతీయ రహదారి పక్కన, మొగుడంపల్లి చౌరస్తా వద్ద గల భవాని మాతాలయంలో మంగళవారంనాడు సాయంత్రం స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రత్యేక పూజలు చేశారు. వారు ఆలయానికి పూజలు చేయడానికి వచ్చిన సందర్భం గా ఆలయ కమిటీ నిర్వాహకుడు రాజు పూజారి శాలువాలతో పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మంకాల్ సుభాష్ గుప్తా, డాక్టరు సిద్ధం ఉజ్వల్ రెడ్డి, సిడిసి ఛైర్మెన్ ఎంఏ మూబీన్, పార్టీ నాయకులు పి. నరసింహా రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ పోలింగ్ కు సర్వం సిద్ధం

**వెల్దుర్తి (ప్రజా జ్యోతి) ఫిబ్రవరి 26.** గురువారం నిర్వహించబోయే ఎమ్మెల్సీ ఎన్నికల కోసం వెల్దుర్తి మండల కేంద్రంలో పోలింగ్ ఏర్పాటు చేశామని ఎమ్మార్వో కృష్ణ తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ వెల్దుర్తి ఉన్నత పాఠశాలలో 439వ పోలింగ్ స్టేషన్ ఏర్పాటు చేశామన్నారు. మొత్తం గ్రాడ్యుయేట్ ఓటర్ల సంఖ్య 341 ఉండగా, ఇందులో 256 మంది పురుషులు, 86 మంది మహిళలు ఉన్నారని, అలాగే ఉపాధ్యాయ ఓటర్ల సంఖ్య 20 గా ఉందని, ఇందులో 14 మంది పురుషులు 6 మంది స్త్రీలు ఉన్నారని ఈ సందర్భంగా ఆయన తెలిపారు.

# వన దుర్గమ్మ చల్లంగా చూడమ్మా

* అంగరంగ వైభవంగా ఏడుపాయల జాతర ప్రారంభం
* అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించిన మంత్రి దామోదర్ రాజనర్సింహ
* పూర్ణకుంభంతో మంత్రికి ఘన స్వాగతం



**మెదక్ ప్రతినిధి (ప్రజాజ్యోతి )26 ఫిబ్రవరి-25,** ప్రసిద్ధ పుణ్యక్షేత్రం ఏడుపాయల మహాశివరాత్రి జాతర సందర్భంగా వనదుర్గభవాని మాతకు రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ పట్టు వస్త్రాలు సమర్పించారు.ఈ సందర్భంగా ఆయనకు పూర్ణకుంభంతో ఆలయ అర్చకులు, ఆలయ ఈవో చంద్ర శేఖర్ ఘన స్వాగతం పలికారు. మంజీరా నది పాయలలో ఏర్పాటుచేసిన శివుడు, లింగం, గోవుల భారీ సెట్టింగ్. వద్ద మంత్రి దామోదర్ రాజనర్సింహ ప్రత్యేక పూజలు నిర్వహించి జాతరకు శ్రీకారం చుట్టారు. భక్తుల సౌకర్యార్థం ఎర్పాటు చేసిన ఉచిత ఆర్టీసీ బస్సును మంత్రి ప్రారంభించారు. రాష్ట్ర ప్రజలు ఆయురారోగ్యాలతో, పాడిపంటలతో, సుభిక్షంగా ఉండాలని అమ్మవారిని మొక్కుకున్నట్లు మంత్రి గారు తెలిపారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మెదక్ జిల్లా ఏడుపాయల వనదుర్గ అమ్మవారి వైభవంగా మహా శివరాత్రి ఉత్సవాలు.. ఘనంగా నిర్వహిస్తున్నట్లు వివరించారు. నేడు అమ్మవారి ఆలయంలో శివరాత్రి జాగారాలు, పూజలు రాష్ట్రవ్యాప్తంగా వేలాదిగా తరలివచ్చిన భక్తులు ఏడుపాయల వనదుర్గ అమ్మవారి ఆలయంలో మహాశివరాత్రి జాతర ఉత్సవాలు బుధవారం ప్రారంభమయ్యాయి అని తెలిపారు. భక్తులు మెచ్చే కోరిన కోరికలు తీర్చే దేవతగా పిలవబడే వనదుర్గ అమ్మవారి జాతరకు రాష్ట్ర వ్యాప్తంగా వేలాది మంది పిల్లాపాపలతో జాతరకు తరలిరావడంతో ఆలయ పరిసరాలు కిక్కిరిసిపోతాయని అని అన్నారు. నేడు వనదుర్గ అమ్మవారి ఆలయంలో మహాశివరాత్రి సందర్భంగా ప్రత్యేక పూజలు, జాగారాలు ఉండేందుకు భక్తులు చేరుకున్నారని వివరించారు. వీరంతా వనదుర్గ గుడి ప్రదేశంలో ఏర్పాటు చేసిన చలువ పందిళ్ల కింద బస చేశారు. తాగునీరు, మరుగుదొడ్లు, బస్సులు, విద్యుత్ దీపాలతో అలంకరణ, భక్తులకు త్వరగా దర్శనం కల్గించేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేశామన్నారు. ఈ క్రమంలో ఏడుపాయల్లో భక్తుల రద్దీ నెలకొంది. అని చెప్పారు. జాతర సందర్భంగా వనదుర్గా భవాని మాత ప్రధాన ఆలయాన్ని, మండపాన్ని, ధ్వజస్తంభాన్ని రంగు రంగుల పువ్వులతో శోభాయమానంగా అలంకరించాలన్నారు. ఏడుపాయల మహా జాతర ప్రధానంగా మూడు రోజులు జరుగుతుంది. నేడు మహాశివరాత్రి, రెండో రోజు జాతర వేడుకల్లో ప్రధాన ఘట్టమైన బండ్ల బోనాలు ఊరేగింపు, మూడో రోజు ఆదివారం రథోత్సవం ఉంటాయన్నారు.ఈ మేరకు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఉండేందుకు గాను కలెక్టర్ నేతృత్వంలో సంబంధిత ప్రభుత్వ శాఖల ఆధ్వర్యంలో అవసరమైన అన్ని ఏర్పాట్లు చేశామని తెలిపారు. తాగునీటి వసతి, టాయిలెట్లు, బస్సులు, హెల్త్ క్యాంప్లు, గజ ఈతగాళ్లు ఇలా అన్ని జాగ్రత్తలు తీసుకున్నాంమని పేర్కొన్నారు..ఈ కార్యక్రమంలో ఆలయ కార్య నిర్వహణ అధికారి చంద్రశేఖర్, గ్రంధాలయ సంస్థ చైర్మన్ సుహాసిని రెడ్డి, జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ రాజిరెడ్డి , పిసిసి ప్రతినిధి చౌదరి సుప్రభాతరావు, మండల పార్టీ అధ్యక్షులు మల్లేష్ గౌడ్, ప్రభాకర్ రెడ్డి,ప్రజా ప్రతినిధులు, ఆలయ అధికారులు సూర్య శ్రీనివాస్, ప్రతాప్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.

## శివరాత్రి.. వైభవం.. కేతకీకి పోటెత్తిన భక్తులు



**జహీరాబాద్, ఫిబ్రవరి 26( ప్రజా జ్యోతి న్యూస్ )** ఝరాసంగం మహాశివరాత్రిని పురస్కరించుకుని జిల్లాలోని శైవక్షేత్రాలు ఆధ్యాత్మిక శోభన సంతరించుకున్నాయి. నది స్నానాలు ఆచరించి శివయ్యకు ప్రత్యేక పూజలు అర్చనలు చేసి మొక్కులు చెల్లించుకుంటున్నారు. అష్ట తీర్థాల నిలయం దక్షిణ కాశిగా ప్రసిద్ధి చెందిన ఝరాసంగం కేతకి సంగమేశ్వర దేవాలయం లో నవాహ్నిక బ్రహ్మో కన్నుల పండువగా కొనసాగుతున్నాయి. బుధవారం మహాశివరాత్రి సందర్భంగా తెల్లవారు జాము నుంచే భక్తులు ఆలయానికి భారీగా పోటెత్తారు. స్వామి వారి ధర్మ దర్శనానికి 5 గంటల సమయం పడుతోంది. శ్రీ పార్వతీ సమేత సంగమేశ్వర స్వామి వారికి సుప్రభాత సేవ, మేల్కొల్పు సేవ, మహా రుద్రాభిషేకం, మహా మంగళహారతి నిర్వహించిన అనంతరం ఉదయం 1:5 నిమిషాల నుంచి భక్తులకు ప్రవేశాన్ని దర్శనాన్ని అనుమతించారు. తెలుగు రాష్ట్రాల నుంచి కాకుండా కర్ణాటక, మహారాష్ట్ర, భక్తులు భారీగా తరలివచ్చారు. జహీరాబాద్, కర్ణాటక బీదర్, నారాయణ ఖేడ్, తదితర ప్రాంతాల నుంచి భక్తులు పాదయాత్రగా వస్తున్నారు. ముందుగా భక్తులు అమృత గుండంలో స్నానాలు ఆచరించి స్వామి వారి దర్శనానికి క్యూ లైన్ లలో బార్లులు తీరారు. కేతకి ఆలయ పరిసరాలు ఓం నమశ్శివాయ పంచాక్షరి మంత్రాలతో ప్రతిధ్వనిస్తోంది. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా దేవాదాయ ధర్మాదాయ శాఖ, పోలీసు, రెవెన్యూ, జిల్లా కలెక్టర్ వల్లూరి క్రాంతి ఆదేశాలతో ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారు.

### ఆలయంలో ప్రముఖుల పూజలు

మహాశివరాత్రి పురస్కరించుకొని కేతకి సంగమేశ్వర స్వామి దేవాలయంలో జిల్లా న్యాయమూర్తి భవాని చంద్ర స్వామి వారి దర్శించుకుని మొక్కులు చెల్లించు కున్నారు. అదేవిధంగా జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్ రావు, డిసిఎంఎస్ చైర్మన్ శివకుమార్, మాజీ జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు బీబీ పాటిల్, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు నీలం మధు ముదిరాజ్, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉజ్వల్ రెడ్డి, హనుమంత రావు పాటిల్, తదితరులు ఇప్పటికే స్వామివారి దర్శిస్తున్నారు.

## కురుమల అన్ని రంగాల్లో ముందుండాలి

* ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య
* కురుమ సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ



**చేర్యాల, ఫిబ్రవరి 26 (ప్రజాజ్యోతి):** కురుమల అన్ని రంగాల్లో ముందుండాలని ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య అన్నారు. సిద్ధులగుట్ట దేవాలయం ఆవరణలో కురుమ సంఘం 2025 క్యాలెండర్ ను ఆయన ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కురుమలు రాజకీయంగా, ఆర్థికంగా, సామాజికంగా విద్య పరంగా అన్ని రంగాలలో ముందుకు సాగుతూ ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. కురుమల సమస్యలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి కురుమల అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తామని అన్నారు.

ఈకార్యక్రమంలో జనగామ మార్కెట్ కమిటీ చైర్మన్ భా నుక శివరాజ్, చేర్యాల మార్కెట్ కమిటీ చైర్మన్ నల్లనాగుల శ్వేత-వెంకన్న, సిద్దిపేట జిల్లా కురుమ సంఘం ప్రధాన కార్యదర్శి అందే నాని కురుమ, రాష్ట్ర నాయకులు అందే బీరన్న, అందె అశోక్, జంగిలి యాదగిరి, మీస సత్యనారాయణ, సూర్ణ శ్రీశైలం, కామల్ల అనిల్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ బండారి కనకయ్య, సూర్న శ్రీకాంత్, మీస పార్వతి-సత్యనారాయణ, గౌండ్ల శ్రీనివాస్, చిగుళ్ల రాములు, కడారి నవీన్, రాజు, మల్లేశం, మండల నాయకులు పాల్గొన్నారు.

## కైలాసగిరి శివాలయంలో మహా శివరాత్రి పూజ వేడుకలు



**జహీరాబాద్, ఫిబ్రవరి 26( ప్రజా జ్యోతి న్యూస్ )** సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ మున్సిపల్ పరిధిలోని శ్రీ కైలాసగిరి శివాలయంలో భక్తులు బోలా శంకరుని దర్శించుకోవడానికి భక్తులు ఉదయం నుండి బారులు తీరారు. ఒక్క జహీరాబాద్ ప్రాంతం ఉండే కాకుండా వివిధ గ్రామాల నుండి భక్తులు వచ్చి శివుని దర్శించుకున్నారు. కైలాసగిరి శివాలయంలో ఉదయం నుండి పరమేశ్వరునికి అభిషేకాలు రుద్రాభిషేకం పత్రిచే అలంకరించి భక్తులు పూజలు చేశారు. అనంతరం భక్తులు వారి కోరికలు, మొక్కులు నెరవేర్చుకున్నారు. కైలాసగిరి శివాలయంలో జహీరాబాద్ శాసనసభ్యులు మాణిక్ రావు, మాజీ ఎంపీ బీపీ పాటిల్ ఆ పరమేశ్వరుని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వ హించారు. ఈ కార్యక్రమంలో ఆలయ పూజారులు గణేష్ స్వామి నందు స్వామి భక్తులు పాల్గొన్నారు.

## ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఆనందంగా ఉండాలి

* మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు

**చిన్నకోడూర్ , ఫిబ్రవరి 26 (ప్రజాజ్యోతి):** మండలపరిధిమాచాపూర్.సాలాంద్రి గ్రామంలోని మహా శివరాత్రి సందర్భంగా స్వామివారిని దర్శనం చేసుకున్న. మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని దేవుని కోరుకుంటున్నామన్నారు. గత ప్రభుత్వంలోని శివాలయానికి 50 లక్షల రూపాయలు మంజూరు చేశామని అన్నారు. త్వరలో పనులు ప్రారంభం చేసేలా కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు కామిని శ్రీనివాస్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు,గ్రామాలమాజీసర్పంచులు,మాజీఎంపిటిసిలుతదితరులుపాల్గొన్నారు



## దరువు అంజన్న మతృమూర్తి మృతి

విచారం వ్యక్తం చేసిన గ్రామస్తులు



**రాయపోల్, ఫిబ్రవరి 26 ప్రజా జ్యోతి,** రాయపోల్ మండల కేంద్రనికి చెందిన ప్రముఖ గాయకులు కళాకారుడు కమ్మరి అంజయ్య అలియాస్ దరువు అంజన్న మతృమూర్తి కమ్మరి లల్లితమ్మ ఆనారగ్యోంతో బుధవారం మృతి చెందడంతో ఆమె స్వగ్రామైన రాయపోల్ మండల కేంద్రంలోని ప్రజలు తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ఎన్నో సంవత్సరాల నుంచి ఆమె బిడీలు చేస్తు పిల్లలను మంచిగా చదివిపించి మంచి పేరుతేచ్చుకుంది. గ్రామంలో అందరితో కలగోలుపుగా ఉంటూ లల్లితమ్మ అనరోగ్యంతో బాధపడతు శివరాత్రి పండుగా రోజున మృతి చెందడం. పట్ల రాయపోల్ గ్రామస్తులు విచారం వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం ఆమె కుమారుడు హైదరాబాద్లో ఉండడంతో ఆమె కుడా అక్కడనే ఉంటున్నారు. లల్లితమ్మ చివరి చూపులు చూసేందుకు రాయపోల్ గ్రామం నుంచి వెళ్లారు. కాగా దరువు అంజన్న మత్రుమూర్తి మృతి చెందడం పట్ల అతని మిత్రులు, 1994 సంవత్సరం పూర్వ విద్యార్థులు సంతపం వ్యక్తం చేశారు.



## ఘనంగా బండ్ల ఊరేగింపు

**మర్క్యూక్ , ఫిబ్రవరి 26( ప్రజాజ్యోతి )**మహాశివరాత్రి పర్వదినం పురస్కరించుకొని మండల పరిధిలోని చేబర్తి నర్సన్నపేట గ్రామాల మధ్యలో గల మల్లికార్జున స్వామి ఉత్సవాల్లో భాగంగా బుధవారం నర్సన్న పేట యాదవ సంఘం ఆధ్వర్యంలో రెండు గ్రామాల ఎడ్ల బండ్లు ట్రాక్టర్ల ఊరేగింపు కార్యక్రమం అంగరంగ వైభవంగా కొనసాగింది. ఉదయం నుంచి అధిక సంఖ్యలో జనం మల్లికార్జున స్వామి దర్శించుకున్నారు. నేడు 27 న గురువారం మల్లన్న స్వామి కళ్యాణం అగ్గి గుండాలు తొక్కుట నిర్వహించనున్నారు. అనంతపురం భక్తులకు మహా అన్నదాన కార్యక్రమం ఉంటుందని భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్నీ ఏర్పాట్లు చేసినట్లు ఉత్సవాల నిర్వాహకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి మంగమ్మ రామచంద్రం, యాదవ సంఘం అధ్యక్షుడు పెద్ద గొల్ల నర్సింలు యాదవ్, బాలయ్య, వెంకటేష్, నరసన్నపేట గ్రామ యాదవ సంఘం కుల పెద్దలు గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

## తిగుల్‌లో ఎడ్ల ఊరేగింపు



**జగదేవపూర్: ఫిబ్రవరి26(ప్రజాజ్యోతి)** మహ శివరాత్రి పర్వదినం సందర్భంగా జగదేవపూర్ మండల పరిధిలోని తిగుల్ గ్రామంలో పార్వతి పరమేశ్వర ఆలయంలో బుధవారం భక్తులు అమ్మ వారిని దర్శించుకుని పూజలు నిర్వహించారు. అలాగే శివలింగంకు పాలాభిషేకం చేసేందుకు పోటీ పడ్డారు. సాయంత్రం ఎడ్ల ఊరేగింపుతో అమ్మవారి కల్యాణోత్సవం కోసం చీరేశారు. ఆలయం చుట్టూ ఊరేగించారు. గురువారం అమ్మవారి కల్యాణోత్సవం, అగ్ని గుండాలు ఉంటాయని ఆలయ పూజరులు తెలిపారు. అలాగే జగదేవపూర్ లో మల్లన్న ఆలయంలో ఎడ్లబండ్ల ఊరేగింపు ఘనంగా నిర్వహించారు. దౌలాపూర్, ఇటిక్యాల, చాట్లపల్లి, మునిగడప, తిమ్మాపూర్, పీర్లపల్లి తదితర గ్రామాల్లో శివాలయాల్లో ఘనంగా శివరాత్రి ఉత్సవాలు నిర్వహించారు. భక్తులు ఉపవాస దీక్షలు చేపట్టి శివ నవస్మరణతో భక్తి పరవశం చేపట్టారు.

## కొమురవెల్లి మల్లికార్జున స్వామిని దర్శించుకున్న రిటైర్డ్ డిజిపి గోపీనాథ్ రెడ్డి



**చేర్యాల,ప్రజాజ్యోతి:** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రిటైర్డ్ డిజిపి గోపీనాథ్ రెడ్డి బుధవారం మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా కొమురవెల్లి శ్రీ మల్లికార్జున స్వామి నీ దర్శించుకుని అభిషేకం ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ దేవాలయానికి రావడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. వారి వెంట సీఐ శ్రీనివాస్ కొమురవెల్లి ఎస్ ఐ రాజు వారి వెంట ఉన్నారు ఆలయ అర్చకులు స్వామివారి ప్రసాదం అందజేశారు.



## ఘనంగా చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి జన్మదిన వేడుకలు

- అన్ని వర్గాలకోసం పరితపించే వ్యక్తి ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి
- బీజేపీ రంగారెడ్డి జిల్లా ఎస్సీమోర్చ కార్యవర్గ సభ్యుడు అంతంగారి నర్సింగ్ రావు



**మొయినాబాద్: ఫిబ్రవరి 26 (ప్రజా జ్యోతి) :** అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం పరితపించే వ్యక్తి ఎంపీ కొండా విశ్వేశ్వర్రెడ్డి అని బీజేపీ రంగారెడ్డి జిల్లా ఎస్సీమోర్చ కార్యవర్గ సభ్యుడు అంతంగారి నర్సింగ్ రావు పేర్కొన్నారు. చేవెళ్ల పార్లమెంటు సభ్యుడు కొండా విశ్వేశ్వర్ రెడ్డి జన్మదిన వేడుకలు బుధవారం సాయంత్రం ఘనంగా జరిగాయి. ఈ వేడుకల్లో మొయినాబాద్ బీజేపీ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బీజేపీ రంగారెడ్డి జిల్లా ఎస్సీమోర్చ కార్యవర్గ సభ్యుడు అంతంగారి నర్సింగ్ రావు మొయినాబాద్ మండల బీజేపీ నాయకులతో కలిసి ఎంపీతో కేక్ కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నర్సింగ్ రావు మాట్లాడుతూ కొండా విశ్వేశ్వర్ రెడ్డి అన్ని వర్గాల సంక్షేమానికి కృషి చేస్తున్నారని ఇలాంటి మంచి వ్యక్తి చేవెళ్ల ఎంపీగా ఉండడం చేవెళ్ల పార్లమెంటు నియోజకవర్గ ప్రజల అదృష్టమని నర్సింగ్ రావు తెలిపారు. ఎక్కడ సమస్య ఉన్న పరిష్కరించే కొండావిశ్వేశ్వర్ రెడ్డి ప్రజలకు సేవా చేసేంత శక్తి భగవంతుడు ఇవ్వాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీమోర్చ జిల్లా అధ్యక్షుడు బంటు జ్ఞానేశ్వర్, మండల పార్టీ అధ్యక్షుడు మదాపురం శ్రీకాంత్, అజీజ్ నగర్ గ్రామ పార్టీ అధ్యక్షుడు సంతోష్ చారి, శాబాద్ కిషన్ తదితరులు.

## సర్ సివి రామన్ ఎక్స్ లెన్స్ అవార్డు-25'కు ప్రొ.కుమార్ మొలుగారం



**ముషీరాబాద్, ఫిబ్రవరి 26 (ప్రజా జ్యోతి) :** జాతీయ విజ్ఞాన దినోత్సవం సందర్భంగా తెలంగాణ మేధావుల ఫోరం రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో ప్రముఖ అడ్మినిస్ట్రేటర్, సివిల్ ఇంజనీర్ నిపుణులు ఓయూ వైస్ చాన్సలర్ ప్రొ.కుమార్ మొలుగరం ఈ సం. సర్ సివి రామన్ ఎక్స్ లెన్సీ అవార్డు-25కు ఎంపిక చేసినట్టు తెలంగాణ మేధావుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు డా.రాజ్ నారాయణ్ ముదిరాజ్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆయన మాట్లాడుతూ ఈనెల 28న ఈ అవార్డును ఓయూ క్యాంపస్ లో ప్రధానం చేస్తారని తెలిపారు. ఓయూ నుండి బ్యాచిలర్ డిగ్రీ, జె.ఎన్.టి.యూ నుండి మాస్టర్స్ డిగ్రీ, ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ బొంబాయి నుండి డాక్టరేట్ పొందాడని పేర్కొన్నారు. 2018లో తెలంగాణ ప్రభుత్వం నుండి 'ఉత్తమ ఉపాధ్యాయ రాష్ట్ర అవార్డు', ఇన్స్టిట్యూషన్ ఆఫ్ ఇంజనీర్స్ ఇండియా, తెలంగాణ ప్రభుత్వం నుండి 'ఇయర్ 2018 ఇంజనీర్' అవార్డు, 2019లో స్మార్ట్ ఇన్ఫ్రా ట్రస్టీ ఆఫ్ ఇండియా ద్వారా విశ్వేశ్వరయ్య ఉత్తమ ఫ్యాకల్టీ అవార్డుతో సహా అనేక ప్రతిష్టాత్మక అవార్డులను అందుకున్నట్లు తెలిపారు.

## ఘనంగా కొండా విశ్వేశ్వర్‌రెడ్డి జన్మదిన వేడుకలు



**యాలాల్ ఫిబ్రవరి 26 ప్రజా జ్యోతి :** చేవెళ్ల ఎంపీ, బిజెపి నేత కొండా విశ్వేశ్వర్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు బుధవారం ఘనంగా జరిగాయి. యాలాల మండల కేంద్రంలోని బిజెపి పార్టీ కార్యాలయంలో మండల పార్టీ అధ్యక్షులు ఆకుల శివకుమార్ ఆధ్వర్యంలో పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. నాయకులు, పార్టీ శ్రేణుల మధ్య స్వీట్లు పంచుకొని జన్మదిన సంబరాలు జరుపుకున్నారు. పదవ తరగతి పరీక్షల్లో 10 జీపీఎస్ సాధించిన విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ.2వేల 500 చొప్పున చెక్కులు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... చేవెళ్ల నియోజకవర్గం కొండ విశ్వేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో అభివృద్ధి పథంలో ముందుకు దూసుకుపోతుందన్నారు. సామాన్య కార్యకర్తలకు కూడా గొప్ప పదవులు అందించే సంస్కృతి ఒక భారతీయ జనతా పార్టీలో మాత్రమే ఉందన్నారు. మండల బిజెపి పార్టీ అభివృద్ధికి అనునిత్యం ముందుంటానన్నారు. కొండ జన్మదిన వేడుకలు పార్టీ శ్రేణుల మధ్య జరుపుకోవడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రవి, నాయకులు అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతి

◆ వివరాలు వెల్లడించిన ఎస్సై విఠల్ రెడ్డి



**తాండూర్ ఫిబ్రవరి 26 ప్రజా జ్యోతి :** వికారాబాద్ జిల్లా తాండూరు మండలం కరన్ కోట్ గ్రామానికి చెందిన పర్సన్ గారి అంజిలప్ప అనే వ్యక్తి అనుమానాస్పందంగా నీటి గుంతలో పడి మృతి చెందినట్లు కరన్ కోట్ ఎస్సై విఠల్ రెడ్డి ఒక ప్రకటనలో వెల్లడించారు. ఎస్సై తెలిపిన వివరణ ప్రకారం మృతుడి భార్య పర్సన్ గారి అంజిలమ్మ ఫిర్యాదులో తన భర్త అపర్సన్ గారి అంజిలప్ప ఈనెల 24న తలనొప్పిగా ఉందని మందు గోలీలు తీసుకువస్తానంటూ మెడికల్ షాప్ కు వెళ్లిన వ్యక్తి తిరిగి రాలేదని బుధవారం ఉదయం ఫిర్యాదు చేసినట్లు ఎస్సై చెప్పారు. మిస్సింగ్ కేసుగా నమోదు చేసుకున్న పోలీసులు విచారణ చేసే క్రమంలో మృతుడి సోదరుడు కరన్ కోట్ పోలీసులకు ఫోన్ చేసి తన సోదరుడు జీవన్గి రోడ్డు మార్గంలో గల ఓ నీటిలో గుర్తించామని సమాచారం ఇవ్వడంతో ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు నీటి గుంతలో తేలియాడుతున్న శవాన్ని పరిశీలించి పోస్టుమార్టం నిమిత్తం తాండూర్లోని జిల్లా ఆసుపత్రికి తరలించినట్లు ఎస్సై చెప్పారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నట్లు ప్రకటించారు.

## దుశాంత్ ముదిరాజ్ రియల్ ఎస్టేట్ ఆఫీస్ ప్రారంభించిన పామేనా బీమ్ భరత్





**మొయినాబాద్ ఫిబ్రవరి 26 (ప్రజా జ్యోతి :** మొయినాబాద్ మున్సిపల్ పరిధిలోని అజీజ్ నగర్ పద్మావతి కాలనీలో ప్రతిష్ నగర్ గ్రామానికి చెందిన దుశాంత ముదిరాజ్ ,మరియు మల్లేష్ వారి శ్రీ మణికంఠ రియల్ ఎస్టేట్స్ నూతన ఆఫీసును ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించిన చేవెళ్ళ నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి పామేన భీమ్ భరత్ మరియు వీరితో పాటుగా పాల్గొన్న మండల అధ్యక్షులు మాణయ్య , వైస్ ప్రెసిడెంట్ రవీందర్ రెడ్డి, విఠల్ , అజీజ్ నగర్ గ్రామ అధ్యక్షులు మహిపాల్ రెడ్డి , జైపాల్ రెడ్డి, శ్రీశైలం , మాణిక్ రెడ్డి , నరేందర్ గౌడ్ , శ్రీపాల్ రెడ్డి , రాజేందర్ రెడ్డి, వెంకట్ రెడ్డి తదితర నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీసి భావి భారత పౌరులుగా తీర్చిదిద్దాలి

**శ్రీ చైతన్య పాఠశాలల ఏజీఎం సతీష్**



**అబ్దుల్లాపూర్ మెట్టు ఫిబ్రవరి 26 (ప్రజా జ్యోతి) :** అద్భుతాలు ఒక్కరోజులో ఆవిష్కృతం కావని అకుంఠిత దీక్ష సాధించాలనే బలమైన తపన వెన్నంటి ఉండి ప్రోత్సాహాన్ని అందించే గురువులు ఉంటేనే విజయాలు చేరువవుతాయని,ఆ దిశగా శ్రీ చైతన్య విద్యాసంస్థల యాజమాన్యం కృషి చేస్తుందని శ్రీ చైతన్య పాఠశాలల దిల్సుఖ్నగర్ ఏజీఎం సతీష్ అన్నారు.క్యాట్ ఒలంపియాడ్ పరీక్షల్లో హయత్ నగర్ ఖల్సా బ్రాంచ్ చైతన్య విద్యార్థులు అత్యద్భుత ఫలితాలు సాధించిన సందర్భాన్ని పురస్కరించుకొని పాఠశాలలో ఒక కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఏజీఎం సతీష్ క్యాట్ ఒలంపియాడ్ పరీక్షల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఆయన చేతుల మీదుగా సర్టిఫికెట్లను అందజేసి అభినందించారు. క్యాట్ ఒలంపియాడ్ పరీక్షల్లో 6 నుండి పదవ తరగతి వరకు విద్యను అభ్యసిస్తున్న90 మంది విద్యార్థులు పలు విభాగాల్లో బహుమతులు సాధించారు. వీరిలో 40 మంది విద్యార్థులు గోల్డ్ మెడల్ సాధించగా 9 మంది క్యాష్ రివార్డునుమరో 41 మంది విద్యార్థులు సర్టిఫికెట్లను అందుకున్నారు. శ్రీ చైతన్యపాఠశాలల యాజమాన్యం విద్యార్థులకు అందించే సకల సౌకర్యాలతో పాటు ప్రతి విద్యార్థి పై వ్యక్తిగత శ్రద్ధ చూపడం టీచింగ్ మెథడాలజీని సమర్థవంతంగా అమలు చేయడం ద్వారా ఈ అద్భుత ఫలితాలు సాకారం అయ్యాయని అకాడమిక్ కార్యక్రమల ద్వారా విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీయడంలో విశేష కృషి చేస్తున్న ఉపాధ్యాయ బృందం కృషి అభినందనీయమని ఏజీఎం సతీష్ అన్నారు.ఈ కార్యక్రమంలో జోనల్ కోఆర్డినేటర్ రవికుమార్, డీన్,శ్రీ చైతన్య ఖల్సా బ్రాంచ్ ప్రిన్సిపాల్ జె.కిరణ్మయి, ఉమాకాంత్, సి.బ్యాచ్ ఇంచార్జ్ రాజశేఖర్,ఏవో శేఖర్ ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# శివనామ స్మరణతో మారుమ్రోగిన కీసరగిరి క్షేత్రం

**స్వామి వారిని దర్శించుకున్న ప్రముఖులు**







**కీసర,ఫిబ్రవరి,26 (ప్రజా జ్యోతి) :** శివరాత్రి అనగానే రాష్ట్రవ్యాప్తంగా వేలాదిగా తరలివచ్చిన భక్తులు. నగరానికి చెరువులో ఉన్న కీసరగుట్ట భక్తులకు ఎంతో మహిమాన్వితమైన క్షేత్రం. తెల్లవారుజాము నుంచే భక్తులతో ఆలయ ప్రాంగణం మాడవీధులు కళకళలాడాయి, పేదల దేవుడిగా పిలవబడే శ్రీ భవానీ రామలింగేశ్వర స్వామి దర్శనానికి రాష్ట్ర వ్యాప్తంగా వేలాది మంది భక్తులు తరలివచ్చారు.పిల్లాపాపలతో జాతరకు తరలిరావడంతో ఆలయ పరిసరాలు కిక్కిరిసిపోయాయి. ఆలయంలో మహాశివరాత్రి సందర్భంగా ప్రత్యేక పూజలు, జాగారాలు ఉండేందుకు భక్తులు చేరుకున్నారు. శివరాత్రి సందర్భంగా బుధవారం సాయంత్రం 6 గంటల నుంచి 8 గంటల వరకు అర్చకులు మహాలింగార్చన,దర్శనం,రాత్రి 11.35 లింగోద్భవ కాలంలో స్వామి వారికి మహాన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకం నిర్వహిస్తారు.మహాశివరాత్రి సందర్భంగా ప్రత్యేక పూజల్లో పాల్గొనాలనుకునేవారు అభిషేకాలు నిర్వహించుకోవచ్చని అధికారులు తెలిపారు. మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని బుధవారం అమృత కాలంలో కీసర గుట్ట రామలింగేశ్వర స్వామి వారి ఆలయంలో మహా శివుడికి ప్రత్యక పూజలు నిర్వహించి,అభిషేకం చేశారు. మాజీ రాజ్య సభ సభ్యులు జోగినపల్లి సంతోష్ కుమార్,స్థానిక ఎమ్మెల్యే మల్లారెడ్డి కుటుంబ సభ్యులతో స్వామివారి దర్శించుకున్నారు.రాష్ట్ర ప్రజలు సుభిక్షంగా ఉండాలని కోరుకున్నారు. ఒకపక్క గంటల తరబడి క్యూ లైన్ లో నిలిచిన భక్తులకు నిరాశ కూడా ఎదురయింది. విఐపి లకు రాజకీయ నాయకులకి మాత్రమే శీఘ్ర దర్శనాలు చేయిస్తూ, ఆన్లైన్లో అలాగే 500 రూపాయలు టికెట్ కొన్న వారికి మాత్రం గంటలకు వేచి చూడడంతో భక్తులు విరాశకు గురయ్యారు.

# మారు మ్రోగిన హర హర మహాదేవ నామస్మరణలు

- బోయినపల్లిలోని బాపూజీ నగర్ నల్ల పోచమ్మ ఆలయంలో జరిగిన రుద్రాభిషేకం పూజల్లో పాల్గొన్న భక్తులు
- సీతారాం పురంలోని శివాలయంలో గల జ్యోతిర్లింగాలకు అభిషేకాలు చేస్తున్న భక్తులు .. 262





**సికింద్రాబాద్ /కంటోన్మెంట్ 26 (ప్రజా జ్యోతి :** మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని బుధవారం బోయినపల్లిలో గల శైవ క్షేత్రాలు ఎక్కడ చూసినా శివనామస్మరణతో మార్మోగాయి. శివ ఆలయాలతో పాటు వివిధ ఆలయాల్లో భక్తుల శివ నామస్మరణతో బోయినపల్లి ప్రాంతం మారు మ్రోగిపోయింది తెల్లవారు జామున నుంచి పెద్ద ఎత్తున భక్తులు ;పుణ్య స్నానాలు ఆచరించారు.సమీపంలో గల శైవ క్షేత్రాలకు వెళ్లి స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు.ముఖ్యంగా ప్రసిద్ధిగాంచిన స్వయంభూ క్షేత్రం మైన;పోస్ట్ ఆఫీస్ వెనకాల ఉన్న పురాతన దేవాలయం నందు తెల్లవారుజామునుంచే విశేష సంఖ్యలో భక్తులు ఆలయానికి తరలి వచ్చి ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు. శివ మాల ధారణ స్వాములు శివ నామస్మరణ.. శరణు ఘోషతో శివరాత్రి వేడుకలు కన్నుల పండుగ జరుపుకున్నారు. శివాలయంలో ;శివ మాల ధారణ స్వాములు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. బోయినపల్లి బాపూజీ నగర్‌లోని నల్లపోచమ్మ లో ;ఏర్పాటు ;చేసిన మహా శివలింగానికి ఆలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో శివుడికి రుద్రాభిషేకం, లింగాష్టకం, శివాష్టకం, ద్వాదశ జ్యోతిర్లింగ పూజ, మహా మంగళ హారతి నిర్వహించారు. స్వామి వారికి అర్చకులు ప్రత్యేక అభిషేకాలు చేశారు.తెల్లవారుజామున నుండి స్వామి వారి దర్శనం కోసం ఈ ఆలయం ;నందు బారులు తీరారు పెద్ద సంఖ్యలో భక్తులు తరలి రావడంతో ఆలయం భక్తుల తో కిక్కిరిసిపోయింది. మరో ప్రక్క ఓం కార నాదంతో శివ ఆలయాలు శివనామ స్మరణతో మర్మోగించారు. కార్యక్రమంలో అజిత్ రామారావు, ప్రేమ్ కుమార్ ముదిరాజ్, శ్రీకాంత్, రాధికా, రాణి, సునీత, తదితరులు పాల్గొన్నారు. ఆలయాల వద్ద భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా బోయిన్పల్లి పోలీసులు బందోబస్తు నిర్వహించి ఎప్పటికప్పుడు పర్యవేక్షించారు. సీతారాంపురంలోని శివాలయంలో గల జ్యోతిర్లింగలకు అభిషేకాలు చేయడానికి భక్తులు తెల్లవారుజామున ఉండే పెద్ద సంఖ్యలో తరలివచ్చి పూజలు నిర్వహించారు, దర్శనం కోసం ప్రత్యేక క్యూ లైన్‌లను ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో శంకరయ్య, నాగభూషణం, లతోపాటు ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# శివనామ స్మరణతో మారుమ్రోగిన గ్రామాలు







**మోమిన్ పేట్. ఫిబ్రవరి 26. (ప్రజాజ్యోతి):** మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని మోమిన్ పేట మండల కేంద్రంతో పాటు అన్ని గ్రామాలలోని ఆలయాలన్ని శివనామ స్మరణతో మారుమ్రోగాయి. బుధవారం మండల కేంద్రం లోని సంగమేశ్వర ఆలయం, విఠలేశ్వరాల యం, రాళ్లగుడుపల్లి రామలింగేశ్వర ఆలయం, వెల్చాల్ శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయం, ఎన్కతల శ్రీ శనీశ్వరాలయం, పలు గ్రామాల ఆలయాల్లో భక్తులు మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని ఉపవాసములతో మహిళలు, ప్రతి ఒక్క హిందువుకు సంవత్సరానికి ఒకసారి వచ్చే మహాశివరాత్రి పండుగకు ముందు రోజే ఇంటింటా ఉపవాస దీక్షలు చేపట్టి సాయంకాలం వివిధ ఆలయాలలో శివనామస్మరణతో ప్రత్యేక పూజలు నిర్వహించి రాత్రంతా జాగరణ, భజనలు చేసి తదుపరి రోజు ఉపవాస దీక్షను పూర్తి చేసుకొని పండుగను నిర్వహించుకుంటారు.

## దార్ల.శ్రీనివాసచారికి ముంజంపల్లి ఘన సత్కారం



**అబ్దుల్లాపూర్ మెట్టు ఫిబ్రవరి 26 (ప్రజా జ్యోతి) :** మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని శ్రీశ్రీశ్రీ కాళికాదేవి అమ్మవారి ఆలయ ప్రాంగణంలో బుధవారం కాలజ్ఞాన తత్వవేత్త శ్రీశ్రీశ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి గోవిందమాంబల కళ్యాణ మహోత్సవం కన్నుల పండుగగా నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా ఎల్బీనగర్ నియోజకవర్గం విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ సంఘం ఉపాధ్యక్షులు,సీనియర్ జర్నలిస్ట్ దార్ల.శ్రీనివాసాచారిని ఆలయ కమిటీ చైర్మన్,ప్రముఖ సూక్ష్మ కళాఖండాల నిపుణులు డాక్టర్.ముంజంపల్లి విద్యాధర చారి, ఎల్బీనగర్ నియోజకవర్గం విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ సంఘం గౌరవ అధ్యక్షులు అందోజు. సత్యం చారి చేతుల మీదుగా శాలువాతో ఘనంగా సత్కరించి జగత్ జనని శ్రీశ్రీశ్రీ కాళికాదేవి అమ్మవారి చిత్రపటాన్ని అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత మూడు సంవత్సరాలుగా ఎల్బీనగర్ నియోజకవర్గం సంఘంలో విశ్వబ్రాహ్మణ జాతికి సేవలు అందించడమే కాకుండా సీనియర్ జర్నలిస్టుగా వార్త కథనాలు ప్రచురిస్తూ విశ్వబ్రాహ్మణ జాతికి వన్నె తీసుకువస్తున్నారని స్వామివారి కరుణ కటాక్షాలు ఆయనపై ఎల్లప్పుడూ ఉండాలని వారు ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ఉపాధ్యక్షులు నల్ల గిన్నెల మల్లయ్య చారి, ప్రచార కార్యదర్శులు దార్ల జంగయ్య చారి,ఆదిమూలం మహేష్ చారి,దార్ల మధు చారి,కొల్లోజు వెంకటేష్ చారి, స్వచ్ఛంద సేవకులు వారాల పెద్ద రామచంద్రం యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా మహాశివరాత్రి ఉత్సవాలు

- డిప్యూటీ ఫ్లోర్ లీడర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి



**ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి :** మహాశివరాత్రి పండుగ పర్వదిన సందర్భంగా ఎల్బీనగర్ నియోజకవర్గం లోని వివిధ ఆలయాలలో జడ్జెస్ కాలనీ శివాలయం మన్సూరాబాద్. వీరన్న గుట్ట శ్రీ భద్రకాళి రామలింగేశ్వర స్వామి శివాలయ క్షేత్రంలో మహాశివ రాత్రి ఉత్సవాలు ఘనంగా వైభవంగా నిర్వహించినారు. శివాలయాలకు భక్తులు చుట్టుపక్కల ప్రాంతాల నుండి పోటెత్తారు చుట్టుపక్కల ప్రాంతాల నుంచి విశేషంగా తరలివచ్చి ఆలయంలోని శివలింగాలకు పాలాభిషేకం చేశారు అనంతరం మనసురాబాద్ కార్పొరేటర్ కొప్పుల నరసింహారెడ్డి వారి సతీమణి లతా నర్సింహారెడ్డి కుటుంబ సభ్యులతో ప్రత్యేక పూజలు నిర్వహించినారు అనంతరం వారు మాట్లాడుతూ దేశం రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని కోరారు హయత్ నగర్ లో ఉన్న వీరన్న గుట్ట ప్రాచీనమైన దేవాలయం పైకి వాహనాలు వెళ్లేందుకు జాతీయ రహదారిపై నుండి గుట్టపై వరకు కాషాయ తోరణాలతో విద్యుత్ దీపాలతో అన్ని ఏర్పాట్లు చేసినారు భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా జాగారాలు చేసుకునే విధంగా శివరాత్రి ఉపవాస దీక్ష నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందని వారి సందర్భంగా అన్నారు అనంతరం దేవతామూర్తులకు పట్టు వస్త్రాలు సమర్పించడం జరిగింది

## ఘనంగా మహాశివరాత్రి ఉత్సవాలు



**ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి :** చంపాపేట్ డివిజన్ లోని దుర్గా నగర్ కాలనీలో పురాతన శివాలయం దేవాలయంలో శివరాత్రి పర్వదినం సందర్భంగా ఆ పరమశివుని దర్శించుకోవడం జరిగిందని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా కబడ్డీ చైర్మన్ మద్ది కర్ణాకర్ రెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ దేశం రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని సకల పంటలు పండాలని ఆ దేవదేవుని పరమేశుని వేడుకున్నామని ఈ సందర్భంగా అన్నారు ఈ కార్యక్రమంలో చంపాపేట్ డివిజన్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు గోపాల్ ముదిరాజ్ ఎమ్మ భాష బీరప్ప భాస్కరరావు గురు ప్రసాద్ మొదలగు భక్తులు దర్శించుకోవడం జరిగింది

## కుంభమేళాలో డాబర్ ఆమ్లా 'మజ్బూతీకి త్రివేణి' ప్రచారం



**ముషీరాబాద్, ఫిబ్రవరి 26 (ప్రజా జ్యోతి) :** భారతీయ మహిళలకు పోషణతో కూడిన జుట్టుకు పర్యాయ పదంగా చెప్పుకునే ప్రముఖ బ్రాండ్ డాబర్ ఆమ్లా కుంభమేళాలో 'మజ్బూతీకి త్రివేణి' ప్రచారం నిర్వహించినట్లు డాబర్ ఇండియా లిమిటెడ్ మార్కెటింగ్ హెడ్ అంకుర్ కుమార్ బుధవారం నగరంలో విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ ఇది సంప్రదాయం, ఐక్యత, బలం మధ్య బంధాన్ని తెలుపుతుందని అన్నారు. రీడిఫ్యూజన్ ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ తరుణ్ చౌదరి మాట్లాడుతూ కుంభమేళా అనేది మిలియన్ల మంది ప్రజలను వారి విశ్వాసం, భాగస్వామ్య సంస్కృతి యొక్క బలంతో ఏకం చేసే ఒక సభ అన్నారు. కుంభమేళాలో డాబర్ ఆమ్లా ప్రచారం ప్రచారం త్రివేణి బ్రేడ్ ద్వారా ఈ ఐక్యత, బలాన్ని జరుపుకోవడం హర్షణీయం అన్నారు.

## భూకైలాస్ జ్యోతిర్లింగాలు మహా అద్భుతం

- మహారాష్ట్ర మంత్రి సంజయ్ రాథోడ్

**తాండూర్ ఫిబ్రవరి 26 ప్రజా జ్యోతి :** వికారాబాద్ జిల్లా తాండూర్ మండలం అంతారం తాండలో వెలసిన భూకైలాస్ జ్యోతిర్లింగాల ఆలయాన్ని





మహారాష్ట్ర మంత్రి సంజయ్ రాథోడ్ సందర్శించారు. మహాశివరాత్రి ని పురస్కరించుకుని జరిగిన జాతర ఉత్సవాలకు, ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఇట్టి జాతర వేడుకలలో స్థానిక ఎమ్మెల్యే మనోహర్ రెడ్డితో కలిసి మహారాష్ట్ర మంత్రి సంజయ్ రాథోడ్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మహారాష్ట్ర మంత్రి సంజయ్ రాథోడ్, తాండూర్ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి లు మాట్లాడుతూ ఇంత అద్భుతంగా భూకైలాష్ జ్యోతిర్లింగాల ఆలయాన్ని తీర్చిదిద్దడంలో ముఖ్య పాత్ర పోషించిన వాసు పవర్ నాయకును అభినందించారు. పరమేశ్వరుని కరుణా కటాక్షాలతో తాండూర్ నియోజకవర్గ ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. మహాశివరాత్రి పర్వాదినం సందర్భంగా తాండూరు మండలం అంతారం తాండలోని భూకైలాస్ ద్వాదశ జ్యోతిర్లింగాల దేవాలయంలో శివరాత్రి బ్రహ్మోత్సవాలు గత తొమ్మిది సంవత్సరాలుగా జరపడం లో ముఖ్య పాత్ర పోషించిన %వి% వాసు పవర్ ఒక శక్తివంతుడని అభినందించారు. ఈ కార్యక్రమంలో పలు గ్రామాలకు చెందిన భక్తులు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## అక్కపెల్లి రాజరాజేశ్వర, రామలింగేశ్వర స్వామి వార్లను దర్శించుకున్న ప్రభుత్వ విప్

ధర్మపురి(ఫిబ్రవరి 26)ప్రజా జ్యోతి : మహా శివరాత్రి సందర్భంగా ధర్మపురి పట్టణ కేంద్రంలోని శ్రీ అక్క పెల్లి





రాజరాజేశ్వర,రామలింగేశ్వర స్వామి వారి దేవాలయాలను బుధవారం రోజున ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ సందర్శించి మహాశివుడిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయ అర్చకులు కమిటీ సభ్యులు స్వామి వారి తీర్థ ప్రసాదాలను వారికి అందజేసి శాలువాతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పలు ఆలయాలలోఘనంగా శివరాత్రి వేడుకలు

### పోటెత్తిన భక్తులు
### కిటకిటలాడిన శివాలయాలు
### జనస ద్రోహంగా పెంబట్ల దుబ్బరాజన్న
### ఉదయం నుండే బారులు తీరిన భక్తులు

జగిత్యాల, ఫిబ్రవరి26, (ప్రజాజ్యోతి). జగిత్యాల పట్టణము లోని పలు ప్రాంతలలోని ఆలయాల్లో శివరాత్రి వేడుకలను ఘనంగా





జరుపుకున్నారు ఉదయం నుండే భక్తులు ఆలయాల్లో కి చేరుకొని శివయ్యకు అభిషేకాలు నిర్వహించారు పట్టణంలోని టవర్ సర్కిల్ లో గల్ శివాలయం ,మంచినీళ్లు భావి వద్ద గల మన్దలేశ్వరా స్వామి ఆలయం, గుట్టరాజేశ్వర స్వామి ఆలయం, పెంబట్లలో గల దుబ్బరాజన్న ఆలయాలలో భక్తులు పోటెత్తారు చిన్న పెద్ద అని తేడా లేకుండా ప్రతి ఒక్కరూ ఆ శివయ్య ధ్యానంలో మునిగి తేలారు.

# పోలింగ్ విధులను కట్టుదిట్టంగా నిర్వహించాలి

### కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి కోయ శ్రీ హర్ష
### ఎమ్మెల్సీ ఎన్నికల డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్

పెద్దపల్లి ప్రతినిధి, (ప్రజాజ్యోతి) , ఫిబ్రవరి -26: ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ విధులను సిబ్బంది






కట్టుదిట్టంగా నిర్వహించాలని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి కోయ శ్రీ హర్ష సూచించారు. బుధవారం పెద్దపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల లో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలను కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి కోయ శ్రీ హర్ష పరిశీలించారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలలో పోలింగ్ సిబ్బందికి పోలింగ్ సామాగ్రి పంపిణీ చేసే సమయంలో అప్రమత్తంగా ఉండాలని, పోలింగ్ కేంద్రాల్లో ఉన్న ఓటర్ల సంఖ్య ఆధారంగా అవసరమైన సామాగ్రి సదరు పోలింగ్ కేంద్రాల సిబ్బందికి అప్పజెప్పాలని, సెక్టార్ అధికారులు, పోలింగ్ సిబ్బంది ఎన్నికల నియమ, నిబంధనలను తూచా తప్పకుండా పాటించాలని కలెక్టర్ తెలిపారు. అనంతరం కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి మాట్లాడుతూ, పట్టభద్రులు, టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ సిబ్బందికి పోలింగ్ సామాగ్రి అందజేసే కార్యక్రమాన్ని పరిశీలించడం జరిగిందని, గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలకు జిల్లాలో 36 పోలింగ్ కేంద్రాలు, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల కోసం 14 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశామని తెలిపారు. జిల్లాలో దాదాపు 31 వేల పట్టభద్ర ఓటర్లు, 1100 ఉపాధ్యాయ ఓటర్లు ఉన్నారని అన్నారు. సజావుగా పోలింగ్ జరిగేందుకు సహాయ రిటర్నింగ్ అధికారి ఆధ్వర్యంలో కట్టుదిట్టమైన ఏర్పాట్లు పూర్తి చేసామని అన్నారు. పోలింగ్ కేంద్రాల్లో అవసరమైన సిబ్బందిని నియమించామని అన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో సీసీ కెమెరా, వెబ్ కాస్టింగ్ ఏర్పాటు చేశామని అన్నారు. ఎండలు దృష్టిలో ఉంచుకొని ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద ప్రజలకు అవసరమైన చల్లని నీరు, క్యూలైన్ల వద్ద టెంట్, ఇతర సౌకర్యాలు కల్పించామని అన్నారు. జిల్లాలోనీ పోలింగ్ కేంద్రాల వద్ద పటిష్ట భద్రత ఏర్పాటు చేశామని తెలిపారు. గ్రాడ్యుయేట్స్, ఉపాధ్యాయ ఓటర్లందరూ తప్పనిసరిగా ఫిబ్రవరి 27న జరిగే పోలింగ్ లో పాల్గొనేందుకు పోలింగ్ కేంద్రానికి వచ్చి, వారి ఓటు హక్కును వినియోగించుకోవాలని కలెక్టర్ పిలుపు నిచ్చారు. జిల్లాలో అత్యధిక పోలింగ్ శాతం నమోదవుతుందని కలెక్టర్ ఆశాభావం వ్యక్తం చేశారు. ఎన్నికలలో మనం వేసే ఓటు మన భవిష్యత్తును నిర్దేశిస్తుందని, ఎటువంటి ప్రలోభాలకు గురి కాకుండా ప్రజలు ఆలోచించి, స్వేచ్ఛగా తమ ఓటు హక్కు వినియోగించుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట అదనపు కలెక్టర్ డి.వేణు, రెవెన్యూ డివిజన్ అధికారులు బి.గంగయ్య,సురేష్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఆదిరెడ్డి జిల్లా రవాణా అధికారి రంగారావు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## వేలాల మల్లికార్జున స్వామి ఆలయాన్ని సందర్శించిన సిపి

జిల్లా ప్రతినిధి పెద్దపల్లి ఫిబ్రవరి 26,(ప్రజా జ్యోతి): రామగుండం పోలీస్ కమిషనర్ ఎం. శ్రీనివాస్ జైపూర్ మండలం వేలాల మల్లికార్జున స్వామి ని మంచిర్యాల డీసీపీ ఏ. భాస్కర్,., లతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు .





అనంతరం సీపీ మాట్లాడుతూ..... మహాశివరాత్రి సందర్భంగా వేలాల జాతరలో భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ప్రభుత్వ శాఖ ల సమన్వయం తో పూర్తిస్థాయి ఏర్పాట్లు చేయడం జరిగిందని తెలిపారు. జాతరకి వచ్చిన భక్తులు వంట వండుకోవడానికి వెలిగించిన పొయ్యిలు వంట అయిపోగానే వెంటనే ఆర్పీ వేయాలి. అదేవిదంగా బోనాలు వండి దీపాలు పెట్టడం జరుగుతుంది చుట్టూ ఎండిన గడ్డి ఎండిన ఆకులు ఉన్నాయి కావున అనుకోని ప్రమాదం జరిగే అవకాశం ఉంది గనుక జాగారం ఉండేవారు తప్పకుండా తెలివితో ఉండి దీపాలను గమనిస్తూ ఉండాలని, ఈ విషయం లో ప్రజలు కూడా సహకరించాలని సిపి భక్తులకు ప్రజలకు సూచించారు. ఆలయంలో దర్శనం కోసం వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బంది తలెత్తకుండా బారికేడ్లు ఏర్పాటు చేసి వరుస పద్ధతిలో అనుమతించడం జరుగుతుందని, దర్శనం కి వచ్చి వెళ్లే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా చూడాలని, ప్రజలు, భక్తులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా దేవుని శీఘ్ర దర్శనం జరిగింది అని ఒక మంచి అనుభూతి తో ఆనందం గా వెళ్లే లాగా చూడాలి అని అధికారులకు సూచించారు. వాహన రాకపోకలకు ఇబ్బంది లేకుండా పార్కింగ్ నిర్వహించడం జరిగింది అని తిరిగి వెళ్లే వాహనదారులకు ట్రాఫిక్ ఇబ్బందులు కాకుండా చూడాలని అధికారులకు సూచించారు అన్నారు. ఈ కార్యక్రమం లో అడిషనల్ డీసీపీ అడ్మిన్ సి. రాజు, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ రాఘవేంద్ర రావు, జైపూర్ ఏసీపీ వెంకటేశ్వర్లు, ఏ ఆర్ ఏసీపీ ప్రతాప్, సీఐ శ్రీరాంపూర్ వేణు చందర్, ఆర్ ఐ సంపత్, ఎస్ఐ శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## గెలుపుకు చేరువలో ట్రస్మా అభ్యర్థి యాదగిరి శేఖర్ రావు

కరీంనగర్ బ్యూరో, ఫిబ్రవరి 26, (ప్రజాజ్యోతి) పట్టబద్రుల ఎమ్మెల్సీ ఎలక్షన్ ప్రచారంలో ముందు ఉంటూ తనకి జరిగిన యాక్సిడెంట్ ని కూడా లెక్కచేయకుండా సమాజ శ్రేయస్సుకై ప్రతి ఒక్కరిని కలుసుకుంటూ సమాజం పట్ల పట్టభద్రుల పట్ల వారి సమస్యల పట్ల అవగాహన ఉన్న వ్యక్తిగా మరియు వారి సమస్యల పై పోరాడే వ్యక్తిగా ఆదరణ పొందుతున్నారు మేజర్ యాక్సిడెంట్ అయిన ఆ దేవుని ఆశీర్వాదం మరియు పట్టభద్రులకు సేవ చేయాలని మంచి ఉద్దేశంతో వీల్ చైర్ లో ఉ ండి కూడా పట్టభద్రులను కలిసి ఓట్లను అభ్యర్థించారు. బిజినెస్ మ్యాన్ కు సర్వీస్ మ్యానుకు జరుగుతున్న ఈ ఎలక్షన్లో విజయం తనదేనని ధీమా వ్యక్తం చేశారు. పట్టబద్రులు తన వెంటే ఉన్నారని అన్నారు తన గెలిచిన తర్వాత వచ్చే 72 నెలల జీతం మొత్తాన్ని పట్టభద్రుల అభివృద్ధికై రిసోర్స్ సెంటర్లు ఏర్పాటు చేసి వాటి ద్వారా పట్టభద్రుల అభివృద్ధికి ఖర్చు చేస్తానని అని ప్రకటించిన ఒకే ఒక వ్యక్తి పట్టబద్రుల స్వతంత్ర ఎమ్మెల్యే అభ్యర్థి యాదగిరి శేఖర్ రావు అన్నారు.



## ఛలో ఢిల్లీ కార్యక్రమం విజయంతం చేయాలి

### జాతీయ బీసీ మహిళా సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షురాలు మట్ట జయంతి గౌడ్.

కరీంనగర్ బ్యూరో, ఫిబ్రవరి 26, (ప్రజాజ్యోతి) జాతీయ బీసీ మహిళా సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షురాలు గుంటీ స్వరూపశ్యామ్ అధ్యక్షతన జాతీయ ఉపాధ్యక్షురాలు మట్ట జయంతి గౌడ్ అధ్వర్యంలో కరీంనగర్ ప్రెస్ క్లబ్ లో చలో ఢిల్లీ పోస్టర్ ఆవిష్కరణ చేశారు. వచ్చే నెల మార్చి 18,19 తేదీలలో ఢిల్లీలో జాతీయస్థాయిలో తెలంగాణ భవన్లో జరిగే మహిళా సెమినార్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి దాదాపుగా 20 మంది ఎంపీలు హాజరవుతారని తెలిపారు. ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం కేంద్ర ప్రభుత్వం మహిళలకు కేటాయించిన 33% రిజర్వేషన్లలలో బీసీ మహిళలకు 33 శాతం లో 50% సబ్ కోట కల్పించాలని ప్రధానమైనటువంటి అంశం మీద ఈ సెమినార్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి మహిళలు పెద్ద ఎత్తున జాతీయస్థాయిలో అన్ని రాష్ట్రాల నుంచి పెద్ద ఎత్తున తరలిరావాలని కరీంనగర్ ప్రెస్ భవన్లో జరిగిన సమావేశంలో కోరారు.మహిళలతో పాటు బీసీ అన్నదమ్ములు బీసీ సంఘాల్లో ఉన్నటువంటి బీసీ కుల సంఘాల బీసీ సంఘాల నాయకులు కూడా తరలి రావాలని ఈ సందర్భంగా ఆమె కోరారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ సీనియర్ జర్నలిస్టు తెలంగాణ ఉ ద్యమ కారుడు విఠల్,బీసీ మహిళా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కీర్తిలత,యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు నర్సింగోజు శ్రీనివాస్,మహిళా జిల్లా అధ్యక్షురాలు స్వరూపశ్యాం, ఓయూ జేఏసీ నాయకుడు మహిపాల్ యాదవ్,ముదిరాజ్ సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు రమా ముదిరాజ్, తెలంగాణ ఉద్యమకారుల ఫోరం తెలంగాణ కన్వీనర్ ఐల ప్రసన్న, బీసీ యువజన సంఘం జిల్లా కార్యదర్శి లింగంపల్లి శ్రీనివాస్, నగర అధ్యక్షులు అనుమాస నితిన్ బీసీ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రజా జ్యోతి ఎఫెక్ట్

## పిచ్చుకలపై బ్రహ్మాస్త్రమా... ?

- అధికారులను వదిలి... సిబ్బందిపై చర్యలా... !!
- 19 మంది కిందిస్థాయి సిబ్బంది తొలగింపు
- మంత్రుల పైరవితో నిలిచిన విచారణ
- అక్రమార్కులకు రాజకీయ నాయకుల అండదండలు
- అక్రమార్కులపై చర్యలు తీసుకునేందుకు జాప్యం ఎందుకు... ?
- అధికారులపై వేటుపడేనా..?

హుజురాబాద్, ఫిబ్రవరి 26, ప్రజా జ్యోతి : కొండను తవ్వి ఎలకను పట్టుకున్న చందంగా మారింది జిల్లాస్థాయి అధికారుల పరిస్థితి. గత రెండు వారాలుగా ప్రభుత్వ ఆసుపత్రిలో జరుగుతున్న అక్రమాలపై విచారణ సాగుతున్న చర్యలు మాత్రం అందుకు భిన్నంగా ఉన్నాయి. నేరం ఒకరు చేస్తే శిక్ష మరొకరికి పడ్డట్టుగా అధికారుల చర్యలు ఉన్నాయి. వేల గొర్లను తిన్న రాబందు ఒక గాలివానకు పడ్డట్టు ఈ విచారణతో అక్రమార్కుని పై వేటు పడుతుందని భావించిన హుజురాబాద్ ప్రాంత ప్రజల ఆశలు అడియాశలుగా మిగిలాయి. అధికారులు చెప్పిన మాటలను తూచా తప్పకుండా పాటించిన కింది స్థాయి సిబ్బందిపై వేటుపడడం, అధికారులను వదిలేయడం పట్ల హుజురాబాద్ ప్రాంతం లో సర్వత్ర విమర్శలు వెలువెత్తుతున్నాయి. చట్టం దృష్టిలో అందరూ సమానమే అని అంటారు. కానీ చట్టం డబ్బులున్నా వారి చుట్టంగా మారిందేమోనని అనుమానాలకు ఈ సంఘటన ఊతమిస్తుంది. ప్రభుత్వ ఆసుపత్రిలో జరిగే ప్రతి అవినీతి అక్రమాలకు కేంద్రబిందువైన అధికారులపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం పట్ల పలు అనుమానాలు రేకెత్తుతున్నాయి. గతంలో హుజురాబాద్ ప్రభుత్వ ఆసుపత్రి చుట్టుపక్కల ఒక్క ప్రైవేట్ అంబులెన్స్ కనిపించేదే కాదు. కానీ సదరు అధికారి వచ్చిన నాటి నుండే ఈ అక్రమ దందాకు తెర తీశారు. ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే రోగులను వివిధ కారణాలతో ప్రైవేట్ ఆసుపత్రులకు తరలించేందుకు సదరు అధికారి చేసిన చర్యల మూలంగానే ఆసుపత్రిలో పనిచేసే కిందిస్థాయి సిబ్బంది సైతం అదే చర్యలకు పూనుకున్నట్లు తెలిసింది. అయినప్పటికీ అధికారులపై ఎలాంటి చర్యలు తీసుకోకుండా కిందిస్థాయి సిబ్బందిపై చర్యలు తీసుకోవడం ఏంటనే ప్రశ్నలు పట్టణంలో షికారు కొడుతున్నాయి.



### - 19 మంది సిబ్బంది తొలగింపు

హుజురాబాద్ ప్రభుత్వాసుపత్రిలో జరుగుతున్న అక్రమాలపై ప్రజా జ్యోతి దినపత్రికలో " పేరుకే పెద్దాసుపత్రి "అనే శీర్షికన ప్రచురితమైన వార్తా కథనానికి స్పందించిన జిల్లా యంత్రాంగం గత పది రోజులుగా ఈ విషయంపై విచారణ చేసి అందుకు బాధ్యులైన 19 మంది సిబ్బందిని తొలగిస్తూ ఆయా ఏజెన్సీలకు నోటీసులు జారీ చేసింది. ఆస్పత్రిలో పనిచేసే 9 మంది సెక్యూరిటీ గార్డ్స్, నలుగురు టెక్నికల్ డిపార్ట్మెంట్, ముగ్గురు సూపర్వైజర్లు, ముగ్గురు ఎం ఎం ఓ లను తొలగించాలని ఆయా ఏజెన్సీలకు నోటీసులు పంపారు.

### - మంత్రుల పైరవితో నిలిచిన విచారణ

ఆసుపత్రిలో జరిగే అక్రమాలపై విచారణ చేపట్టిన జిల్లా స్థాయి అధికారులు అక్రమార్కులపై చర్యలు తీసుకునేందుకు జంకుతున్నారు. అక్రమార్కులను మంత్రులు తమ కబంధ హస్తాల కింద కాచుకోవడమే ఇందుకు కారణమని పలువురు చర్చించుకుంటున్నారు. చర్యలు తీసుకోవాల్సిన వారే అక్రమార్కులకు అండగా ఉండటంతో సామాన్య ప్రజల సమస్యలు ఎలా పరిష్కారమవుతాయని పలువురు భిన్న స్వరాలు వినిపిస్తున్నారు. కరీంనగర్ ఉమ్మడి జిల్లాకు చెందిన ఓ మంత్రి వద్దకు సదరు అధికారి మెల్లగా తాము ఈ విషయంలో ఏం చేయలేమని కరాకండిగా చెప్పినట్లు సమాచారం. మరో మంత్రి వద్ద కు వెళ్లి తనపై చర్యలు తీసుకోకుండా నిలిపి వేసే విధంగా చూడాలని చెప్పడంతో సదరు మంత్రి జిల్లా స్థాయి అధికారులపై ఒత్తిళ్లు తీసుకురావడంతోనే ఆ అధికారి సస్పెన్షన్ నిలిచిపోయిందని హుజురాబాద్ లో జోరుగా ప్రచారం సాగుతుంది. ఇప్పటికైనా మంత్రులు అక్రమార్కులకు వత్తాసు పలకకుండా వారిపై చర్యలు తీసుకొని ప్రజల మన్ననలు పొందాలని హుజురాబాద్ ప్రజలు కోరుకుంటున్నారు. ఇలాంటి రాజకీయ ఒత్తిళ్లకు లోను కాకుండా అక్రమాలకు పాల్పడిన అధికారులపై చర్యలు తీసుకోవాలని ఈ ప్రాంత ప్రజలు కోరుతున్నారు.



## ఇల్లందు రైల్వే కొత్త టెండర్లలో కార్మికులకు అన్యాయం

ఇల్లందు, ఫిబ్రవరి 26, ప్రజాజ్యోతి: ఇల్లందు రైల్వే కొత్త టెండర్లలో కార్మికులకు అన్యాయం జరిగిందని నాయకులు యండి రాసుద్దిన్, కొత్తపల్లి రఘులు పేర్కొన్నారు. బుధవారం సివిల్ డీజీఎం రవికుమార్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాత టెండర్ ప్రకారమే టెండర్లు పిలవాలని కోరారు. సింగరేణిలో సిఎస్పి రైల్వే



కాంట్రాక్టు కార్మికులు గత 30 సంవత్సరాలుగా, కోల్ రైల్వే ట్రాన్స్ పోర్టు విభాగంలో 12 మంది కార్మికులు పనిచేస్తున్నారన్నారు. ఫిబ్రవరి 4 తారీఖు నుండి రైల్వే టెండర్, కాల పరిమితి అయిపోయిందని పేర్కొన్నారు. కొత్త టెండర్లలో 12 మందికి బదులు 7గురుతో టెండర్ పిలవడం, అందులో పేమెంట్ కూడా తగ్గియడం అన్యాయమని పేర్కొన్నారు. వెంటనే టెండర్ మోడిఫికేషన్ చేసి తిరిగి టెండర్ పిలవాలని కోరారు. పాత ఎస్ఆర్ లో రూ. 38 వేలు ఉండగా, కొత్త ఎస్ఆర్ లో రూ. 24లకు లెక్క తగ్గించారన్నారు. రెండు సంవత్సరాల టెండర్లలో నాలుగు సార్లు డీఏ పెరుగుతుందని, ఈ లెక్కలతో కాంట్రాక్టర్లు ఎవరు కూడా టెండర్ వేయరన్నారు. టెండర్ ను పాత మ్యాన్ పవర్ తో పిలవాలని, లేని యెడల కార్మికులు ఆందోళనకు సిద్ధమవుతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు జిల్లా అధ్యక్షులు కె. సారంగపాణి, రాష్ట్ర కోశాధికారి కొండపల్లి శీను, బ్రాంచ్ అధ్యక్షులు ఎస్ కె. యాకూబ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సాయి తేజకు నివాళులు

### సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు కె సారయ్య గుగులోత్ రామచందర్ కుటుంబాన్ని పరామర్శ

టేకులపల్లి,ఫిబ్రవరి 26, ప్రజాజ్యోతి : సిపిఐ జిల్లా సమితి సభ్యులు గుగులోత్ రాంచందర్ కుమారుడు



సాయితేజ మృతి భాదాకరమని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు కె. సారయ్య తెలిపారు. కె.సారయ్య రాంచందర్ కుటుంబాన్ని బుధవారం పరామర్శించారు. ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సారయ్య మాట్లాడుతూ సాయితేజ మరణించారన్న విషయం తెలిసి దిగ్భ్రాంతికి గురయ్యానన్నారు. నివాళులు అర్పించిన జిల్లా కార్యవర్గ సభ్యులు దేవరకొండ శంకర్, జిల్లా సమితి సబ్యులు ఉదుత ఐలయ్య, మైనారిటీ జిల్లా నాయకులు షెక్ వలి పాల్గొని సాయితెజ కు ఘనంగా నివాళులు అర్పించారు, రాంచందర్ కుటుంబానికి ధైర్యం చెప్పారు.

## శివనామ స్మరణలతో మార్మోగిన శివాలయాలు

### శివ కళ్యాణం సందర్భంగా అమ్మవారి ఊరేగింపు

ఇల్లెందు, ఫిబ్రవరి 26, ప్రజాజ్యోతి: మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని బుధవారం ఇల్లందులో శివాలయాలు శివనామస్మరణలతో మార్మోగాయి. పట్టణంలోని కళాసి బస్తి పాత శివాలయం, మార్కెట్ శివాలయం, ఉమా గణపతి శివాలయం, హరిహర క్షేత్రంలో తెల్లవారు జామునుంచే భక్తులు పోటేత్తారు. ఆలయాల్లో అభిషేకాలు, పూజల్లో భక్తులు పాల్గొని తన్మయత్వం పొందారు. సాయంత్రం మార్కెట్ శివాలయం కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో అమ్మవారిని ప్రత్యేక వాహనంలో పట్టణ పురవీధుల్లో ఊరేగింపుగా శివ కళ్యాణం నిమిత్తం ఆలయానికి తీసుకువచ్చారు.



## వైభవంగా శివరాత్రి వేడుకలు

### శివలింగానికి ప్రత్యేక రుద్రాభిషేకాలు.

టేకులపల్లి, ఫిబ్రవరి 26, ప్రజాజ్యోతి : టేకులపల్లి మండలంలోని శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయం, కోయగూడెం పంచాయతీ ఇప్పల తండాలో ని లింగ బసవేశ్వర స్వామి, కొండంగుల బోడు గుట్టపై వెలసిన వీరభద్ర స్వామి భద్రకాళి ఆలయం, సిద్ధారం అడవిలోని సోమలింగేశ్వర స్వామి, సంపత్ నగర్ లోని వెంకటేశ్వర స్వామి, కొప్పురాయిలో, గ్రామాలలో శివరాత్రి పర్వదినాన మండలంలోని ప్రజలు ప్రత్యేక పూజ కార్యక్రమాలను నిర్వహించారు. బుధవారం మహాశివరాత్రి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలు ఆలయలలో మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని తెల్లవారుజామున 4:30 గంటల నుంచి మంగళ తోరణం కట్టుట, ఐదు గంటల నుండి రుద్రాభిషేకములు ప్రారంభమై ఉదయం 10 గంటల నుండి టేకులపల్లిలో శ్రీ గోవింద మాంబా సమేత శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి వారి కళ్యాణ మహోత్సవం , సాయంత్రం 6 గంటల నుండి స్వామివారికి అర్చన కార్యక్రమాలు, రాత్రి 9:30 గంటల నుండి శివపార్వతుల కల్యాణ మహోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. అర్ధరాత్రి 12 గంటల సమయంలో పరమేశ్వరుడికి ప్రీతిగా మహా రుద్రాభిషేకం కార్యక్రమంలో అనేక మంగళ ద్రవ్యములతో చేశారు. పెద్ద ఎత్తున భక్తులందరూ పూజా కార్యక్రమాలలో పాల్గొని ఆ స్వామివారి యొక్క తీర్థప్రసాదలు



# కోరంను విమర్శించే స్థాయి మాస్ లైన్ నాయకులకు లేదు

ఇల్లందు, ఫిబ్రవరి 26, ప్రజాజ్యోతి: ఇల్లందు నియోజకవర్గ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్న కోరం కనకయ్యను విమర్శించే



స్థాయి సిపిఐ (యంఎల్ ) మాస్ లైన్ నాయకులకు లేదని మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ ముక్తి కృష్ణ పేర్కొన్నారు. బుధవారం మండలంలోని మామిడి గుండాల గ్రామమంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈనెల 23-24 తేదీలలో సీపీఐ ఎంఎల్ మాస్ లైన్ నాయకులు ఎమ్మెల్యే కోరం కనకయ్య నియోజకవర్గంలో అభివృద్ధి కార్యక్రమాలు చేయడం లేదని అనడం ఏమిటని ప్రశ్నించారు. అసలు సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసి పార్టీ ఎందుకు ముక్కలు అయిందో ఆత్మ పరిశీలన చేసుకోవాలని సూచించారు. నియోజకవర్గ అభివృద్ధి మీరు చేసి ఉంటే ప్రజలు మిమ్ములను గుండెల్లో పెట్టుకొని చూసుకునేవారని, అలా చేయలేని కారణంగానే పార్టీ ఏ స్థాయిలో ఉందో తెలుసుకోవాలని కోరారు. మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య ఎక్కడ రోడ్డు నిర్మాణాలు చేశారో, ఎక్కడ ప్రభుత్వ పాఠశాలలు నిర్మించాలో చూపాలని డిమాండ్ చేశారు. ఏజెన్సీలో ఆదివాసీ బిడ్డలను విద్యకు దూరం చేశారని, మీరు నిజంగా నియోజకవర్గ అభివృద్ధిని కోరుకుంటే ఇల్లందు నియోజకవర్గంలో ఉన్న ఉమ్మడి పారెస్ట్ ట్రైనింగ్ స్కూల్ ఎందుకు తరలి పోయిందని, 2 సార్లు ఇల్లందుకు వచ్చిన బస్ డిపో వేరే ప్రాంతాలకు ఎందుకు తరలిపోయిందో చెప్పాలని కోరారు. పోడుభూముల సాధనలో ప్రజలు, ప్రజా సంఘాలు, కుల సంఘాలు, అన్ని కమ్యూనిస్టు పార్టీలు, అన్ని రాజకీయపార్టీలు పోరాట కృషి వల్లనే పోడు భూములకు హక్కులు సాదించుకున్నమన్న విషయం గుర్తుంచుకోవాలన్నారు. ఈ సమావేశంలో నాయకులు ఎట్టి హరికృష్ణ, సూర్ణపాక సత్యనారాయణ, సువర్ణపాక వెంకటేశ్వర్లు, కుంజ కృష్ణ దొర, తోలం సురేష్, తెల్లం మహేష్, బంగారు రాంబాబు, కమటం సదయ్య తదితరులు పాల్గొన్నారు.

## కరుణగిరి పుణ్యక్షేత్ర మహోత్సవాలకు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలి

అళ్లపల్లి.ఫిబ్రవరి26. ప్రజాజ్యోతి ఉమ్మడి ఖమ్మం జిల్లా పీఠం, రోమన్ కతోలిక మిషన్ మహా ఘనత వహించిన బిషప్ సగిలి ప్రకాష్, హైదరాబాద్ ప్రధాన చర్చి ఆర్చి బిషప్ పూల అంతోని ఆదేశాల మేరకు, ఫిబ్రవరి 27 నుండి మార్చి 2 వరకు జరిగే కరుణగిరి పుణ్యక్షేత్ర యాత్ర మహోత్సవాలకు ఆళ్ళపల్లి మండలంలోని క్రైస్తవ భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని, ఆ దేవాది దేవుని కృపావరాలను , స్థానిక పునీత పౌల్, పేతురు దేవాలయ విచారణ గురువు రెవరెండ్ ఫాదర్ కూరపాటి యాకోబు అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తొలత జగద్గురువులు ఫ్రాన్సిస్ పోప్ ఆరోగ్య రీత్యా ప్రతిరోజు క్రైస్తవ భక్తులు ప్రార్థనలు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఆక్రమంలోనే ప్రతి ఏటా ఫిబ్రవరి 27 నుండి 4 రోజులపాటు ఖమ్మం కరుణగిరి కేదడ్రల్ చర్చిలో జరిగే పుణ్యక్షేత్ర జాతర మహోత్సవానికి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లోని క్రైస్తవులు అనేకమంది విశ్వాసులు, గురువులకు, మటకన్యలు, భక్తులు ఉపదేషులకు, వివిధ గ్రామాల నుండి విచ్చేస్తున్న విశ్వాసులకు ప్రతిరోజు ప్రత్యేక స్వస్థత ప్రార్థనలు, భక్తరస కళానృత్యాలు, కోలాటాలు, పలు రకాలతో కూడిన కార్యక్రమాలను అంగరంగ వైభవంగా నిర్వహించడం జరుగుతుందని గుర్తు చేశారు. ఖమ్మం కరుణగిరి కెథడ్రల్ చర్చి ప్రాంగణంలో ఎన్నడూ చూడని విధంగా కన్నుల పండగల, సుందరీకరణంగా అలంకరించడం, వచ్చిన అతిధులకు, ఆసీనులకు భక్తులకు భోజన సౌకర్యం, ప్రత్యేక కుర్చీలను సమకూర్చడం, తాగునీటి, సౌకర్యాలను కల్పిస్తూ, సకల సౌకర్యాలతో, బుర్రకథలు, సంగీతాలు, తాళ్లమేళాలతో పుణ్యక్షేత్ర యాత్ర మహోత్సవ వేడుకలను జరుపుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ మహోత్సవాలకు విశ్రాంత బిషప్ పాల్ మైపన్ పాల్, ఖమ్మం కరుణగిరి పుణ్యక్షేత్ర డైరెక్టర్లు రెవరెండ్ ఫాదర్స్ మాత్యూ వర ప్రసాదరాజు, అంతోని రాజు, ఖమ్మం జిల్లా జ్యోతిర్మయి డైరెక్టర్ రెవరెండ్ ఫాదర్ కాకమాను రాజుతో పాటుగా గురువులు, పాల్గొని దివ్యబలి పూజ సమర్పించడం జరుగుతుందని, ఖమ్మంలో జరిగే కరుణగిరి మహోత్సవాలకు జ్యోతిర్మయి యానిమేటర్స్, దీక్షాపరులు, ఖమ్మం మేత్రాసన సంఘంలోని నాయకులు, జ్యోతిర్మయి కోఆర్డినేటర్ శౌరి,



సుందర్రావు, యెహోను, శాంతారావు, పరమ ప్రభాకర్, ప్రసాద్ యేసు రాజు చిన్నప్ప పాస్కాలి బాబురావు దేవానందం బాలస్వామి యెహోను ఆంధ్రప్ప, వివిధ మండల గ్రామాల ఉపదేశకులు తదితరులు పాల్గొంటారని తెలిపారు.

## ఐటీడీఏ పీవో దంపతుల పూజలు

భద్రాచలం, ఫిబ్రవరి 26 (ప్రజాజ్యోతి) : మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని పట్టణంలోని జయదుర్గ సహిత పంచముఖ విశ్వేశ్వరస్వామిని ఐటీడీఏ పీవో రాహుల్ దంపతులు బుధవారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా స్వామివారికి అర్చకులు పీవో దంపతులచే అభిషేకాలు నిర్వహించారు. అనంతరం తీర్థప్రసాదాలు



స్వీకరించారు. పీవో మాట్లాడుతూ మహాశివరాత్రి నాడు శివుడిని దర్శించుకోవడం చాలా ఆనందంగా ఉందని, ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో అర్చకులు నీలకంఠ శర్మ, రవిలు పాల్గొన్నారు.

# అమరుల త్యాగాలు వెలకట్టలేనివి

టేకులపల్లి, ఫిబ్రవరి 26,ప్రజాజ్యోతి : వర్గీకరణ కోసం అసువులు బాసిన మాదిగ అమరవీరుల త్యాగాలు వెలకట్టలేనివని ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్ నల్లగట్ల వెంకన్న అన్నారు. బుధవారం ఏర్పాటు చేసుకున్న అత్యవసర సమావేశంలో ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్ నల్లగట్ల వెంకన్న మాదిగల ఆత్మగౌరవం, అస్తిత్వం కోసం జరిగిన పోరాటం కీలక దశకు చేరుకున్న నేపథ్యంలో దేశంలో మూడోసారి అధికారంలోకి వచ్చిన ప్రధాని నరేంద్ర మోడీ వెంటనే వర్గీకరణకు చట్టబద్ధత కల్పించేలా చొరవ తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. అమరులు వారి ప్రాణాలను తృణప్రాయంగా పెట్టి అమరత్వం పొందారని గుర్తు చేశారు.ఆత్మగౌరవ పోరాటానికి మూడు దశాబ్దాలు నిండిన సందర్భంగా ఆ అమరవీరుల త్యాగాలను స్మరించుకుని భవిష్యత్తు కార్యాచరణను రూపొందించుకోవడానికి అమర వీరుల సంస్మరణ సభను నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. లక్ష డబ్బులు, వేల గొంతుగుల కార్యక్రమం మార్చి పదవ తారీకు వరకు తాత్కాలికంగా వాయిదా వేశామని మాదిగ సోదరులు డబ్బులు సమకూర్చ పని ఆపవద్దని వారు తెలిపారు.

## అనాధ పిల్లలకు అల్పాహారం పంపిణీ

భద్రాచలం, ఫిబ్రవరి 26 (ప్రజాజ్యోతి ): మహాశివరాత్రిని పురస్కరించుకుని పట్టణానికి చెందిన గోపారపు శ్రీనివాసరావు, పద్మ రేణుక దంపతులు శ్రీనివాసరావు మాతృమూర్తి సుజాత జ్ఞాపకార్థం కారుణ్య అనాధ ఆశ్రమంలో పిల్లలకు బుధవారం అల్పాహారం



ప్యాకెట్లు పంపిణీ చేశారు. అదేవిధంగా కొల్లా ప్రసాద్, స్వాతి దంపతులు శ్రీవాసవీ కన్యకాపరమేశ్వరి ఆలయంలో అన్నదానం ఏర్పాటు చేశారు. అలాగే వైద్యులు జంగాల సత్యనారాయణ, పద్మ నీలిమ దంపతులు వాసవీకన్యకాపరమేశ్వరి ఆలయానికి రూ.37,500 విలువ గల ఏసీని అందజేశారు. ఈ కార్యక్రమంలో చారుగుళ్ల శ్రీనివాస్, పద్మ, వెంకట్, పద్మ సంతోషి, రేపాక రూపవతి, పచ్చిపులుసు వెంకటసుబ్బారావు, బందారు కృష్ణయ్య, ఇల్లందుల వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# గణపేశ్వర స్వామికి భక్తిశ్రద్ధలతో పూజలు

### పాలాభిషేకం చేసిన ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి

కూసుమంచి ఫిబ్రవరి 26 ప్రజా జ్యోతి కాకతీయుల కాలంలో నిర్మించిన కూసుమంచి లోని ప్రఖ్యాత గణపేశ్వరాలయంలో ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాంరెడ్డి బుధవారం



భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని.. రాష్ట్ర ఇరిగేషన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మువ్వా విజయబాబు, రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి, కాంగ్రెస్ జిల్లా నాయకులు కొప్పుల చంద్రశేఖర్ లతో కలిసి.. గర్భగుడిలో శివలింగానికి పాలాభిషేకం చేశారు. ఉభయ



ఖమ్మం జిల్లాల ప్రజలకు అంతా మంచి జరగాలని మనసారా ఆకాంక్షించారు. ఎంతో ఘన చరిత్ర కలిగిన పవిత్ర శైవ క్షేత్రాన్ని దర్శించుకోవడం తన అదృష్టంగా భావిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ రేలా ప్రదీప్ రెడ్డి, సీడీసీ చైర్మన్ ఎరబోలు సూర్యనారాయణ రెడ్డి, మాజీ జెడ్పీటీసీ బెల్లం శ్రీనివాస్, నాయకులు మంకెన వాసు, బారి శ్రీనివాస్, బండారుపల్లి శ్రీను, చెన్ను వెంకటరమణ, పెండ్ర అంజయ్య, చిలక బత్తిని రామారావు తదితరులు పాల్గొన్నారు.

## వాసవి క్లబ్ శివాలయం స్ట్రీట్ ఆధ్వర్యంలో 500 మంది భక్తులకు అరటిపండ్లు పంపిణీ

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి వాసవి క్లబ్, శివాలయం స్ట్రీట్ బ్రాహ్మణ బజారు , ఆధ్వర్యంలో మహా శివరాత్రి పర్వదిన కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న 500 భక్తులకు అరటి పండ్లు, డాబర్ కంపెనీ సహకారంతో, పుల్లఖండం



సుమన్ సారాధ్యంలో 500 మందికి డాబర్ టూత్ పేస్టులను పంపిణీ చేశారు.
ఈ కార్యక్రమం లో జోన్ చైర్మన్ మోహన్ దాస్, క్లబ్ అధ్యక్షులు సుగ్గల శ్రీహరి, కార్యదర్శి కొదుమూరి భద్రయ్య, కోశాధికారి వల్లాల యుగంధర్, సిద్ధంశెట్టి శ్రీకాంత్, వెలంపల్లి సుబ్బారావు, సుగ్గల ఫణి కుమార్, సుగ్గల నాగమణి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ గణాపేశ్వరాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు దంపతులు.



కూసుమంచి ఫిబ్రవరి 26 ప్రజా జ్యోతి

పాలేరు నియోజకవర్గం కూసుమంచి మండల కేంద్రంలో పవిత్ర మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు కుటుంబ సమేతంగా శ్రీ గణాపేశ్వరాలయంలో స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.పరమ శివుడు రాష్ట్ర ప్రజలను సంతోషంగా చూడాలని ఆకాంక్షించారు. అనంతరం ఆలయ కమిటీ ప్రతినిధులు రాయల నాగేశ్వరరావు దంపతులను ఘనంగా సన్మానించారు.గణాపేశ్వరా స్వామి వారి ఆశీస్సులతో రేవంత్ రెడ్డి ,ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ,మంత్రుల నాయకత్వంలో రాష్ట్రం సుభిక్షంగా విలసిల్లాలని,సంక్షేమ,అభివృద్ధి ఫలాలతో ప్రజలు సుఖసంతోషాలతో విలసిల్లాలని ప్రార్థించినట్లు రాయల నాగేశ్వరరావు తెలిపారు.

## గేటు కారేపల్లి శివాలయంలో ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు.

కారేపల్లి, ఫిబ్రవరి 26, ప్రజా జ్యోతి: సింగరేణి మండలం గేటు కారేపల్లి గ్రామపంచాయతీ పరిధిలో వీంచేసి ఉన్న శ్రీ ఉమా సమేత రామలింగేశ్వర స్వామి ఆలయాన్ని వైరా శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ కాంగ్రెస్ నేతలు బుధవారం శివరాత్రి పర్వదిన సందర్భంగా సందర్శించి, ఆ స్వామికి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ పూజారి సురేంద్ర శర్మ గోత్రనామాచనతో అభిషేకం చేశారు. ఎమ్మెల్యేను దేవాదాయ శాఖ ఈవో శాలువతో ఘనంగా సన్మానించారు.ఆలయానికి విచ్చేసిన ఎమ్మెల్యేకు ఆలయ మర్యాదలతో పర్స ఫౌండరీ ట్రస్ట్ చైర్మన్ పర్సా పట్టాభి రామారావు, ఎండోమెంట్ ఈవో వేణుగోపాలాచార్యులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు.అనంతరం గ్రామస్తులు ఆలయ పురోగతికి పలు సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆ సమస్యల సంబంధిత శాఖల అధికారులతో మాట్లాడి వాటిని పరిష్కరించే విధంగా చర్యలు చేపడతానని హామీ ఇచ్చారు. తెలంగాణ రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని సమృద్ధిగా పంటలు పండాలని దేవుణ్ణి కోరుకున్నట్లు తెలిపారు. అదేవిధంగా ఆలయానికి సంబంధించి వచ్చే రహదారి మార్గంలో బీటీ రహదారి నిర్మాణానికి ప్రతిపాదనలు పంపుతున్నట్లు తెలిపారు. ఆలయ పరిసరాల్లో గల కోనేరు పూడిక తీయడంతో పాటు ఆలయానికి నీటి సరఫరా జరిగేలా సంబంధిత అధికారులతో మాట్లాడి ప్రతిపాదనలు తయారు చేయించి నిధులు మంజూరు చేస్తానని గ్రామస్తులకు హామీ ఇచ్చారు. ఆలయ అభివృద్ధికి తన వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని పేర్కొన్నారు. ఆలయ పరిసరాల్లో కళ్యాణ మండపం విద్యుత్తు సౌకర్యం ఏర్పాటు చేస్తానని తెలిపారు. గేటు కారేపల్లి నుంచి స్మశాన వాటిక వరకు రోడ్డు మంజూరు చేయిస్తానని గ్రామస్తులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పరసా సనత్ కుమార్, తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ నాయకురాలు పగడాల మంజుల, సొసైటీ చైర్మన్ దుగ్గినేని శ్రీనివాసరావు, సీనియర్ నాయకులు ఇమ్మడి తిరుపతిరావు, బానోత్ రామమూర్తినాయక్, గుగులోత్ భీముడు, ధారావత్ వినోద్ నాయక్ , వాంకుడోత్ గోపాల్ నాయక్, యాకూబ్ అలీ, తొగర శ్రీను, మేదరి రాజా ,గుడిపూడి నరసయ్య, సాయిని తిరుపతయ్య , చెరుకూరి వెంకటేశ్వర్లు మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ఆలయ కమిటి సభ్యులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## మహాశివరాత్రి సందర్భంగా ఆదరణ సేవ ఫౌండేషన్ లో అన్నదానం

మధిర, ఫిబ్రవరి 26, (ప్రజాజ్యోతి): మధిర పట్టణం సుశీల డిగ్రీ కాలేజ్ రోడ్ లో ఆదరణ సేవ ఫౌండేషన్ కు వంగవీడు గ్రామ వాస్తవ్యులు కీర్తిశేషులు గుడిద గురవయ్య, గుడిద నరసింహ ల పేర్లు మీద బుధవారం మహాశివరాత్రి సందర్భంగా వారి కుమారులు వృద్ధులకు, మతిస్థిమితం లేని వారికి బియ్యం మరియు పండ్లను అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆదరణ ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు నిస్సి బియ్యం పండ్లు అందజేసిన గుడిద వారి కుటుంబ సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. గుడిద గురవయ్య నరసింహల పవిత్ర ఆత్మ కు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో గుడిద రమణ, హనుమంతు, మధిర రెస్క్యూ టీం, ఆదరణ సేవ ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.



## శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే నాగరాజు

హసన్ పర్తి, ఫిబ్రవరి-26(ప్రజాజ్యోతి):
హసన్ పర్తి మండల పరిధిలోని సిద్దాపురం గ్రామ కత్తెరశాల మల్లికార్జున స్వామి దేవాలయం లో మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా ప్రత్యేక పూజలు మరియు



అభిషేక కార్యక్రమం నిర్వహించిన ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మరియు వరంగల్ అర్బన్ జిల్లా యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కేఆర్ దిలీప్ రాజ్. అనంతరం ఆలయ పరిసర ప్రాంతాలను సందర్శించి ఆలయ ప్రాంగణంలో నిర్వహిస్తున్న పట్నాల కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, యూత్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అశోక్ ఆత్మహత్య

### నివాళులర్పించిన ఎమ్మెల్యే నాగరాజు

హసన్ పర్తి, ఫిబ్రవరి-26(ప్రజాజ్యోతి):
హసన్ పర్తి మండల పరిధిలోని అర్వపల్లి గ్రామ మాజీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఆకుల అశోక్ ఆత్మహత్య చేసుకుని మరణించగా నేడు ఆయన భౌతిక దేహానికి పూలమాల వేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేసిన వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మరియు వరంగల్ అర్బన్ జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు కేఆర్ దిలీప్ రాజ్. ఎమ్మెల్యే వెంట ప్రజా ప్రతినిధులు మాజీ ప్రజాప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు యూత్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు తెలంగాణ ఎమ్మెల్సీ ఎన్నికలు

మొదటిపేజీ తరువాయి..

కలెక్టర్ ఇలా త్రిపాఠి. అనంతరం మీడియాతో మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు ఇలా త్రిపాఠి. ఎన్నికల ఏర్పాట్లలో భాగంగా పాత 3 జిల్లాలు, కొత్తగా ఏర్పడ్డ 12 జిల్లాల అధికారుల కోఆర్డినేషన్ బాగుందని.. ఇప్పటివరకు వచ్చిన ఫిర్యాదులపై



విచారణ చేస్తామని అన్నారు. సుమారు రెండు వేల మంది సిబ్బందితో ఎన్నికలు నిర్వహణ జరుగుతుందని అన్నారు త్రిపాఠి. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ నియోజకవర్గంలో 25,797 మంది ఓటర్లు ఉండగా.. 200 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశామని అన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద వెబ్ క్యామ్, సీసీ కెమెరాలు ఏర్పాటు చేశామని.. ఎప్పటికప్పుడు మానిటరింగ్ చేస్తామని అన్నారు. దాదాపు 1100 మందిని ఎన్నికల నిర్వహణ కోసం కేవలం పోలింగ్ కేంద్రాల్లోనే ఏర్పాటు చేశామని అన్నారు. విద్యావంతులైన ఉపాధ్యాయులు ఎలాంటి ప్రలోభాలకు గురి కాకుండా ఓటు హక్కును వినియోగించుకోవాలని అన్నారు త్రిపాఠి. ఇలా త్రిపాఠితో పాటు పోలింగ్ ఏర్పాట్లను పరిశీలించిన నల్గొండ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ మాట్లాడూతూ.. దాదాపు వేయి మంది పోలీసులతో బందోబస్తు ఏర్పాటు చేశామని అన్నారు. డిస్ట్రిబ్యూషన్ సెంటర్ నుంచి పోలింగ్ కేంద్రాలకు బస్సుల్లో వెళ్లేటప్పటి నుంచి తిరిగి రిసెప్షన్ సెంటర్‌కు వచ్చే వరకు పోలీసుల భద్రత ఉంటుందని అన్నారు. వాహనం వెంట సెక్యూరిటీ కూడా నల్లగొండ జిల్లా పోలీసులే ఉంటారని.. బయటి జిల్లాల నుంచి బ్యాలెట్ పేపర్లను తరలించేటప్పుడు జిపిఎస్ సిస్టం పరిశీలిస్తూ సెక్యూరిటీ ద్వారా తీసుకొస్తామని తెలిపారు. పోలింగ్ అనంతరం ఉమ్మడి వరంగల్, ఖమ్మం, నల్లగొండ జిల్లాలకు సంబంధించిన అన్ని బ్యాలెట్ బాక్సులను నల్లగొండలోని రిసెప్షన్ సెంటర్‌కు తీసుకొస్తామని.. ఆ తర్వాత అక్కడే ఏర్పాటు చేసిన స్టాం÷-రగ్ రూమ్‌ల్లో పొలిటికల్ ప్రజాప్రతినిధుల సమక్షంలో భద్రపరుస్తామని అన్నారు. స్టాం÷-రగ్ రూమ్‌ల వద్ద మూడంచెల భద్రత ఉంటుందని అన్నారు ఎస్పీ శరత్ చంద్ర పవార్.

# మెప్మాలో.. మెక్కుడేనా..?

- అస్మదీయులకు ఆపన్నహస్తం
- అసలు లబ్ది దారులకు భస్మా సుర హస్తం ..?
- ఆదిలాబాద్ మెప్మా లో ఎకచ క్రాధిపత్యం ..!
- సంఘాలకు కనీస సమాచారం కూడా ఇవ్వని వైనం ...

ఆదిలాబాద్ బ్యూరో ఫిబ్రవరి 26, (ప్రజా జ్యోతి)
ఆదిలాబాద్ మెప్మా లో తవ్విన కొద్ది అక్రమాలు బయట కొస్తు న్నాయి. కార్యాలయ వ్యవహా రాలు, సిబ్బంది తో దురుసు త నం, నిధుల దుర్వినియోగం, అడ్డగోలు బిల్లులు ఇలాంటి వారిపై "ప్రజా జ్యోతి " క్రమం తప్పకుండా కథనాలు ప్రచురి స్తూనే ఉంది. ఇక తవ్విన కొద్ది అక్రమాలు అన్న చందంగా ప్ర స్తుతం మరో కోణం వెలుగు లో కి వచ్చింది. స్వయం సహాయక సంఘాలను ప్రోత్సహించడం లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నో పథకాలను వారి ప్రయోజనం కోసం ముందుకు తీసుకొ చ్చాయి. ఇందులో ఎక్కువ మందికి లబ్ది చేకూరాలని ఎ న్నో ప్రయత్నాలు చేస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వ పథకాలలో బ్యాంకు లింకేజి ఇలాంటివి సర్వ సాధారనంగా జరిగేవి. ఇక లేటెస్ట్ గా అంటే కేంద్ర ప్ర భుత్వ సంస్థ అయిన రైల్వే శా ఖ వారు మహిళా సంఘాల ఉత్పత్తులను ప్రోత్స హించా లని ఆదిలాబాద్ రైల్వే స్టేషన్ లో ఓ గతి కేటాయించినట్టు తెలిసింది. ఇట్టి సదుపాయాన్ని పట్టణం లోని స్వయం సహా యక సంఘాలకు అందజేయా లని అన్న ని బంధన ఉన్న ప్ప టికీ అట్టి స్థలాన్ని డి.ఎం.సి. తనకి తెలిసిన ఓ వ్యక్తి కి అప్ప గించారని సమాచారం. ఇట్టి వి షయం పై సంబందిత సిబ్బంది ని విచారించగా తమకేమి తెలి యదు అన్న సమాధానమే వ స్తుంది. పట్టణ స్థాయిలో పట్ట ణ సమాఖ్య సమావేశాలలో చర్చించి అందుకు ఎవరైనా







ముందుకు వచ్చేలా సంఘాల వాళ్ళను సిబ్బంది ప్రోత్సహిం చాలి. కాని ఆదిలాబాద్ పట్ట ణంలో సిబ్బంది కి ఎలాంటి స మాచారం లేదు. అటు సమా ఖ్యలకు కుడా ఎలాంటి సమా చారం లేకుండా డి.ఎం.సి. తన ఇష్టానుసారం అప్పగించారన్న ఆరోపణలు ఉన్నాయి. ఈ వ్య వహారం గత రెండు సంవత్సరా ల నుండి నడుస్తున్న అటు అ ధికారులకి గాని ఇటు సంబంది త సిబ్బందికి గాని సమాచారం లేకుండా ఏక పక్ష నిర్ణయాలు తీసుకున్నారన్న అపవాదు మూటగట్టుకున్నారు. స్థానిక డి.ఎం.సి. ఎందుకిలా చేయా ల్సి వచ్చింది ..? ఆదిలాబాద్ లో అసలు సంఘాలే లేవా ..? లేదంటే ఆ వ్యాపారం ఎవరికీ తెలియనిదా అంటే అది కాదు. రైల్వే స్టేషన్ లో సమోసాలు, టీ , వాటర్ బాటిళ్ళు అమ్ముకో వడం తద్వారా వచ్చిన ఆదా యంతో కుటుంబ పరిస్థితులు చక్కదిద్దుకోవడం, ఇందులో అంత పెద్ద సాంకేతికత ఏమి లేదు. ఎవరైనా ఈ వ్యాపారం చేసుకోవచ్చు. కాని డి.ఎం.సి. మాత్రం అసలు లబ్దిదారులకు ఎలాంటి సమాచారం ఇవ్వకుం డా తనకి తెలిసిన సన్నిహితు డికి అప్పజెప్పారని అందరు గుసగుసలాడుకుంటున్నారు.

**అసలు ఎవరికీ చెప్పక పోవ దానికి గల కారణాలేంటి ...?**

రైల్వే స్టేషన్ లో షాప్ వ్యవహా రం ఎవరికీ చెప్పకపోవదానికి అసలు కారణాలు ఏమిటని శో ధిస్తే బయట వ్యక్తులకి అప్ప జెపితే తనకొచ్చే కమీషన్ పో తుందనే కక్కుర్తి తోనే ఇలా వ్య వహరించారని పలువురి ఆరో పిస్తున్నారు. మరి సంస్థ కోసం పని చేయాల్సిన ఉద్యోగి ఇలా తన సన్నిహితులకి ఇచ్చుకోవ డం ఎంత వరకు సమంజసమ ని తెలిసిన స్వయం సహాయక సంఘాల సభ్యులు వాపోతు న్నారు. అలాంటి అవకాశం ని రుపెదలకి అప్పగిస్తే వారి జీవ న ప్రమాణాలు మెరుగు పడే అవకాశం లేకపోలేదు. కాని అ సలు పేదల కోసం పని చేయా లనే తపన లేని ఇలాంటి సి బ్బంది వలన సంస్థ లక్ష్యం నీ రుగారి పోతుందని కొందరు వా దిస్తున్నారు. ఇలాంటి తప్పుడు పనిచేసే సిబ్బంది పై సంబంది త అధికారులు ఎందుకు చ ర్యలు తీసుకోవడం లేదనేది మిలియన్ డాలర్ల ప్రశ్న. ఇకనై నా మునిసిపల్ కమీషనర్ క ల్పించికొని సంబదిత విషయం లో విచారణ జరిపి అసలు ల బ్దిదారులకు న్యాయం చేయా లని కోరుతున్నారు.


## సర్వం శివమయం..సకలం శివమయం

### సకల పాప విమోచనం..శివనామ స్మరణతోనే సాధ్యం

### మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని శివలింగానికి అభిషేకం

### సాంబమూర్తి సామూహిక దేవాలయంలో ప్రత్యేక అభిషేక పూజలు నిర్వహించిన సిరికొండ

మొగుళ్లపల్లి పిబ్రవరి 26 ప్రజాజ్యోతి:
సర్వం శివమయం..సకలం శివమయం, సకల పాప విమోచనం కేవలం శివనామ స్మరణతోనే సాధ్యమని శాసనమండలి ప్రతిపక్ష నేత



సిరికొండ మధుసూదనా చారి అన్నారు. బుధవారం మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని ఆయన మొదటగా మొగుళ్ళపల్లి మండల కేంద్రంలో ముదిరాజ్ కులస్తులు నిర్మించిన పెద్దమ్మ ఆలయాన్ని సందర్శించి మొక్కులు సమర్పించుకున్నారు. అనంతరం మండల కేంద్రంలోని సాంబమూర్తి సామూహిక దేవాలయంలో శివలింగానికి అభిషేకం చేసి..శివరాత్రి పర్వదినాన ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అర్చకులు వేదమంత్రోచ్చరణాలతో ఆయనను ఆశీర్వదించారు. అనంతరం సిరికొండ మధుసూదనా చారి మాట్లాడారు. సృష్టి, స్థితి, లయ కారుకుడైన దేవాది దేవుడైన శివుడిని అభిషేకించి..అర్చించి పూజించడం పట్ల ప్రజల్లో సుఖసంతోషాలు వెలుగొందుతాయని, మానవుల కష్టాలను దూరం చేసే ఆ ఈశ్వరుని స్మరించడం వలన సకల కష్టాలు తొలగిపోతాయని, అభిషేక ప్రియుడైన ఆ శివున్ని ఆరాధించడం వలన అపమృత్యు దోషాలు తొలగిపోతాయని, శివ అని స్మరించడం వలన మరణ భయం



దూరమవుతుందని, హిందూ సాంప్రదాయంలోని ఎన్నో పురాణాలు మనకు ఎన్నో ఉదాహరణలు చూపించాయన్నారు. జగత్ కళ్యాణ కారకుడైన ఆ శివుని పూజించడం లోక కళ్యాణం కోసమేనని, ఆ శివయ్య కరుణ, కటాక్ష, కృపతో రానున్న రోజుల్లో విజయం మనదేనన్నారు. శంకర స్మరణ, ప్రజాదరణ కలిగిన ఏకైక పార్టీ బీఆర్ఎస్ పార్టీ అని అన్నారు. కాగా మొగుళ్ళపల్లి మండల కేంద్రానికి విచ్చేసిన సిరికొండ మధుసూదనా చారికి సర్పంచుల ఫోరం మొగుళ్లపల్లి మండల మాజీ అధ్యక్షుడు చదువు అన్నారెడ్డి ఘనంగా స్వాగతం పలికి..శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మొగుళ్లపల్లి టౌన్ ప్రెసిడెంట్ గుడిమల్ల రమేష్, బీఆర్ఎస్ నాయకులు చెక్క శ్రీధర్, మంద కొంరయ్య తదితరులున్నారు.

## దక్షిణాది రాష్ట్రాలకు తీరని అన్యాయం

మొదటిపేజీ తరువాయి..

పునర్విభజించాలన్న కేంద్ర ప్రభుత్వ నిర్ణయం తెలంగాణతో సహా ఇతర దక్షిణాది రాష్ట్రాలైన ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక, కేరళలకు శాపంగా పరిణమిస్తుందని ఆయన హెచ్చరించారు. ఈ విషయంలో తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ సామాజిక మాధ్యమాల్లో వ్యక్తం చేసిన ఆందోళనలతో తాను పూర్తిగా ఏకీభవిస్తున్నానని కేటీఆర్ తెలిపారు. దేశ సంక్షేమం కోసం జనాభా నియంత్రణను ఒక యజ్ఞంలా భావించి, దాన్ని విజయవంతంగా అమలు చేసిన దక్షిణాది రాష్ట్రాలను కేంద్రంలోని మోడీ ప్రభుత్వం శిక్షించాలని చూస్తోందా అని కేటీఆర్ ప్రశ్నించారు. 'జనాభా నియంత్రణలో దక్షిణాది రాష్ట్రాలు చేసిన కృషిని పట్టించుకోకుండా, కేవలం జనాభా ఆధారంగా నియోజకవర్గాలను పునర్విభజించడం ప్రజాస్వామ్యానికి, సమాఖ్య స్ఫూర్తికి విరుద్ధం' అని ఆయన మండిపడ్డారు. దక్షిణాది రాష్ట్రాలు దేశ నిర్మాణంలో అందించిన సహకారాన్ని ఎవరూ కాదనలేరని ఆయన అన్నారు. '1951లో దక్షిణాది రాష్ట్రాల జనాభా వాటా 26.2 శాతం ఉండగా, 2022 నాటికి అది 19.8 శాతానికి పడిపోయింది. అదే సమయంలో ఉత్తరప్రదేశ్, బిహార్, మధ్యప్రదేశ్, రాజస్థాన్ వంటి ఉత్తర రాష్ట్రాల జనాభా వాటా 39.1 శాతం నుంచి 43.2 శాతానికి పెరిగింది. ఈ పరిస్థితుల్లో జనాభా ఆధారంగా లోక్‌సభ సీట్లను నిర్ణయిస్తే, ఉత్తరప్రదేశ్ మరియు బిహార్‌లకు కలిపి 222 సీట్లు వస్తాయి, అయితే ఐదు దక్షిణాది రాష్ట్రాలకు కలిపి కేవలం 165 సీట్లు మాత్రమే లభిస్తాయి' అని కేటీఆర్ వివరించారు. 'దక్షిణాది రాష్ట్రాలు ఆర్థిక వృద్ధి, మానవ అభివృద్ధి సూచికలు, జనాభా నియంత్రణ వంటి అన్ని రంగాల్లో ఉత్తర రాష్ట్రాల కంటే గణనీయంగా మెరుగైన పనితీరు కనబరిచాయి. అలాంటి రాష్ట్రాలను శిక్షించి, వెనుకబడిన రాష్ట్రాలను ప్రోత్సహించడం దేశ ప్రయోజనాలకు వ్యతిరేకం' అని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. జనాభా కంటే ఆర్థిక సహకారాన్ని ప్రాతిపాదికగా తీసుకోవాలని కేటీఆర్ ప్రతిపాదించారు. 'తెలంగాణ జనాభా దేశ జనాభాలో కేవలం 2.8 శాతం మాత్రమే ఉన్నప్పటికీ, దేశ జీడీపీలో 5.2 శాతం కంటే ఎక్కువ సహకారం అందిస్తోంది. ఇదే విధంగా దక్షిణాది రాష్ట్రాలు దేశ ఆర్థిక వ్యవస్థకు అపారమైన సహకారం అందిస్తున్నాయి. కాబట్టి నియోజకవర్గాల పునర్విభజనలో ఈ అంశాన్ని పరిగణనలోకి తీసుకోవాలి' అని కేటీఆర్ సూచించారు.

## దోషులుగా తేలిన నేతలపై జీవిత కాలం నిషేధం

మొదటిపేజీ తరువాయి..

ఆరేళ్ల పాటు నిషేధం విధిస్తే సరిపోతుందని తెలిపింది. ఓ వ్యక్తిపై జీవిత కాల నిషేధం అనేది కఠినతరమని పేర్కొంది. అయితే రాజకీయ నేతలపై జీవిత కాల నిషేధం ఎన్నేళ్లు అనే దానిపై నిర్ణయాధికారం పార్లమెంట్‌దేనని ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వం ఖరాకండిగా తేల్చి చెప్పింది. దోషులుగా రుజువు అయితే జీవితకాల నిషేధాన్ని విధించాలంటూ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలైంది. ఈ నేపథ్యంలో ఈ అంశంపై కేంద్రం తన అభిప్రాయాన్ని వివరిస్తూ.. సుప్రీంకోర్టులో బుధవారం అఫిడవిట్ దాఖలు చేసింది. దోషులుగా తేలిన నేతలపై జీవిత కాలం నిషేధం విధించాలంటూ న్యాయవాది అశ్వినీ కుమార్ ఉపాధ్యాయ్ సుప్రీంకోర్టులో గతంలో పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌ను సుప్రీంకోర్టు విచారించింది. ఈ నేపథ్యంలో దీనిపై స్పందన తెలియజేయాలంటూ కేంద్ర ప్రభుత్వంతో పాటు కేంద్ర ఎన్నికల సంఘాన్ని సుప్రీంకోర్టు కోరింది. ఆ క్రమంలో సుప్రీంకోర్టులో కేంద్ర ప్రభుత్వం తాజాగా తన అభిప్రాయాన్ని వివరిస్తూ అఫిడవిట్ దాఖలు చేసింది.

## శివనామస్మరణతో మార్మోగిన శివాలయాలు

### వంగర శివాలయంలో మంత్రి ప్రత్యేక పూజలు

భీమదేవరపల్లి ఫిబ్రవరి 26 ప్రజా జ్యోతి
శివనామ స్మరణతో మారుమోగిన మండలంలోని శివాలయాలు.



శివరాత్రి పురస్కరించుకొని మంత్రి పొన్నం ప్రభాకర్ మండలంలోని వంగర కైలాస క్షేత్ర%శీ% లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అంగరంగ వైభవంగా మహాశివరాత్రి వేడుకలు మండల పరిధిలోని శివాలయాలు అంగరంగ వైభవంగా ముస్తాబయ్యాయి. ఈ వేడుకలకు ఆలయాలను విద్యుత్ దీపాలు, పూలు, మామిడి తోరణాలతో సర్వ సుందరంగా అలంకరించారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఆలయ కమిటీలు చర్యలు తీసుకున్నారు. భక్తుల రద్దీ ఎక్కువగా ఉండే ఆలయాల వద్ద పోలీసులు సైతం తమ వంతు సహకారాన్ని అందిస్తున్నారు. ఉదయం నుంచి భక్తులు ఆలయాలకు పోటెత్తారు. దీంతో ఆలయ పరిసర ప్రాంతాలు శివ నామ స్మరణతో మారుగాయి. వంగర గ్రామంలో మహా శివరాత్రి సందర్భంగా శివాలయంలో ప్రత్యేక పూజలు చేసిన



మంత్రి పొన్నం ప్రభాకర్, పీవీ నరసింహారావు సోదరుడు మనోహర్ రావు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ మహా శివరాత్రి పర్వదినాన అందరూ సుఖ సంతోషాలతో ఉండాలని మంచి సమృద్ధి వర్షాలతో పాడి పంటలతో రైతులు మొత్తం వ్యవస్థ అంతా సంతోషంగా ఉండలని ఆ దేవుడిని ప్రార్థిస్తున్నా అన్నారు. ఎన్నికల కోడ్ ఉంది అధికారులు బాధ్యత తీసుకొని తాగు సాగు నీటికి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలి తెలిపారు. వేసవి కాలంలో గ్రౌండ్ వాటర్ పడిపోయినప్పుడు కొంత ఇబ్బందికర పరిస్థితులు ఉంటాయి. దానిని ఎదుర్కోవడానికి ప్రభుత్వం అన్ని రకాల ఏర్పాట్లు చేస్తోంది. ఇప్పటికే పంచాయతీ రాజ్ గ్రామీణ నీటి సరఫరా శాఖ మంత్రి సీతక్క ఎన్ని నిధులు అయినా ఇస్తామని హామీ ఇచ్చారన్నారు. గ్రామాల్లో తాగు నీటికి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలి అని అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. ఎన్నికల కోడ్ ఐపోగానే ప్రత్యక్షంగా గ్రామాలను సందర్శిస్తం. గ్రామాల్లో తాగు సాగు నీటికి ఇబ్బంది వస్తె జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారుల దృష్టికి మా స్థానిక నాయకులు తీసుకోవాలన్నారు. శివరాత్రి పుట అందరూ బాగుండాలని ఆ భగవంతుడిని ప్రార్థిస్తున్నా అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.




Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967